తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.TELTEL / 2013 /50370

బుధవారం 25.06.2025 | సంపుటి : 11 సంచిక : 337 | పేజీలు : 12 వెల : రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం JANAMSAKSHI TV

# నీటి వాటాలో కేసీఆర్ మరణశాసనం రాశారు

## తెలంగాణ ద్రోహులెవరో, గోదావరి జలాల దొంగలెవరో అసెంబ్లీలో తేలుద్దాం

- పుట్టెడు అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు
- కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడింది
- తెలంగాణ వాటాను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనపై చర్చ పెట్టాలి
- రైతు నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్



> గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా..? అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ బాధ్యత శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా మీరు సిద్ధమా? అన్ని వివరాలతో అసెంబ్లీలో చర్చకు సిద్ధం కేసీఆర్ సిద్ధమా? ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రైతుభరోసాను విజయవంతంగా పూర్తి చేశామని, 70లక్షల మంది రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9వేల కోట్లు వేశామన్నారు. రైతుల ఆశీర్వాదం వల్లనే తాను చిన్న వయసులోనే సీఎం అయ్యానని చెప్పారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్సార్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. రైతుల అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం ఇవాళ్టితో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేల కోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా హైదరాబాద్?లోని సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మా ప్రజా ప్రభుత్వంలో మిగతా 2లో..

## బనకచర్లపై కేంద్రజోక్యం అడుగుతాం

- ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టం లేదు
- దీనిపై దుష్ప్రచారం సరికాదు
- ఆ రాష్ట్రం అనేక ప్రాజెక్టులు కడుతున్నా మేం అడ్డుకోవడం లేదు
- తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం: సిఎం చంద్రబాబు

వార్త 2లో

## పనిచేస్తేనే పదవులు



- త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ
- పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలి
- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2లో



# యుద్ధం ముగిసింది

## ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనను అంగీకరించిన ఇరాన్, ఇజ్రాయెల్





### నాటకీయ పరిణామాల అనంతరం శాంతించిన ఇరుదేశాలు

న్యూయార్క్,టెల్‌అవీవ్,టెహ్రాన్(జనంసాక్షి): ఇరాన్,ఇజ్రాయెల్‌ల మధ్య ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరిగి చివరకు ఇరు దేశాలు శాంతించాయి. అంతకుముందు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున టెల్ అవీవ్‌ను లక్ష్యంగా చేసుకొని టెహ్రాన్ క్షిపణులు ప్రయోగించింది. దీంతో పలుచోట్ల సైరన్ల మోత మోగింది. ఇరాన్ క్షిపణులు తమ దేశం వైపు దూసుకొస్తున్నాయని, ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఇజ్రాయెల్ మిలిటరీ ప్రజలను హెచ్చరించింది. దక్షిణ, మధ్య ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ క్షిపణులు ప్రయోగించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. జెరూసలెం, బీర్‌షెబా ప్రాంతాల్లో దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ఈ దాడుల కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. అందులోని ముగ్గురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా, వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానిక కథనాలు వెల్లడించాయి. ఇప్పటివరకు ఇరాన్ 6 క్షిపణులను ప్రయోగించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెహ్రాన్ కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల తర్వాత ఈ క్షిపణులను ప్రయోగించింది. అంతకుముందు ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనపై ఇరాన్ విదేశాంగ మంత్రి మిగతా 2లో..

### రోజంతా హైడ్రామా..

- క్షణానికో మలుపు తిరిగిన ఉద్రిక్తతలు
- కాల్పుల విరమణ జరిగిందంటూ ట్రంప్ ప్రకటన
- అనంతరం తమపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిదన్న ఇజ్రాయెల్
- దాడులకు గట్టిగా స్పందిస్తామన్న నెతన్యాహు
- తామెలాంటి దాడులు చేయలేదని స్పష్టం చేసిన ఇరాన్
- తక్షణమే పైలట్లను వెనక్కి రప్పించి యుద్ధాన్ని ముగించాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ వార్నింగ్
- అమెరికా అధ్యక్షుడి హెచ్చరికలతో వెనక్కు తగ్గిన ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

## ఫోన్‌ట్యాపింగ్ ప్రజాస్వామ్యానికి విరుద్ధం



### నా రెండు ఫోన్లు ట్యాపింగ్‌కు గురయ్యాయని అధికారులు చెప్పారు : ఎంపీ ఈటల రాజేందర్

సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన అనంతరం బయటకు వస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్(జనంసాక్షి):ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారు. ప్రభాకర్‌రావు ఐఏఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా మిగతా 2లో..

# ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులు పెట్టండి



### ఆ దిశగా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

ఫ్రెంచ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధులతో మంత్రి శీధర్‌బాబు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ-ఫ్రెంచ్ మధ్య ద్వైపాక్షిక సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఫ్రెంచ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రతినిధులతో శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలతలు, ప్రోత్సాహకాలను వివరించారు. ఫ్రెంచ్ కంపెనీలు ఇక్కడి కొచ్చేలా చొరవ చూపాలని కోరారు. ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, గతేడాది హైదరాబాద్‌లో 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. టీజీ ఐపాస్‌ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉగ్రవాదులు ఎలా ప్రవేశించారు

### పహల్గామ్ దాడిపై కొనసాగుతున్న ఎన్ఐఏ దర్యాప్తు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పహల్గామ్ ఉగ్ర దాడిపై కేంద్ర సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. తాజాగా ఉగ్రవాదులు భారత్‌లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టగా అధికారులకు కీలక సమాచారం లభించింది. మిగతా 9లో..

## ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట



మళ్లీ తెలంగాణకే కేటాయిస్తూ ఉత్వర్వులు జారీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణి కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) మిగతా 2లో..

# నేడు తేలనున్న 'పంచాయతీ'

## తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలపై తీర్పు ఇవ్వనున్న హైకోర్టు



హైదరాబాద్(జనంసాక్షి): గ్రామపంచాయతీ ఎన్నికలపై నేడు హైకోర్టు తీర్పు వెలువరించనుంది. పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాలంటూ దాఖలైన పిటీషన్లపై హైకోర్టులో సోమవారం వాదనలు ముగిశాయి. ఇరు వైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బుధవారం తీర్పు వెలువడనుండటంతో ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది. ఏడాదిన్నరగా ఎన్నికలు నిర్వహించకుండా 2024 జనవరి 31వ తేదీన సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదంటూ 6 పిటిషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ పదవీకాలం ముగిసిన అభ్యర్థులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ టి.మాధవిదేవి విచారణ నిర్వహించారు. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని, ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. 60రోజుల సమయం కావాలి : ఏడాదిన్నర పంచాయతీలో సరైన పాలన లేక మిగతా 2లో..

# రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు

- ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం
- అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష



హైదరాబాద్(జనంసాక్షి): చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యంత వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన మిగతా 2లో..

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి



### హరీశ్‌రావు డిమాండ్

హైదరాబాద్(జనంసాక్షి): స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని ధ్వజమెత్తారు. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే అని మండిపడ్డారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావ్ రేవంత్ రెడ్డి..? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా? రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని మిగతా 2లో..

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..

### జులై 1 నుంచి అమల్లోకి..

న్యూఢిల్లీ(జనంసాక్షి):ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా మిగతా 2లో..



## టీనేజ్ ప్రేమ వద్దన్నందుకు..

# కన్నతల్లినే కడతేర్చింది



### ప్రియుడితో కలసి తల్లిని హత్యచేసిన బాలిక

మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు.. హైదరాబాద్ జీడిమెట్లలో దారుణ ఘటన

కత్బుల్లాపూర్(జనంసాక్షి):హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం మిగతా 2లో..

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

జి2/1727/2024 తేది: 13-06-2025
గెజిట్ నెం.63/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం -VII**
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **కల్వకుర్తి** మండలంలోని **జెక్మెర** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.7.05** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్-64** (MJR-1) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **7.05** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్-64** (MJR-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:జెక్మెర మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణ ములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 26 | పట్టా | మెట్ట | 1.14 | బాలుసాని మురలి తండ్రి మల్లయ్య(0.11) బలుసాని నాగేష్ తండ్రి మల్లయ్య (0.12) మట్ట జంగయ్య తండ్రి బాలయ్య (0.16) మట్ట ఆంజనేయులు తండ్రి బాలయ్య (0.15) మట్ట హర్షిత భర్త ఆంజనేయులు గోడిగె చంద్రయ్య తండ్రి సాయన్న గంగుల ప్రతిభ భర్త చంద్రశేఖర్‌రెడ్డి గోడిగె లక్ష్మయ్య తండ్రి సాయన్న జమ్మిడి నిర్మల భర్త నర్సింహారెడ్డి | దారి | 32 | 27 | 25 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 27 | పట్టా | మెట్ట | 0.23 | జనిగె జంగయ్య యాదవ్ తండ్రి కొమరయ్య (0.23) కాయితి యాదవరెడ్డి తండ్రి సాయిరెడ్డి కాయితి మానవరెడ్డి తండ్రి పృథ్విధర్‌రెడ్డి కాయతి విజయరెడ్డి తండ్రి యాదవరెడ్డి | దారి | 31 | దారి | 26 | మామిడిచెట్టు | 38 | లేవు | లేవు |
| 2 | 32 | పట్టా | మెట్ట | 1.02 | పోతుల మోహన్‌రెడ్డి తండ్రి కేశిరెడ్డి (0.12) పోతల శోభ తండ్రి భూపతిరెడ్డి (0.13) మట్ట కాశమ్మ భర్త కృష్ణయ్య (0.17) పోతల శోభ తండ్రి భూపతిరెడ్డి పోతు స్వరూప భర్త భూపతిరెడ్డి | 26 | 33 | 31 | 24 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 33 | పట్టా | మెట్ట | 0.17 | భాషమోని చిన్న ఐచ్చన్న తండ్రి బాలయ్య (0.07) భాషమోని సుజాత భర్త బాలరాజు (0.05) భాషమోని మల్లేష్ తండ్రి బాలకిష్టయ్య(0.05) కావలి భాషమోని వెంకటయ్య తండ్రి బాలయ్య | 32 | 34 | 36 | 24 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 34 | పట్టా | మెట్ట | 0.25 | కేశ మల్లేష్ తండ్రి పాపయ్య (0.06) కేశ తిర్పతయ్య తండ్రి పాపయ్య (0.06) కేశి మల్లయ్య తండ్రి నారాయణ (0.13) కేశి మణెమ్మ భర్త పాపయ్య | 33 | 35 | 34 | 21 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 35 | పట్టా | మెట్ట | 0.18 | కుంభం హన్మంతు తండ్రి పెద్ద మాసయ్య (0.08) కుంభం రామకృష్ణ తండ్రి పెద్ద బాలయ్యగౌడు(0.10) కుంభం భీమయ్య గౌడ్ తండ్రి పెద్ద బాలయ్యగౌడ్ కుంభం బాలస్వామిగౌడ్ తండ్రి పెద్ద బాలయ్యగౌడ్ కుంభం మల్లేష్ గౌడ్ తండ్రి పెద్ద బాలయ్య గౌడ్ | 34 | 49 | 40 | 20 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 49 | పట్టా | మెట్ట | 0.09 | కుంభం కళమ్మ భర్త బాల్ చంద్రయ్య(0.05) కుంభం విజయమ్మ భర్త కృష్ణయ్య (0.04) కొకుంట్ల మంజుల భర్త కృష్ణ తొంట ప్రవీణ్ తండ్రి తొంట వెంకటయ్య కేశ లింగమ్మ భర్త భీమయ్య తొంట నవీన్ తండ్రి తొంట వెంకటయ్య | 35 | 51 | 48 | 50 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 50 | పట్టా | మెట్ట | 0.20 | కుంభం బాలయ్య తండ్రి చిన్న మాసయ్య (0.01) కుంభం లక్ష్మమ్మ భర్త శ్రీరాములు (0.06) కుంభం బాల్ చంద్రయ్య తండ్రి లక్ష్మయ్య (0.04) సూర్య మల్లేష్ గౌడ్ తండ్రి సూర్య జంగయ్య (0.03) పోతుల కొండల్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి(0.06) అన్నపురెడ్డి కృష్ణారెడ్డి తండ్రి రాంరెడ్డి సూర్య నరేష్ గౌడ్ తండ్రి సూర్య జంగయ్య సామ్‌రెడ్డి సుష్మ భర్త నవీన్‌రెడ్డి జొన్నలగడ్డ రాంరెడ్డి తండ్రి సత్తిరెడ్డి కుంభం బందిగయ్య తండ్రి చిన్న బాలయ్య | 20 | 52 | 49 | 18 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 51 | పట్టా | మెట్ట | 0.11 | పోతుల జనార్ధన్‌రెడ్డి తండ్రి కేశిరెడ్డి (0.02) పోతుల శేఖర్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి (0.01) దారెడ్డి నారాయణరెడ్డి పాపిరెడ్డి (0.01) వి.దీపిక భర్త పోతు రాజేందర్‌రెడ్డి (0.01) మల్లేపల్లి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి(0.02) యం.హైమావతి భర్త శ్రీనివాస్‌రెడ్డి (0.04) | 49 | 53 | 46 | 52 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 52 | పట్టా | మెట్ట | 0.10 | బ్యాగరి రాఘవయ్య తండ్రి ఊశయ్య (0.02) పి.శేఖర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి (0.08) మంతోజు అశోక్ తండ్రి మోహనాచారి మంతోజు విష్ణుమూర్తి తండ్రి రుక్మాంగచారి మంతోజు మాధవాచారి తండ్రి మోహనాచారి మంతోజు నరేష్ తండ్రి మోహనాచారి మంతోజు విశ్వతేజ మైనర్ గార్డియన్ వెంకటేశ్వర్లు మంతోజు వంశి మైనర్ గార్డియన్ రవీంద్రాచారి మంతోజు తిలక్ తండ్రి వెంకటేశ్వర్లు మద్దుల వెంకట్‌రెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి సామ్‌రెడ్డి సునిత భర్త నర్సింహ్మారెడ్డి సాంరెడ్డి సాయికృప భర్త మహిపాల్‌రెడ్డి పోతుల సురేందర్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి పాంరెడ్డి సుష్మా భర్త నవీన్‌రెడ్డి పోతుల నిఖిలేష్ రెడ్డి తండ్రి శ్యామల్‌రెడ్డి | 50 | 58 | 53 | 14 | లేవు | లేవు | లేవు | లేవు |
| 10 | 53 | పట్టా | మెట్ట | 0.25 | కుమారి పోతుల శారద భర్త చిన్న జంగారెడ్డి(0.23) వెంకట్‌రెడ్డి తండ్రి బోజి రెడ్డి (0.02) అడపాల జితేందర్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఎనుముల రాజశేఖర్‌రెడ్డి తండ్రి సాయిరెడ్డి పోతుల లక్ష్మీ దేవమ్మ భర్త వెంకట్‌రెడ్డి | 51 | 54 | 54 | 52 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 54 | పట్టా | మెట్ట | 0.03 | దారెడ్డి బాల్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి (0.03) జక్క సందీప్‌రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి పోతుల పాండురంగా రెడ్డి తండ్రి కన్నారెడ్డి పేరుమల్ల కృష్ణమ్మ భర్త రామలక్ష్మయ్య పోతుల ప్రణీత్‌రెడ్డి తండ్రి పాండురంగారెడ్డి | 53 | 57 | 60 | 58 | లేవు | లేవు | లేవు | లేవు |
| 12 | 58 | పట్టా | మెట్ట | 0.28 | బాల్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి (0.21) పోతుల నిఖిలేష్ రెడ్డి తండ్రి శ్యామల్‌రెడ్డి(0.07) దారెడ్డి వెంకట్‌రెడ్డి తండ్రి జంగారెడ్డి దారెడ్డి వెంకటమ్మ భర్త పాపిరెడ్డి దారెడ్డి విమలమ్మ భర్త బాల్‌రెడ్డి దారెడ్డి చిట్టెమ్మ భర్త వెంకట్‌రెడ్డి పోతుల శ్యామలమ్మ భర్త శివారెడ్డి | 52 | 06 | 57 | 13 | [illegible] | 10, 206 | లేవు | లేవు |
| | మొత్తము | | ఎ.7.05గుం | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉందును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.283/LA/PP/Advt/Pub/2025-26


# నీటి వాటాలో కేసీఆర్ మరణశాసనం రాశారు

మా మొదటి ప్రాధాన్యం రైతులేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నదాతల తరువాత మహిళలు, యువత మా ప్రాధాన్యమని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని అన్నారు. 25 లక్షల మందికిపైగా అన్నదాతలకు రుణమాఫీ చేశామని, గత సీఎం కేసీఆర్ వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారని, మా ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పామని గుర్తు చేశారు. అంతేకాకుండా 48 గంట్లలో నగదు జమ చేశామని అన్నారు. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రం తెలంగాణ అని గర్వంగా చెప్పుకొంటున్నామని, వ్యవసాయం అంటే అన్నదాతను రాజును చేయడమని పేర్కొన్నారు. మాజీ సీఎం రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారని ఆరోపించారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం కూలడం కూడా జరిగిపోయిందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారని నిలదీశారు. కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారని ఆరోపించారు. కానీ, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 60,000 జాబ్స్ ఇచ్చామని అన్నారు. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ పూర్తి చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం కట్టిన మూడేళ్లకే కూలేశ్వరమైందని, రూ.లక్ష కోట్లు గంగలో కొట్టుకుపోయాయాయని, కాళేశ్వరం గోదావరిలో కొట్టుకుపోవడానికి కారణం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం రూ.వేల కోట్ల దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. నాణ్యత, ప్రణాళిక లోపం వల్ల మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల కూలాయని, ప్రాజెక్టులు కూలినందుకు చిన్న కాళేశ్వరంలో కేసీఆర్‌ను ఉరితీసినా తప్పులేదని రైతులంటున్నారని అన్నారు

# పనిచేస్తేనే పదవులు

**హైదరాబాద్(జనంసాక్షి):**రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు."మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండలస్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలి. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయి" అని రేవంత్‌రెడ్డి తెలిపారు." కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం" అని సీఎం అన్నారు. పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు.

# బనకచర్లపై కేంద్రజోక్యం అడుగుతాం

**అమరావతి(జనంసాక్షి):**పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు.

# ఫోన్‌ట్యాపింగ్ ప్రజాస్వామ్యానికి విరుద్ధం

నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి" అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. "భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

నెం.జి2/369/2025 తేది: 08-04-2025
గెజిట్ నెం.84/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

**ఫారం - 6**
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **వంగూర్** మండలములోని **ఉల్పర** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.4.16** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -73** (MJR-15/MIR-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టరు నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **4.16 గుం॥** భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -73** (MJR-15/MIR-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:ఉల్పర మండలం:వంగూర్ జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణ ములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 336 | పట్టా | మెట్ట | 0.13 | కెంగూరి యల్లమ్మ భర్త బాలయ్య (0.13) జాజాల చంద్రకౌశిక్ తండ్రి రమేష్ జాజాల వెంకటమ్మ భర్త ఎల్లయ్య కుందేళ్ల నిరంజన్ తండ్రి రాజయ్య | 143 | 335 | 337 | 143 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 335 | పట్టా | మెట్ట | 0.10 | క్యామ సత్యనారాయణ తండ్రి ఊషన్న (0.10) క్యామ జయమ్మ భర్త సత్యనారాయణ కెంగూరి శంకర్ తండ్రి బాలయ్య | 336 | 333 | 334 | 145 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 334 | పట్టా | మెట్ట | 1.26 | యం.సాలయ్య తండ్రి బిచ్చయ్య (0.08) యం.రామస్వామి తండ్రి పరుషరాములు (0.09) ముద్దమల్ల బిచ్చల్ తండ్రి పరుషరాములు (0.09) ఇ.కుర్మయ్య తండ్రి నిరంజన్ (0.20) ఇ.వెంకటేష్ తండ్రి నిరంజన్ (0.20) కద్దాల్ బాల్‌రాజు తండ్రి రాజయ్య గున్న విజయలక్ష్మి భర్త హన్మంతురెడ్డి ముద్దమల్ల కళమ్మ భర్త ఉస్సేన్ గున్న చంద్రమ్మ భర్త రంగారెడ్డి మాల శ్రీరాములు తండ్రి దుర్గయ్య | 337 | 331 | 347 | 335 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 347 | పట్టా | మెట్ట | 0.35 | పసుల విక్రంరెడ్డి తండ్రి రఘుమారెడ్డి (0.35) గుణమోని మల్లేష్ తండ్రి బంగారయ్య గుణమోని పార్వతమ్మ భర్త బంగారి గుణమోని బంగారయ్య తండ్రి నారయ్య పసుల తేజ భర్త రాజిరెడ్డి పసుల కర్ణాకర్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి పసుల నవీన్‌రెడ్డి తండ్రి విక్రమ్‌రెడ్డి పసుల రాంచంద్రారెడ్డి తండ్రి విక్రంరెడ్డి | 346 | 348 | 344 | 334 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 346 | పట్టా | మెట్ట | 0.35 | కుందేళ్ళ జంగయ్య తండ్రి మల్లయ్య (0.02) కుందేళ్ళ పద్మమ్మ భర్త బంగారయ్య (0.33) కుందేళ్ళ బంగారయ్య తండ్రి మల్లయ్య గంపల ఆంజనేయులు తండ్రి పెద్ద కాషన్న గంపల అర్జునయ్య తండ్రి పెద్ద కాషన్న | 338 | 347 | 345 | 334 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 345 | పట్టా | మెట్ట | 0.17 | గంపల భారతమ్మ భర్త బాల్ నారాయణ (0.17) మాద్దుల లింగమ్మ భర్త తిర్పతయ్య | 340 | 344 | 342 | 346 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | 4.16 | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినముల లోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉందును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ జి.ఒ.ఎం.ఎస్.నెం.51, తేది: 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.294/LA/PP/Advt/Pub/2025-26


# ముగిసిన యుద్ధం

అబ్బాస్ అరాగ్చీ స్పందిస్తూ.. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని తెలిపిన సంగతి తెలిసిందే. మంగళవారం తెల్లవారుజామున 4 గంటల్లోపు టెల్‌అవీవ్ దాడులు ఆపితేనే.. తాము కూడా సంఘర్షణలను నిలువరిస్తామని ఆయన తెలిపారు. ఈ పోస్ట్ చేసిన కొన్ని గంటలకే ఇరాన్ మళ్లీ దాడులు చేయడం గమనార్హం. అటు ఇజ్రాయెల్ కూడా ప్రతిదాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో టెహ్రాన్‌లోనూ సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి.ఇరాన్, ఇజ్రాయెల్ పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగుస్తుందన్నారు. అయితే, ఈ ప్రకటనపై తొలుత విరుద్ధ ప్రకటన చేసిన ఇరాన్.. ఆ తర్వాత ఒప్పందానికి సుముఖత వ్యక్తంచేస్తున్నట్లు సూచనప్రాయంగా తెలిపింది. మరోవైపు, ఇజ్రాయెల్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇజ్రాయెల్– ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.కాల్పుల విరమణ కుదిరినప్పటికీ ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఇరాన్, ఇజ్రాయెల్‌లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయన్నారు. ఈ క్రమంలో తక్షణమే పైలట్లను వెనక్కి రప్పించాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు.ఇజ్రాయెల్.. ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి" అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ తరఫున ఇరాన్‌పై ఇటీవల దాడులు చేసిన ట్రంప్.. గత రెండు వారాల్లో మిత్రదేశానికి ఇలా సూటి హెచ్చరికలు చేయడం ఇదే తొలిసారి. ది హేగ్‌లో జరిగే నాటో సదస్సుకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. కాల్పుల విరమణ తర్వాత ఇరు దేశాలు పరస్పరం మళ్లీ దాడులు చేసుకున్న విషయాన్ని ధ్రువీకరించారు. "ఇరాన్‌తోపాటు ఇజ్రాయెల్ కూడా కాల్పుల విరమణను ఉల్లంఘిచింది. ఇజ్రాయెల్ చర్యపట్ల నేను సంతోషంగా లేను. టెల్ అవీవ్ శాంతించాలి. అదే నేను కోరుకుంటున్నా" అని స్పష్టం చేశారు.కొన్ని గంటలకే ట్రంప్ మరో ప్రకటన విడుదల చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయబోదన్నారు. అన్ని విమానాలు తిరిగి వెనక్కి వచ్చేస్తాయన్నారు. కాల్పుల విరమణ కొనసాగుతోందని.. ఎవ్వరికీ గాయాలు కాలేదన్నారు. ఇరాన్ ఎప్పటికీ అణు కేంద్రాలను పునర్మించుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు.

గత 12 రోజులుగా ఇరాన్– ఇజ్రాయెల్ ల మధ్య జరుగుతున్న యుద్ధంతో పశ్చిమాసియా కల్లోలంగా మారింది. తాజాగా ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే టెహ్రాన్ దాన్ని ఉల్లంఘించి, తమపై క్షిపణులతో దాడులకు దిగిందని టెల్‌అవీవ్ ఆరోపించింది. దీనికి తాము గట్టిగా బదులిస్తామని హెచ్చరించింది. ఒప్పందం కుదిరిన రెండు గంటలకే తమ గగనతలం పైకి ఇరాన్ నుంచి బాలిస్టిక్ క్షిపణులు రెండు దూసుకొచ్చాయని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. ఈనేపథ్యంలో ఉత్తర ఇజ్రాయెల్‌లో సైరన్‌లు కూడా మోగాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ఆదేశించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఇరాన్‌పై గట్టిగా స్పందించాలని తాను ఐడీఎఫ్‌కు ఆదేశించానని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. టెహ్రాన్‌కు అతి ముఖ్యమైన ప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేయాలని పేర్కొన్నట్లు వెల్లడించారు. కాగా.. కాల్పుల విరమణకు అంగీకరించినా.. ఇరాన్ నుంచి సైనిక ముప్పు పొంచి ఉందని టెల్‌అవీవ్ రక్షణాధికారి ఈ దాడులకు ముందు వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో తమ వైమానిక దళాన్ని, సైన్యాన్ని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.ఇరాన్– ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగనుందని తొలుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత ఇరాన్ దీనిపై స్పందించిన తీరు గందరగోళానికి దారితీసింది. ఇంకా కాల్పుల విరమణ ఒప్పందం చేసుకోలేదని చెబుతూనే.. సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొంది. దీని తర్వాత ఇరుదేశాల మధ్య దాడులు జరిగాయి. ఆ తర్వాత కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని ఇరాన్ ప్రకటించింది.

# నేడు తేలనున్న 'పంచాయతీ'

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాదించారు. పంచాయతీలకు పాలకవర్గం లేకుండా ఉండొద్దని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయన్నారు. గడువులోగా ఎన్నికలు నిర్వహించాలని నిబంధనలున్నా అమలు చేయడంలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. బీసీ రిజర్వేషన్ల వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి నెల రోజుల గడువు కావాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయం వెలువర్చిన తర్వాత ఎన్నికలు నిర్వహించడానికి 60రోజుల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..

ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట..

ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
యూనిట్-I, నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం.64/2025
సంఖ్య.జి2/307/2025 తేది: 13-06-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం -VII**
(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **కల్వకుర్తి** మండలంలోని **వెంకటాపూర్** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.20** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్-61** (MINOR-2) నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **0.20** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్-61** (MINOR-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:వెంకటాపూర్ మండలం:కల్వకుర్తి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణ ములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 140 | పట్టా | మెట్ట | 0.20 | పోతుగంటి దశరథం తండ్రి యర్రయ్య(0.10) చాకలి పౌరమ్మ భర్త జంగయ్య (0.10) దయ్యల ఎల్లమ్మ భర్త బందిగయ్య భాషమోని సైదులు తండ్రి రాంచంద్రయ్య పోతుగంటి మల్లేష్ తండ్రి ఎర్రయ్య రాంనారాయణరెడ్డి తండ్రి రాంరెడ్డి సాదేక బేగం భర్త బందిగ సాహెబ్ పోతుగంటి శ్రీరాములు తండ్రి యర్రయ్య | 142 | దారి | 146 | 141 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | ఎ.0.20గుం | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉందును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.278/LA/PP/Advt/Pub/2025-26


# విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి

ఇవ్వకుండా మోసం చేసినం దుకా? రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా? అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా? 1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా? ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా? పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా? దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా? లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బీడీలు వేసినందుకా? ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా? జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా? వరంగల్ రైతు డిక్లరేషన్ ను అటకెక్కించినందుకా? మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? ఎందుకు సంబురాలు చేస్తున్నావు రేవంత్ రెడ్డి? అని నిలదీశారు.

# రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు

అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు.

# టీనేజ్ ప్రేమ వద్దన్నందుకు కన్నతల్లినే కడతేర్చింది

సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజ శ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడించింది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.

# ఓయూ పరిధి పరీక్షల ఫలితాలు విడుదల

హైదరాబాద్, జూన్24 (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలతో పాటు ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీసీఏ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# అంజనాదేవి ఆరోగ్యంపై రూమర్లు

- అమ్మ ఆరోగ్యంగా ఉందన్న నాగబాబు

హైదరాబాద్, జూన్24 (జనంసాక్షి) : మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనాదేవికి తీవ్ర అనారోగ్యం అని.. హాస్పిటల్ లో జాయిన్ చేశారంటూ ఉదయం నుంచి వార్తలు వస్తున్నాయి. అటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేబినెట్ మధ్యలో నుంచే హైదరాబాద్ వచ్చేస్తున్నాడని.. చిరంజీవి, రామ్ చరణ్ షూటింగ్ క్యాన్సిల్ చేసుకున్ని వస్తున్నారంటూ పుకార్లు వచ్చాయి. తాజాగా వీటిపై నాగబాబు స్పందించారు. 'మా తల్లి ఆరోగ్యం చాలా బాగుంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలన్నీ ఫేక్' అంటూ ఖండించారు. ఉదయం నుంచి ఈ రకమైన వార్తలు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేశారు. కానీ అవేమీ నిజం కాదని తేలిపోయింది. గతంలోనూ ఇలాంటి వార్తలు చాలానే వచ్చాయి. రెండు, మూడు సార్లు చిరంజీవి స్వయంగా స్పందిస్తూ రూమర్లను ఖండించారు. తన తల్లి ఆరోగ్యంపై ఇలాంటివి రాయొద్దంటూ వేడుకున్నారు. కొద్ది నిముషాల క్రితమే ఉపాసన కూడా అంజనాదేవితో చేసిన ఓ వంటల వీడియోను షేర్ చేసింది. దాన్ని బట్టి ఆమెకు ఎలాంటి అనారోగ్యం లేదని తెలుస్తోంది.

# కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

హైదరాబాద్, జూన్24 (జనంసాక్షి) : క్వారీ యజమానిని బెదిరించిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించారు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ నెల 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# తెలంగాణలో జోరుగా ఉపాధి పనులు

- మొదటి రెండు నెలల్లోనే 70 శాతం పూర్తి
- పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్నికోరతాం
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. కేంద్రం కేటాయించిన ఆరున్నర కోట్ల పనిదినాల్లో ఇప్పటికే 4.53 కోట్ల పనిదినాలను తెలంగాణ పూర్తి చేసింది. అంటే మొత్తం కేటాయించిన పనిదినాల్లో 70 శాతం టార్గెట్ ను తెలంగాణ రీచ్ అయ్యింది. అయితే గతంలో మాదిరిగా 12 కోట్ల పని దినాలు తెలంగాణకు కేటాయించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాశారు. పని దినాలు రెట్టింపు చేయాలని కేంద్రాన్నికోరనున్నట్లు మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు వస్తాయన్న నమ్మకంతో ఉపాధి హామీ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 18.9 లక్షల కుటుంబాల్లోని 28.48 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించారు. ఒక్కో కుటుంబం సగటున 24 రోజుల పని దినాలను పూర్తి చేసుకుంది. 1127 కుటుంబాలు వంద రోజుల పనిదినాలను పూర్తి చేసుకున్నాయి. అయితే సగటున ఒక్కో కూలీకి రూ. 250.75 రోజువారి వేతనం లభిస్తుంది. అయితే రోజు వారి వేతనం రూ.307 దక్కెలా చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ కూలీ గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపడుతున్నారు.

ఉపాధి హామీ పనుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ పనులకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఉపాధి హామీ పనుల్లో 60 శాతం పనులు వ్యవసాయ అనుబంధ పనులు చేయించాలని లక్ష్యం పెట్టుకోగా.. వ్యవసాయ అనుబంధ పనులు 50 శాతంగా నమోదయ్యాయి. ఇందులో ప్రధానంగా ఫాం పాండ్స్, పశువుల కొట్టాలు, మొక్కల నాటింపు వంటి పనులు లక్షకు పైగా కొనసాగుతున్నాయి. జీపీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రోడ్ల వంటి మళిక వసతుల కల్పన పనులు లక్షా 31 వేలకు పైగా కొనసాగుతున్నాయి. అయితే ఉపాధీ హామీ పనుల్లో ఉపాధి కల్పన తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సదుపాయాల కల్పన, ఆస్థుల సృష్టి కి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది.



మే మాసం ముగిసే నాటికి ఉపాధి హామీలో భాగంగా రూ. 1416 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. అందులో రూ.1151.67 కోట్లు వేతనాలు కాగా, రూ.191.03 కోట్లు మేటిరియల్ కాంపోనెంట్ గా నమోదు అయ్యింది. అయితే కేంద్రం నుంచి నిధుల విడుదలతో జాప్యం అయినా కూలీలకు ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వేతనాలను ఉపాధి కూలీల ఖాతాల్లో జమచేస్తోంది. ఇప్పటి వరకు కూలీల ఖాతాల్లో 733.52 కోట్లు జమ అయ్యాయి.


అయితే ఉపాధి హామీ పనులకు తెలంగాణలో భారీ డిమాండ్ ఉంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుండటంతో, ఉపాధి పనులకు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అయితే గత ఏడాదిత పోలిస్తే ఉపాధి పనిదినాలను సగానికి కేంద్ర ప్రభుత్వం కుదించింది. దీనిపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ..కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క ఇప్పటికే లేఖ రాశారు. అపాయింట్ మెంట్ రాగానే కేంద్ర పెద్దలను కలసి...ఉపాధి పని దినాలను కనీసం 12 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేయనున్నారు.

# సీఎం ప్రజావాణిలో 317 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య



హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 317 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 67, రెవెన్యూ శాఖకు సంబంధించి 62, ఇందిరమ్మ ఇండ్ల కోసం 69, విద్యుత్ శాఖకు 18, మున్సిపల్ శాఖకు 18, ప్రవాసి ప్రజావాణికి 01, పౌర సరఫరా శాఖకు 06 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 76 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.




# ఖతార్‌లో ఆర్మూర్ వాసి అదృశ్యం

- పోలీసుల అదుపులో ఉన్నట్లు అనుమానం

హైదరాబాద్ (జనంసాక్షి) : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణం కాశీ హనుమాన్ గల్లీకి చెందిన కానూర్ నాగరాజు ఖతార్ లో అదృశ్యం అయ్యాడని, ఎదో క్రిమినల్ కేసు విచారణ కోసం పోలీసుల అదుపులో ఉన్నట్లు అనుమానంగా ఉన్నదని, ఆచూకీ కనుగొనాలని అతని తండ్రి కానూర్ నారాయణ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు చొరవ చూపాలని వారికి అభ్యర్థనలు పంపారు. ప్రవాసీ ప్రజావాణి కౌంటర్ ను సందర్శించిన జిఏడి ఎన్నారై విభాగం అధికారులు శ్రీనివాస రెడ్డి, ఇ. చిట్టిబాబు లకు నారాయణ తన గోడు వెళ్ళబోసుకున్నారు. సెలవుపై ఇండియాకు వచ్చిన నాగరాజు ఆరు నెలల క్రితం ఖతార్ కు వెళ్లి స్టార్క్ సెక్యూరిటీ సర్వీసెస్ లో తిరిగి విధుల్లో చేరారని, గత నెల 26 నుంచి ఫోన్ లో అందుబాటులో లేదని నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. దోహా, ఖతార్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా 'కాన్సులార్ యాక్సెస్' (విదేశంలో అరెస్టు చేయబడినప్పుడు దౌత్య అధికారుల నుండి సహాయం పొందే హక్కు) కల్పించాలని, న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయాలని అభ్యర్థించారు.

# ఆనాటి ఎమర్జెన్సీ రోజుల్లా నేటి పాలన

- నేడు నిరసనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆనాటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి రేపటికి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపధ్యంలో మరోసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందని, ఆనాటి ఎమర్జెనీ రోజుల్లా నేటి పాలన ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. ఎమర్జెన్సీ విధించినప్పుడు మొత్తం ప్రజాస్వామిక హక్కులన్నింటినీ కాలరాశారని, కార్మిక సంఘాల నాయకులందరిని నిర్భందించారని, సమ్మెలు చేయకూడదని చెప్పారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులందరినీ జైళ్లలో పెట్టారని, నిరసన కార్యక్రమాలను ఉక్కుపాదంతో అణచివేసే చర్యలకు పాల్పడ్డారని, ఆ నేపధ్యంతో పెద్దఎత్తున ప్రజలు మొత్తం తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి, ఎన్నికల్లో ఓడించారని తెలిపారు. ప్రస్తుత పాలక బిజెపి ఈ సందర్భంగా నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిం దని, బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని, రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తుందని, ప్రజాస్వామిక హక్కుల్ని నిరాకరిస్తున్నదని, లౌకిక తత్వానికి వ్యతిరే కంగా మతోన్మాద రాజకీయాల్ని నడుపు తున్నదని, సామాజిక న్యాయానికి భిన్నంగా అసమానతలు పెంచిపోషిస్తున్నదని, జర్నలిస్టులను జైళ్ళలో పెట్టిందని, విద్యార్థి ఉద్యమ నాయకులను జైళ్ళలో పెట్టి ఉపా చట్టం కింద నిర్భందించిందని, ప్రతిపక్ష నాయకుల మీద రాజ్యాంగ సంస్థలను పయోగించి కేసులు, జైళ్ళపాలు చేయడం వంటి అప్రజా స్వామిక చర్యలను కొనసాగిస్తున్నదని తెలిపారు. తమ రాజకీయ ప్రయోజ నాల కోసం ఈనాడు బిజెపి అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటిస్తున్న దని, ఆనాడు కాంగ్రెస్ ఎమర్జెన్సీని ప్రకటించినప్పుడు ఆర్ఎస్ ఎస్ నాయకులు ఇందిరా గాంధీకి మద్దతునిచ్చారని, ఆనాడు కాంగ్రెస్‌కు, ఇందిరా గాంధీకి అనుకూ లంగా ఆర్ఎస్ఎస్ వ్యవహరించిన తీరును ఆనాడే సుబ్రహ్మణ్యస్వామి బయట పెట్టాడని, హిట్లర్ వారసత్వంతో కూడిన బిజెపి ఈనాడు కూడా ప్రజాఉద్యమాలను అణిచివేస్తున్నదని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, మతోన్మాద భావాలతో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తున్నదని, ఆనాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజలు ఎట్లయితే పోరాటం చేశారో, ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న బిజెపి నియంతృత్వ, నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసర ఉందని తెలిపారు. ఆనాడు ఎమర్జెన్సీలో సిపిఎం నాయకులు పెద్దఎత్తున ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని, కేరళలో ప్రజలు ముందుండి పోరాటం చేశారని తెలిపారు. ఎకె గోపాలన్ పార్లమెంటులో నిరసన వ్యక్తం చేశారని, సిపిఎం నాయకులందరినీ నిర్భందించి జైళ్లలో పెట్టిన పరిస్థితి ఆనాడు కొనసాగిందని గుర్తు చేశారు. దాన్ని ఎదుర్కొని సిపిఎం పోరాడిందని, ఇప్పుడు అప్రకటిత ఎమర్జెన్సీ పేరుతో ఈ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలనంతా సంఘటితం చేసి, ఈ నయా ఫాసిస్టు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపధ్యంలో దేశవ్యాప్తంగా సిపిఎం అఖిల భారత పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, సెమినార్లు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# కోవర్టు ఆపరేషన్ జరిగిందా?

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ పై అనుమానాలెన్నో..
- విషప్రయోగం జరిగిందా.. కాల్చిచంపారా..?
- లొంగుబాటుకు ముందు ఆ ఇద్దరు ఎక్కడ ?

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై అనేక అనుమానాలు వ్యక్తమవున్నాయి.. కోవర్టు ఆపరేషన్ జరిగిందా.. సొంతపార్టీలోనే ఏదైనా విషప్రయోగం జరిగిందా.. కాల్చిచంపారా.. లొంగుబాటుకు ముందు ఆ ఇద్దరు ఎక్కడ ఉన్నారు.. అనేక ఎన్ కౌంటర్ల నుండి చాకచక్యంగా తప్పించుకున్న గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ అలియాస్ బిరుసు ఎంతో చురుకుగా కదిలేది.. ఈ ఎన్ కౌంటర్ లో మాత్రం తప్పించుకోలేక పోయాడా.. ఇలా రకరకాల ప్రశ్నలు మారేడుమిల్లి ఎన్ కౌంటర్ పై ఉత్పన్నమవుతున్నాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో గత బుధవారం తెల్లవారు జామున జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇందులో సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ, మరో మావోయిస్టు అంజు మృతి చెందారు. అయితే ఈ ఎన్‌కౌంటర్ నుంచి కొంతమంది మావోయిస్టులు పరారైనట్లు అక్కడి పోలీసులు చెప్పడం, ఎన్ కౌంటర్ తెల్లారి అదే జిల్లాలో ఇద్దరు మావోయిస్టులు లొంగిపోవడం, లొంగిపోయిన ఆ ఇద్దరికి పోలీసులు సన్మానాలు చేయడం వంటివి అనుమానాలకు తావిచ్చినట్లయింది. కేంద్ర స్థాయిలో ఉన్న పెద్ద లీడర్లకు ముందు రక్షణగా, కొంతమంది సభ్యులు సెక్యూరిటీగా వ్యవహరిస్తారని, ఇలాంటి సమయంలో ముందుగా పెద్ద తలలను కాల్చే అవకాశం ఎలా ఉంటుందని, ఎదురుకాల్పుల్లో చంపడం అసాధ్యమని మాజీ మావోయిస్టులు, పార్టీ సానుభూతిపరులు చర్చించుకుంటున్నారు. కోవర్ట్ ఆపరేషన్ ఫలితంగా ఈ ఎన్‌కౌంటర్ జరిగిందనే ప్రచారం జోరుగా సాగుతుంది. పోలీసులు పక్కా స్కెచ్ వేసి కోవర్ట్ ఆపరేషన్ చేసి, పట్టుకొచ్చి హతమార్చారనే వార్తలు వినవస్తున్నాయి.





## కోవర్ట్ ఆపరేషన్?

గాజర్ల రవిఎన్?కౌంటర్? మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆపరేషన్ కగార్ నేపథ్యంలో ఇప్పటికే మావోయిస్టు పార్టీ పెద్ద స్థాయి నాయకులను కోల్పోయి, తీవ్రంగా నష్టపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు సెక్యూరిటీ పటిష్టంగానే ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో పోలీసులు, భద్రతాదళాలు ఆకస్మికంగా దాడి చేసినా పార్టీ ముఖ్యనేతలను సురక్షితంగా తప్పించేందుకు సెక్యూరిటీ ముందుగానే ప్లాన్ సిద్ధం చేసుకుంటారని, ఎదురుకాల్పుల్లో ముఖ్య నేతలు హతం కావడం అంత సులభం కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో గాజర్ల రవి, అరుణ, అంజు, మరో ఇద్దరు సహా మొత్తం ఐదుగురు సభ్యులతో ఉన్న మావోయిస్టు బృందంలో ఇద్దరు మావోయిస్టులు ముందే పోలీసులకు కోవర్టులుగా మారారని, గాజర్ల రవి, అరుణ, అంజులను నమ్మించి విషప్రయోగం చేసి, సొంత పార్టీ వాళ్లే చంపి పోలీసులకు, సమాచారం అందించారని, లేదా విషప్రయోగం చేసి పోలీసులకు పట్టించారనే ఊహాగానాలు స్థానికంగా వెలువడుతున్నాయి. ఎన్ కౌంటర్ జరిగిన తెల్లవారి చత్తీస్ ఘడ్ కు చెందిన ఇద్దరు మావోయిస్టులు అల్లూరి జిల్లాలో లొంగిపోవడం, గతంలో ఎన్నడు లేని విధంగా లొంగిపోయిన ఆ ఇద్దరికి అక్కడి పోలీసులు శాలువాలు కప్పి సంతోషకరంగా వ్యవహరించడం పట్ల ఊహాగానాలకు బలం చేకూరినట్లు అవుతుంది. కోవర్టులతోనే ఈ తతంగం నడిపించి, ముగ్గురు మావోయిస్టులను హతమార్చి ఎన్ కౌంటర్ పేర కట్టుకథ అల్లుతున్నారనే ప్రచారం సాగుతుంది. ఇప్పటికే పోలీసులు కోవర్ట్‌లను రంగంలోకి దింపి, అనేక మంది మావోయిస్టులను తుదముట్టించగా, ఇటీవలె జరిగిన మారేడుమిల్లి ఎన్ కౌంటర్ కూడా కోవర్టు ఆపరేషన్ తోనే జరిగిందనే ప్రచారం సాగుతుంది. గాజర్ల రవిని పట్టుకోవడానికి ఈ మధ్య కాలంలో లొంగిపోయిన వారిని, అరెస్టు అయిన వారిని కోవర్ట్‌లుగా మార్చినట్టు తెలుస్తోంది. ఇటీవల చేపట్టిన కర్రెగుట్టల ఆపరేషన్ కూడా పోలీసులకు కలిసివచ్చింది. సేఫ్ జోన్‌గా ఉన్న ఈ గుట్టల నుంచి మావోయిస్టులు చెల్లాచెదురుగా వెళ్లిపోయారు. ఈ క్రమంలో కీలక నేతలకు కొరియర్లుగా పని చేస్తున్న పలువురిని పోలీస్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. వీరి ద్వారా కీలకనేతల కదలికపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై ఇప్పటివరకు మావోయిస్టు పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రకటన వస్తే ఈ విషయంలో మరింత స్పష్టత వస్తుందని సానుభూతిపరులు చెప్పుకోవడం గమనార్హం.

# హైదరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయంలో సంస్కరణలకు అవార్డు

న్యూఢిల్లీ, జూన్ 24 (జనంసాక్షి) : ప్రస్తుతం జరుగుతున్న రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ 2025 (జూన్ 23-25)లో హైదరాబాద్ పాసుపోర్ట్ కార్యాలయంకు "2024-25 లో చేపట్టిన వినూత్న సంస్కరణలు మరియు పౌర-కేంద్రీకృత కార్యక్రమాలు" అనే కేటగిరీ కింద పురస్కారం లభించింది. 13వ పాస్ పోర్ట్ సేవా దివస్ గా జరుపుకుంటున్న ఈ జూన్ 24న గౌరవ విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరీటా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును హైదరాబాద్ ప్రాంతీయ పాస్ పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ అందుకున్నారు. పాస్ పోర్టు దరఖాస్తులు త్వరితగతిన పరిశీలన చేసి పాస్ పోర్ట్ వేగంగా అందించే ప్రక్రియ లో నిరంతరం రాణిస్తున్న తెలంగాణ పోలీసులను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బత్తుల శివధర్ రెడ్డి, తెలంగాణ పోలీస్ తరుపున ఈ అవార్డును అందుకున్నారు.

2024-25లో హైదరాబాద్ పాసుపోర్ట్ కార్యాలయం చేపట్టిన కీలక కార్యక్రమాలు - గురువారాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంబీ కార్యాలయ ఆవరణను పునరుజ్జీవింపజేసే స్వచ్ఛతా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడంబీ రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక స్మారక పాస్ పోర్టు కవరు విడుదలబీ మరియు భారత రాజ్యాంగంపై ఏడాదిపాటు జరిగే ఆర్ట్ అండ్ కాలిగ్రఫీ ఎగ్జిబిషన్ ను గౌరవ తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం. వీటితో పాటు సైబర్ అవగాహన ప్రచారాలు, వైద్య ఆరోగ్య శిబిరాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉండటం, ప్రత్యేక బృందాల తో ఔట్ రీచ్ డ్రైవ్ లు మరియు వర్షపు నీటి సంరక్షణ వంటి పర్యావరణ కార్యక్రమాలు హైదరాబాద్ పాసుపోర్ట్ కార్యాలయం చేబట్టిన ఇతర ముఖ్యమైన ప్రయత్నాలు. ఆపరేషనల్ ఎఫిషియెన్సీని కొనసాగిస్తూ - పెండింగు దరఖాస్తులను తగ్గించడం, అపాయింట్మెంట్ సమయమును మెరుగుపరచడం (ప్రస్తుతం సాధారణ పాసు పోర్ట్‌కి 1-10 పని దినాలు, తత్కాల్ సేవలకు 1-5 పని దినాలు), ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేలా చూడటము మరియు పాస్ పోర్ట్ సేవా 2.0 కింద ఈ-పాసుపోర్ట్ లను అమలు చేయడం, హైదరాబాద్ పాసుపోర్ట్ కార్యాలయం పైన సంస్కరణలు అన్నీ చేబట్టగలిగింది.

# డ్రగ్స్‌తో లక్షలు సంపాదించాలన్న ఆశ

- పోలీసులకు దొరికి ఉన్న ఉద్యోగం పోగొట్టుకున్న టెక్కీ

హైదరాబాద్, జూన్24 (జనంసాక్షి) : సాఫ్ట్వేర్ ఉద్యోగంతో వస్తున్న లక్షల జీతాలు సరిపోవంటూ డ్రగ్స్ అమ్మకాలకు దిగడంతో చేస్తున్న ఉద్యోగం ఊడింది. ఒకటికి రెండుసార్లు ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడి ఊచలు లెక్కించాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ప్రకాశం జిల్లా దర్శి ప్రాంతానికి చెందిన వి. వెంకట జగదీశ్వర్ రెడ్డి (25) అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవులపల్లి ప్రాంతం మైఫిల్ హోటల్ సమీపంలో డ్రగ్స్ ను తీసుకు వెళుతుండగా డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్ మంగళవారం తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. నిందితుడి వద్ద 23.3 ఎండీఎంఏ డ్రగ్స్, సెల్ ఫోన్, బైకును స్వాధీనం చేసుకున్నారు. బీటెక్ చదివి బెంగళూరులో కాట్నీ వెల్ అనే సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ అక్కడే డ్రగ్స్ కి అలవాటు పడ్డాడు.

# భారత వ్యవసాయం: సవాళ్లు, పరిష్కార మార్గాలు



భారతదేశంలో వ్యవసాయం కేవలం ఒక ఆర్థిక కార్యకలాపం కాదు. అది ఈ నేల గుండెచప్పుడు, దేశ సంస్కృతిలో అంతర్లీనంగా పెనవేసుకున్న జీవన విధానం. కోట్ల మంది భారతీయులకు అన్నం పెడుతూ, సగం మందికి పైగా జనాభాకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బతుకుదెరువునిస్తుంది. ఇది దేశంలోనే అతిపెద్ద ఉపాధి కల్పన రంగం, లక్షలాది శ్రామికులకు అండగా నిలుస్తూ, దేశ స్థూల విలువ జోడింపుకి గణనీయమైన వాటాను అందిస్తుంది. ఒకప్పుడు ఆహార కొరతతో అల్లాడిన మన దేశం, నేడు అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం, హరిత విప్లవం, తదనంతర విధానాల విజయాన్ని చాటుతుంది. విశాలమైన, నిరంతరం పెరుగుతున్న మన జనాభాకు ఆహార భద్రత కల్పించడంలో ఈ మార్పు కీలక పాత్ర పోషించింది, తద్వారా భారతదేశం ప్రపంచ వ్యవసాయ దిగ్గజాలలో ఒకటిగా నిలిచింది.

**భారత వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న అడ్డంకులు- సవాళ్లు:**
వ్యవసాయ రంగం ఎంత కీలకమైనదైనా, అది అనేక లోతైన, నిర్మాణాత్మక సవాళ్లతో సతమతమవుతోంది. ఈ సమస్యలు దాని పూర్తి సామర్థ్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా, కోట్లాది మంది రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని కూడా కదిలిస్తున్నాయి. అత్యంత తీవ్రమైన సమస్యలలో ఒకటి భూకమతాల విపరీతమైన విభజన, చిన్న కమతాలుగా మారిపోయి ఆర్థికంగా లాభదాయకం కాని పరిమాణాలకు కుంచించుకుపోతున్నాయి. దీనికి కారణం తరతరాలుగా పూర్వీకుల భూమి వారసుల మధ్య పంచుకుంటూ పోవడం. ఈ విభజన వల్ల యాంత్రీకరణ కష్టమై, ఖరీదైపోతుంది. నీరు, ఎరువులు వంటి వనరుల సరైన వినియోగం జరగదు. పైగా రైతులు పెద్ద ఎత్తున సాగు చేయలేకపోతారు. నాబార్డ్ సర్వే ప్రకారం దేశంలో సగటు భూకమతాల పరిమాణం 2016–17లో 1.08 హెక్టార్ల నుంచి 2021–22 నాటికి కేవలం 0.74 హెక్టార్లకు తగ్గిపోయింది. ఇది దాదాపు మూడింట ఒక వంతు తగ్గుదల. రుతుపవనాలపై ప్రమాదకరమైన ఆధారపడటం ఒక బలహీనతగా మిగిలిపోయింది. సాగునీటి సౌకర్యాలు పెరిగినప్పటికీ, దేశంలో దాదాపు 50 నుండి 51 శాతం నికర సాగు విస్తీర్ణం ఇంకా వర్షాధారంగానే ఉంది. ఇది వాతావరణ మార్పులు, అస్తవ్యస్తమైన వర్షపాతం, కరువులు, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులకు వ్యవసాయాన్ని గురిచేస్తుంది. ఈ అధిక ఆధారపడటం వల్ల వ్యవసాయ ఉత్పత్తిలో భారీ హెచ్చుతగ్గులు ఏర్పడి, లక్షలాది మంది రైతుల ఆర్థిక పరిస్థితిని అగమ్యగోచరంగా మారుస్తుంది.
సమయానికి, సరసమైన ధరలకు అప్పులు అందకపోవడం చిన్న, సన్నకారు రైతుల కష్టాలను మరింత పెంచుతోంది. అధికారిక రుణ సంస్థలు విస్తరించినప్పటికీ, చాలా మంది రైతులు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారు లేదా తగిన పూచీకత్తు లేనివారు, ఇంకా అనధికార వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసి వస్తుంది. ఈ వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీ రేట్లను వసూలు చేసి, రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కొంతవరకు ఆదుకున్నప్పటికీ, డిసెంబర్ 31, 2024 నాటికి రూ. 7.72 కోట్ల మంది రైతులకు రూ. 10.05 లక్షల కోట్ల రుణ పరిమితితో ఇది ప్రయోజనం చేకూర్చింది. కౌలుదారులు, భూమి పత్రాలు లేని వారికి సమాన ప్రాతిపదికన రుణాలు అందడంలో ఇంకా సవాళ్లున్నాయి. పంట బీమా ప్రవేశం కూడా మెరుగుపడినప్పటికీ, వాతావరణ షాక్‌ల నుండి రైతులకు మరింత బలమైన రక్షణ కల్పించడానికి గణనీయంగా బలోపేతం కావాలి.
చివరగా పంట కోతానంతర నష్టాలు, అసమర్థమైన సరఫరా గొలుసులు వ్యవసాయ రంగానికి భారీ నష్టాన్ని చేకూరుస్తున్నాయి. తగినంత శీతల గిడ్డంగులు, ఆధునిక గోదాములు, పటిష్టమైన రవాణా వ్యవస్థలు లేకపోవడం వల్ల, చాలా వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు చేరకముందే లేదా ప్రాసెసింగ్ కాకముందే పాడైపోతున్నాయి. 2022లో నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ చేపట్టిన అధ్యయనం ప్రకారం ధాన్యం, ఇతర తృణధాన్యాలలో పంట కోతానంతర నష్టాలు 3.89% నుండి 5.92% మధ్య ఉండగా, పండ్లు, కూరగాయలలో 5% నుండి 15% వరకు నష్టాలు సంభవిస్తున్నాయి. ఇది రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగించడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణం, వనరుల వృథాకు దారితీస్తుంది. ప్రత్యక్ష మార్కెటింగ్ అనుసంధానాలు లేకపోవడం వల్ల రైతులు తరచుగా మధ్యవర్తుల ద్వారా విక్రయించాల్సి వస్తుంది, ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది.

**శ్రేయస్సు దిశగా - వ్యవసాయ రంగానికి పరిష్కార మార్గాలు:**
ఈ తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతిక పురోగతి, పటిష్టమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, లక్షిత విధాన సంస్కరణలను సమగ్రంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా వ్యవసాయ రంగాన్ని నిజంగా బలంగా, లాభదాయకంగా మార్చవచ్చు. భూ కమతాల విభజన వల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించడం, బలోపేతం చేయడం అత్యవసరం. ఈ సంఘాలు చిన్న, సన్నకారు రైతులను ఏకం చేయడం ద్వారా ఉత్పత్తిని పెద్ద ఎత్తున సేకరించడానికి, తక్కువ ధరకు ముడిసరుకులను కొనుగోలు చేయడానికి, యంత్రాలను పంచుకోవడానికి, మార్కెట్లో మెరుగైన ధరల కోసం సమిష్టిగా బేరం చేయడానికి వీలు కల్పిస్తాయి. 2028 నాటికి 10,000 కొత్త రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యం ఒక స్పష్టమైన వ్యూహాత్మక దిశను సూచిస్తుంది. వీటితోపాటు, భూ యజమానులు, కౌలుదారులు ఇద్దరికీ రక్షణ కల్పించే సరైన చట్టపరమైన నిబంధనలతో కంట్రాక్ట్ ఫార్మింగ్, భూమి కౌలు నమూనాలను ప్రోత్సహించడం కూడా కమతాల ఏకీకరణ లేకుండానే పెద్ద ఎత్తున సాగు చేయడానికి సహాయపడుతుంది. 'ప్రతి బొట్టుకు అధిక పంట' అనే నినాదంతో సాగునీటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం అత్యవసరం.
పెద్ద సాగునీటి ప్రాజెక్టులు ముఖ్యమైనప్పటికీ, మైక్రో ఇరిగేషన్ పద్ధతులైన – డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలను వేగవంతం చేయాలి. ఈ పద్ధతులు నీటిని సమర్థవంతంగా ఉపయోగించడమే కాకుండా, విభిన్న భూభాగాలకు కూడా అనుకూలంగా ఉంటాయి.
పంట కోతానంతర నష్టాలను గణనీయంగా తగ్గించడానికి, మార్కెట్ అనుసంధానాలను మెరుగుపరచడానికి, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలపై గణనీయమైన, నిరంతర పెట్టుబడి పెట్టడం అనివార్యం. ఇందులో ఆధునిక శీతల గిడ్డంగులు, శీతలీకరించిన రవాణా నెట్‌వర్క్‌లు, సమగ్ర లాజిస్టిక్స్ పరిష్కారాలు ఉన్నాయి.

**కేంద్ర ప్రభుత్వ కృషి:**
2016 నుండి 2024 డిసెంబర్ వరకు సుమారు 95 లక్షల హెక్టార్ల భూమిని మైక్రో–ఇరిగేషన్ కిందకు తీసుకువచ్చారు. అంతేకాకుండా, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, వాటర్‌షెడ్ అభివృద్ధి, సాంప్రదాయ నీటి వనరుల పునరుజ్జీవనం వంటి వాటిలో భారీ పెట్టుబడులు వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను గణనీయంగా పెంచి, వాతావరణ మార్పులకు వ్యవసాయాన్ని మరింత తట్టుకునేలా చేస్తాయి. ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన పథకానికి నిరంతర ఆర్థిక మద్దతు, సమర్థవంతమైన అమలు అవసరం. రైతులకు ఆర్థిక సమగ్రతను, రుణ లభ్యతను పటిష్టం చేయడానికి, బ్యాంకింగ్ రంగం సాంప్రదాయ రుణ నమూనాలకు మించి కొత్త ఆవిష్కరణలు చేయాలి. ఆధార్, యుపిఐ వంటి డిజిటల్ సాంకేతికతలను ఉపయోగించడం వల్ల రుణాల పంపిణీ వేగవంతమవుతుంది, లావాదేవీల ఖర్చులు తగ్గుతాయి. రైతుల మధ్య ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, వారి నిర్దిష్ట అవసరాలు, పంట చక్రాలకు అనుగుణంగా రుణ ఉత్పత్తులను రూపొందించడం వల్ల ప్రస్తుత లోపాలను పూడ్చవచ్చు. అంతేకాకుండా, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన వంటి పంట బీమా పథకాలను బలోపేతం చేయడం, క్లెయిమ్ ప్రక్రియలను సరళీకరించడం, అవగాహనను పెంచడం, సకాలంలో నష్టపరిహారం చెల్లించడం ద్వారా ఊహించని సంఘటనల నుండి రైతులకు నిజమైన రక్షణ కల్పించడం అత్యవసరం. ఈ పథకం ద్వారా 2025 ఫిబ్రవరి నాటికి గత తొమ్మిదేళ్లలో 23.22 కోట్ల మందికి పైగా రైతులకు రూ. 1.75 లక్షల కోట్ల క్లెయిమ్‌లను పంపిణీ చేసింది, 2023–24లో రైతు నమోదు 25% వృద్ధిని చూపింది. పిఎం కిసాన్ వంటి ప్రత్యక్ష ఆదాయ మద్దతు పథకాలు, 2024 జూలై నాటికి 11 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 3.24 లక్షల కోట్ల ప్రయోజనాలను అందించాయి. ఇవి కీలకమైన ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, కోతానంతర నిర్వహణ మౌలిక సదుపాయాలు, సామూహిక వ్యవసాయ ఆస్తుల కోసం ఆర్థిక సహాయం అందించే రూ. 1 లక్ష కోట్ల పథకంలో, 2024 ఆగస్టు నాటికి రూ. 47,575 కోట్ల విలువైన 74,508 ప్రాజెక్టులకు అనుమతులు లభించాయి, మొత్తం రూ. 78,596 కోట్ల పెట్టుబడిని సమీకరించింది. ఈ చొరవ గోదాములు వంటి కీలక ఆస్తులను సృష్టిస్తోంది. 2024 ఫిబ్రవరి నాటికి 11,284 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించడం వల్ల పచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గణనీయమైన విలువను జోడించవచ్చు. వృథాను తగ్గించవచ్చు. అదనపు గ్రామీణ ఉపాధిని సృష్టించవచ్చు. రైతు మార్కెట్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ కోసం నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ–నామ్)లో 2024 అక్టోబర్ నాటికి 1.78 కోట్ల మంది రైతులు, 2.62 లక్షల మంది వ్యాపారులు నమోదు చేసుకున్నారు. రైతు–వినియోగదారుల డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి ప్రత్యక్ష మార్కెటింగ్ మార్గాలను ప్రోత్సహించడం వల్ల మధ్యవర్తుల సంఖ్యను తగ్గించి, రైతులకు మెరుగైన ధరలను అందించవచ్చు.


**వ్యూహాత్మక దృష్టి అవసరం:**
అనేక రంగాలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం ద్వారా, నిరంతర విధాన మద్దతు, తాజా సాంకేతిక పురోగతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా, భారతదేశం తన వ్యవసాయ రంగంలోని అపారమైన సామర్థ్యాన్ని నిజంగా ఆవిష్కరించగలదు. తద్వారా 2025 తర్వాత కూడా ఆహార భద్రతతో పాటు స్థిరమైన వృద్ధి, పెరిగిన రైతు ఆదాయాలు, విస్తృత గ్రామీణ శ్రేయస్సును నిర్ధారించగలదు.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# అంతర్జాతీయ చట్టాలను తుంగలోకి తొక్కి

**ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా దాడి**

*ఇరాన్‌పై అణు కేంద్రాలపై అమెరికా బాంబుల దాడి అంతర్జాతీయ చట్టాలను తుంచి పారేసిన దౌర్జన్య చర్యగా నిలిచింది. ఇజ్రాయెల్ తన సైనిక చర్యను ప్రయోగించి పదవ రోజుకు చేరి కాస్త దెబ్బతినగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రంగ ప్రవేశం చేశాడు. జూన్ 21 రాత్రి అమెరికా యుద్ధ విమానా లతో 'బంకర్ బస్టర్' బాంబులతో ఫోర్డోవ్, నటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రమాలపై దాడిచేయడం అంతర్విదేశీయ ప్రమాణాలకు వ్యతిరేకం. అంతర్జాతీయ అణు సంస్థ (ఐఏఈఏ)ను పక్కనపెట్టి, ప్రపంచాధిపత్యాన్ని పరిరక్షించుకోవడానికి అమెరికా ఈ దాడికి పాల్పడినట్టు స్పష్టమవుతోంది.*



ట్రంప్ చేస్తున్న యుద్ధన్యాయాలు నిష్కర్షాత్మకంగా అణు ఆయుధాలపై కాక, పాలకులు మార్పు లక్ష్యంగా ఉండటం గమనార్హం. ఇది మరోసారి మిలిటరీ ఆధారిత పాలనకు అమెరికా సైనిక కుట్రలకు సంకేతం. అమెరికా ఆధిపత్యం ఉన్నంతకాలం, యుద్ధాలూ ఉండక తప్పదు అనే వాస్తవాన్ని ఇది మరోసారి నిరూపిస్తోంది.
మిడిల్ ఈస్ట్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చేందుకు అమెరికా–ఇజ్రాయెల్ సంకల్పంతో ముందుకు సాగుతున్నాయి. గతంలో ఇరాక్, లిబియా, సిరియా, లెబనాన్‌లపై 'రెజీమ్ చేంజ్' ప్రయోగాల తర్వాత ఇప్పుడు టార్గెట్ ఇరాన్. కుర్దిష్ ప్రాంతాల్లోని సైనిక దళాల చలనాలు, సిరియాలోని హెజ్బొల్లా బలహీనపరిచే కుట్రలూ ఈ దాడికి పునాది వేసాయి. జూన్ 18న పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌ను ట్రంప్ ఆహ్వానించడంలో కూడా, తూర్పు వైపునుంచి ఇరాన్‌ను ఒంటరిగా చేయాలన్న కుట్ర ఉందని అనుమానం తలెత్తుతోంది.
ఇరాన్ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగిస్తోందన్న అంశాన్ని అమెరికా నేషనల్ ఇంటలిజెన్స్, ఐఏఈఏ చీఫ్‌లు వరుసగా స్పష్టంగా ప్రకటించినా అమెరికా దాన్ని అంగీకరించలేదు. నిజానికి, ఇజ్రాయెల్‌కి అణు బాంబులు అభివృద్ధి చేసే స్వేచ్ఛ ఇచ్చిన అమెరికా, అదే హక్కును ఇరాన్‌కు నిరాకరిస్తోంది. ఇది అమెరికా సంకుచిత కుట్ర బుద్ధికి డబుల్ స్టాండర్డ్స్ కు నిదర్శనం. ఇజ్రాయెల్ మొదటగా అణు శాస్త్రవేత్తలపై, మిలిటరీ స్థావరాలపై దాడులు చేసినా, ఇరాన్ 15 గంటల్లోనే ధీటైన ప్రతిస్పందన ఇచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ నమ్మిన 'ఐరన్ డోమ్', 'డేవిడ్ స్లింగ్' వంటి రక్షణ వ్యవస్థలు ఇరాన్ లాంగ్ రేంజ్ బాలెస్టిక్ క్షిపణి దాడుల ముందు పనిచేయలేక పోయాయి. ఈ ప్రతిస్పందన ఇరాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చూపించింది.
పశ్చిమ దేశాలు ఈ దాడులను "ఆత్మరక్షణ చర్య"లుగా ప్రదర్శించే ప్రయత్నం లో ఉన్నాయి. కానీ పౌరులను లక్ష్యంగా చేసుకుని, మహిళలతో సహా అమాయకుల్ని హతమార్చిన ఇజ్రాయెల్‌ను బహిరంగంగా తప్పుబట్టలేక పోవడం పశ్చిమ మీడియా పక్షపాత ధోరణిని ఎత్తిచూపుతోంది. ఇదే మీడియా గతంలో గాజాలో హమాస్ స్థావరాల కోసం ఆసుపత్రుల కింద తవ్వినప్పుడు పెద్ద గొంతుతో మొత్తుకున్న మీడియా ఇప్పుడు మౌనంగా మారింది. ఈ యుద్ధం మానవాళి ప్రయోజనాలకు వ్యతిరేకంగా జరుగుతున్నది. అమెరికా–ఇజ్రాయెల్ ఉమ్మ డి వ్యూహం శాశ్వత శాంతికి భంగం కలిగిస్తోంది. అయినా, ఈ దాడి ప్రపంచంలో మల్టీ–పోలర్ సమీకరణాలు మరింత బలప డుతున్నాయన్న సంకేతాలూ ఇస్తోంది. గతంలో సోవియట్ యూనియన్ 1973 యోమ్ కిప్పూర్ యుద్ధంలో అరబ్ దేశాలకు మద్దతివ్వడంలో విఫల మైందన్న తప్పును రష్యా ఇప్పు డు పునరావృతం చేయకూడదు.
ఈ దాడుల పట్ల యెమెన్ హౌతీ విప్లవులు రెడ్ సీలో స్పందన మొదలు పెట్టారు. ఇజ్రాయెల్ మీద పశ్చిమాసియా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత అతి త్వరలో సంక్లిష్ట పరిణామాలకు దారి తీయనుంది. ఇరాన్ పై దాడి వల్ల అమెరికా, ఇజ్రాయెల్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి వచ్చే అవకాశం ఉంది.
ఇలాంటి క్లిష్ట సమయంలో భారత్ మౌనం పాటించటం దురదృష్టకరం. గతంలో భారత విదేశాంగ విధానం తటస్థంగా అలీన విధానం తో చురుకుగా ఉండేది.ఏ దేశం తప్పుచేసినా ధైర్యంగా , నిజాయితీగా ఖండించేది.న్యాయంగా, ధర్మంగా స్వేచ్ఛగా వ్యవహరించేది. భారత నిర్ణయాలకు నైతిక విలువ ఉండేది.ఇప్పుడు మోడీ ప్రభుత్వం అమెరికా వ్యాపార సంస్థల ప్రయోజనాల కోసం,తన మిత్రుడు అదానీ వ్యాపార ప్రయోజనాల కోసం భారత విదేశాంగ విధాన దృక్పథాన్ని మార్చుకుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇది భారత ప్రజల దీర్ఘకాల సంక్షేమాన్ని బలి పెట్టినట్టుగా విమర్శలు వస్తున్నాయి. కానీ ప్రజలు పాత వలస పాలన దుస్థితిని గుర్తు పెట్టుకుని, మళ్లీ అదే విధంగా దేశాన్ని బానిస దేశంగా చేయాలన్న మోదీ ప్రభుత్వ యత్నాలను అంగీకరించరు. మోదీ భారత భవిష్యత్తు కోసం ధైర్య సాహసాలు ప్రదర్శించాలి. అమెరికా ముందు చేతులు కట్టుకుని ,తల దించుకుని వినయం గా "జీ హుజూర్" అనే బానిస మనస్తత్వాన్ని వీడాలి. శాంతి కాముక భారత దేశపు ప్రతిష్టను నిలపాలి. సత్యం, శాంతి,విశ్వ శ్రేయస్సు కోసం పనిచేయాలి.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

### నిప్పు అప్పు పగ వద్దు ఆత్మీయతే హద్దు




మనిషికి నిప్పు
అప్పు పగ వద్దు
ఈ మూడు గుణాలు
తమంతట తాము
తరగవుజి
పెరుగుతూనే
ఉంటాయి అందుకే
నిప్పును అర్పేయాలి
అప్పును తీర్చేయాలి
పగను సమూలంగా
వదిలేయాలి.

వీటిని ఏమాత్రం
జాలి చూపిన
మళ్ళీ చిగురిస్తాయి.
నిప్పు అప్పు పగ
వద్దుజి
ఆత్మీయతే హద్దు
నీ పగనే నిన్ను
దహిస్తుంది
నీ శాంతమే
నిన్ను రక్షిస్తుంది


నీ మాటే
నీ ఉనికిని
చాటుతుంది
నీ చేష్టలే
నీ వైఖరిని
చాటుతాయి

ప్రేమతత్వం
మానవత్వం
మనిషితత్వం
అవగాహన
ఆర్థత
పరోపకారం

నీ జీవన శైలి
కావాలి

నువ్వు రాసిన
ప్రతి అక్షరం
అద్భుతం
కాక పోవచ్చు
కానీ ప్రతి
అద్భుతాన్ని
ప్రపంచానికి
పరిచయం
చేసేది మాత్రం
అక్షరమే
అక్షరమే
అద్భుతాల సృష్టికి
మూల కారణం
అక్షరాస్యతను
పరివ్యాప్తి చేద్దాం
అజ్ఞాన అంధకారాన్ని
అంతం చేద్దాం
అందుకే పెద్దలు
జ్ఞానము దైవ
శక్తి అన్నారు
అప్పు చెయ్యొద్దు
తిప్పలు పడొద్దు

**నేదునూరి కనకయ్య**
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
ఫ్రీలాన్స్ రైటర్
కరీంనగర్ :944024577



### ఆయుధ సాగు

యుద్ధం తెచ్చింది
మరణ మృదంగాలు
రక్త కన్నీరు

బతుకు భారం
దేశాల యుద్ధ
దాహం
ధరల మోత
అణుబాంబులు
దివి తారాజువ్వలు
మానవ యాగం
దొర పెత్తనం
అణు ఆయుధ గారం
దేశాలు దేహి
ఆయుధ సాగు
స్నేహాల మధ్య పోరు
శాంతి మాటలు
ధరల వేడి
అగ్రరాజ్యాల సృష్టి
ఆకలి రంతు
పుర్రెల దండ
నియంతల వాకిట
భువి విలాపం
వర్గ ఘర్షణ
ప్రపంచం
కాలుతుంది
బుద్ధ గీతాలు

**రేడియమ్**
**9291527757**

### గుండె గుడి

ఆధునిక కాలం
గ్రహాంతరాలకు
మనిషిప్రయాణం!
సైన్స్ ప్రపంచంలో
పనికిరాని పాతను
మోస్తూనే ఉన్నాం!
మతం మందిరాలు
ఒకనాటిమాట!
అది'పాత'సామాను!
ఆది నుండీ అవి
రాజకీయాలకే
ఉపయోగ పడ్డాయి!
తన గుడికట్టమని
మోడీ కలలోకొచ్చి
చెప్పాడా రాముడు?
ఆంజనేయ స్వామి
ఆనాడే తన రాముణ్ణి
గుండెల్లోచూపించాడు!
హనుమాన్ సూచనతో
దేవుణ్ణి మీ 'గుండె
గూటి' లో ఉంచండి!
గుడి మసీద్ చర్చి
సామజికం కాదు!.
అది వ్యక్తిగతం!
నోరులేదుకదాఅని
దేవుణ్ణి రాజకీయాలకు
వాడుకోవద్దు!
'గుండెగుడి'ని కట్టండి
మతకల్లోలాలులేకుండా
ప్రశాంతంగాఉండండి!

**తమ్మినేని అక్కిరాజు**
**హైదరాబాద్**

# ఇరాన్ ప్రతీకారం: కాళ్ళ బేరానికి ట్రంప్



*ఇరాన్‌పై అణు కేంద్రాలపై అమెరికా బాంబుల దాడి అంతర్జాతీయ చట్టాలను తుంచి పారేసిన దౌర్జన్య చర్యగా నిలిచింది. ఇజ్రాయెల్ తన సైనిక చర్యను ప్రయోగించి పదవ రోజుకు చేరి కాస్త దెబ్బతినగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రంగ ప్రవేశం చేశాడు. జూన్ 21 రాత్రి అమెరికా యుద్ధ విమానాలతో 'బంకర్ బస్టర్' బాంబులతో ఫోర్డోవ్, నటాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రమాలపై దాడిచేయడం అంతర్విదేశీయ ప్రమాణాలకు వ్యతిరేకం. అంతర్జాతీయ అణు సంస్థ (ఐఏఈఏ)ను పక్కనపెట్టి, ప్రపంచాధిపత్యాన్ని పరిరక్షించుకోవడానికి అమెరికా ఈ దాడికి పాల్పడినట్టు స్పష్టమవుతోంది. ట్రంప్ చేస్తున్న యుద్ధన్యాయాలు నిష్కర్షాత్మకంగా అణు ఆయుధాలపై కాక, పాలకులు మార్పు లక్ష్యంగా ఉండటం గమనార్హం. ఇది మరోసారి మిలిటరీ ఆధారిత పాలనకు అమెరికా సైనిక కుట్రలకు సంకేతం. అమెరికా ఆధిపత్యం ఉన్నంతకాలం, యుద్ధాలూ ఉండక తప్పదు అనే వాస్తవాన్ని ఇది మరోసారి నిరూపిస్తోంది.*

మిడిల్ ఈస్ట్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చేందుకు అమెరికా–ఇజ్రాయెల్ సంకల్పంతో ముందుకు సాగుతున్నాయి. గతంలో ఇరాక్, లిబియా, సిరియా, లెబనాన్‌లపై 'రెజీమ్ చేంజ్' ప్రయోగాల తర్వాత ఇప్పుడు టార్గెట్ ఇరాన్. కుర్దిష్ ప్రాంతాల్లోని సైనిక దళాల చలనాలు, సిరియాలోని హెజ్బొల్లా బలహీనపరిచే కుట్రలూ ఈ దాడికి పునాది వేసాయి. జూన్ 18న పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌ను ట్రంప్ ఆహ్వానించడంలో కూడా, తూర్పు వైపునుంచి ఇరాన్‌ను ఒంటరిగా చేయాలన్న కుట్ర ఉందని అనుమానం తలెత్తుతోంది.
ఇరాన్ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే వినియోగిస్తోందన్న అంశాన్ని అమెరికా నేషనల్ ఇంటలిజెన్స్, ఐఏఈఏ చీఫ్‌లు వరుసగా స్పష్టంగా ప్రకటించినా అమెరికా దాన్ని అంగీకరించలేదు. నిజానికి, ఇజ్రాయెల్‌కి అణు బాంబులు అభివృద్ధి చేసే స్వేచ్ఛ ఇచ్చిన అమెరికా, అదే హక్కును ఇరాన్‌కు నిరాకరిస్తోంది. ఇది అమెరికా సంకుచిత కుట్ర బుద్ధికి డబుల్ స్టాండర్డ్స్‌కు నిదర్శనం.
ఇజ్రాయెల్ మొదటగా అణు శాస్త్రవేత్తలపై, మిలిటరీ స్థావరాలపై దాడులు చేసినా, ఇరాన్ 15 గంటల్లోనే ధీటైన ప్రతిస్పందన ఇచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ నమ్మిన 'ఐరన్ డోమ్', 'డేవిడ్ స్లింగ్' వంటి రక్షణ వ్యవస్థలు ఇరాన్ లాంగ్ రేంజ్ బాలెస్టిక్ క్షిపణి దాడుల ముందు పనిచేయలేక పోయాయి. ఈ ప్రతిస్పందన ఇరాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చూపించింది.
పశ్చిమ దేశాలు ఈ దాడులను "ఆత్మరక్షణ చర్య"లుగా ప్రదర్శించే ప్రయత్నం లో ఉన్నాయి. కానీ పౌరులను లక్ష్యంగా చేసుకుని, మహిళలతో సహ అమాయకుల్ని హతమార్చిన ఇజ్రాయెల్‌ను బహిరంగంగా తప్పుబట్టలేక పోవడం పశ్చిమ మీడియా పక్షపాత ధోరణిని ఎత్తిచూపుతోంది. ఇదే మీడియా గతంలో గాజాలో హమాస్ స్థావరాల కోసం ఆసుపత్రుల కింద తవ్వినప్పుడు పెద్ద గొంతుతో మొత్తుకున్న మీడియా ఇప్పుడు మౌనంగా మారింది.
ఈ యుద్ధం మానవాళి ప్రయోజనాలకు వ్యతిరేకంగా జరుగుతున్నది. అమెరికా–ఇజ్రాయెల్ ఉమ్మడి వ్యూహం శాశ్వత శాంతికి భంగం కలిగిస్తోంది. అయినా, ఈ దాడి ప్రపంచంలో మల్టీ–పోలర్ సమీకరణాలు మరింత బలపడుతున్నాయన్న సంకేతాలూ ఇస్తోంది. గతంలో సోవియట్ యూనియన్ 1973 యోమ్ కిప్పూర్ యుద్ధంలో అరబ్ దేశాలకు మద్దతివ్వడంలో విఫలమైందన్న తప్పును రష్యా ఇప్పుడు పునరావృతం చేయకూడదు. ఈ దాడుల పట్ల యెమెన్ హౌతీ విప్లవులు రెడ్ సీలో స్పందన మొదలుపెట్టారు. ఇజ్రాయెల్ మీద పశ్చిమాసియా ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత అతి త్వరలో సంక్లిష్ట పరిణామాలకు దారితీయనుంది. ఇరాన్ పై దాడి వల్ల అమెరికా, ఇజ్రాయెల్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి వచ్చే అవకాశం ఉంది.

**ఇరాన్ ప్రతి దాడులకు తోక ముడిచిన అమెరికా:**
ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా బీ2 బాంబర్లతో చేసిన బీకర దాడులు, మానవతా విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. "ఫోర్డో," "నటాంజ్", "ఇస్ఫహాన్ " వంటి కీలక అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్న ఈ దాడులు ఒక స్వతంత్ర దేశంపై అమెరికా ఆధిపత్య ధోరణి ప్రపంచ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ చర్యలను సమర్థించడమే కాకుండా, తాను ప్రవేశపెట్టిన కాల్పుల విరమణ ప్రతిపాదనకు ఇరాన్ తిరస్కారం చెప్పిన నేపథ్యంలో, ఈ దాడులు జరిగాయి అని ట్రంప్ ప్రకటించారు.
అందుకు అమెరికా కు బుద్ధి చెప్పిటానికి ఖతార్, ఇరాక్ లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడులకు ప్రత్యుత్తరంగా అమెరికా తక్షణమే కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకురావడం ఒక నాటకం. తమ అణు కేంద్రాలపై జరిగిన బాంబుల వర్షం తర్వాత ఎలాంటి విచారణ లేకుండానే శాంతి ఒప్పందం గురించి మాట్లాడటమంటే, దాడి చేసినవారికి శిక్ష లేకుండా మాఫీ ప్రకటించడమే. ఈ డిప్లొమసీ పేరు మీద జరుగుతున్న కపట రాజకీయాన్ని ఇరాన్ ధైర్యంగా తిరస్కరించింది. "ఇటువంటి దాడులకు తగిన మూల్యం అమెరికా చెల్లించక తప్పదు" అన్న ఇరాన్ హెచ్చరిక సార్వభౌమత్వ పరిరక్షణకోసం వారి తలపొరిగిన ప్రతిజ్ఞగా నిలిచింది. ఈ నేపథ్యంలో రష్యా, చైనా స్పష్టంగా తమ అగ్రహాన్ని వ్యక్తపరిచాయి. అమెరికా చర్యలు అంతర్జాతీయ న్యాయాన్ని, ఐక్యరాజ్య సమితి నిబంధనలను లంగించి ఉన్నాయని ఖండించాయి. ఇరాన్ స్వతంత్రతకు తమ మద్దతు ప్రకటించిన ఈ దేశాలు, అంతర్జాతీయ రాజకీయాల్లో తాము అమెరికా వలసభారీ ధోరణికి వ్యతిరేకంగా ఉన్నామని వెల్లడించాయి.
అమెరికాలోనే ట్రంప్ చర్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వేలాదిమంది పౌరులు "నో వార్ ఆన్ ఇరాన్ " "అంటూ ట్రంప్ = వార్ క్రిమినల్" వంటి ప్లకార్డులతో వీధుల్లోకి వచ్చారు. యువత, శాంతి వాదులు, శాస్త్రవేత్తలు, మాజీ మిలిటరీ అధికారులు...అందరూ ఈ దాడులకు వ్యతిరేకంగా తమ స్వరం వినిపించారు. అమెరికాలో ప్రజాస్వామ్య ధ్వని ఇంకా బ్రతికే ఉందని ఈ నిరసనలు సూచిస్తున్నాయి.
ఈ సంఘటనలు ఒక క్లిష్టమైన సత్యాన్ని గుర్తుచేస్తున్నాయి. ప్రపంచ శాంతికి అమెరికా అణు రౌడీయిజమే ప్రధాన కారణం.ట్రంప్ తో ప్రపంచ శాంతి కి ప్రమాదం అనే అభిప్రాయం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఒకవైపు ఐక్యరాజ్యసమితిని నిర్వీర్యం చేసి, మరోవైపు తమ నిబంధనలు ఇతరులపై రుద్ది ఇతరుల మీద నిందెలు మోపే యత్నాలు చేస్తున్న అమెరికా, తమ ద్వంద్వ ధోరణిని ఇక పైనా కొనసాగిస్తే ప్రపంచవ్యాప్తంగా తగిన ఎదురు దెబ్బలు తప్పవు. అణు బాంబుల మాయాజాలంలో శాంతి అసంభవం. శాశ్వత శాంతికి న్యాయపూర్వకమైన అంతర్జాతీయ వ్యవస్థ అవసరం. తక్షణంగా అమెరికా దాడులపై విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాల్సిన అవసరం ఉంది. అని ప్రపంచ శాంతి కాముకులు కోరుకుంటున్నారు.

**భారత వైఖరి ఏమిటి?**
అంతర్జాతీయంగా ఇలాంటి క్లిష్ట సమయంలో భారత్ మౌనం పాటించటం దురదృష్టకరం. గతంలో భారత విదేశాంగ విధానం తటస్థంగా అలీన విధానంతో చురుకుగా ఉండేది.ఏ దేశం తప్పుచేసినా ధైర్యంగా, నిజాయితీగా ఖండించేది. న్యాయంగా, ధర్మంగా స్వేచ్ఛగా వ్యవహరించేది. భారత నిర్ణయాలకు నైతిక విలువ ఉండేది.ఇప్పుడు మోడీ ప్రభుత్వం అమెరికా వ్యాపార సంస్థల ప్రయోజనాల కోసం,తన మిత్రుడు అదానీ వ్యాపార ప్రయోజనాల కోసం భారత విదేశాంగ విధాన దృక్పథాన్ని మార్చుకుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇది భారత ప్రజల దీర్ఘకాల సంక్షేమాన్ని బలి పెట్టినట్టుగా విమర్శలు వస్తున్నాయి. కానీ ప్రజలు పాత వలస పాలన దుస్థితిని గుర్తు పెట్టుకుని, మళ్లీ అదే విధంగా దేశాన్ని బానిస దేశంగా చేయాలన్న మోదీ ప్రభుత్వ యత్నాలను అంగీకరించరు. మోదీ భారత భవిష్యత్తు కోసం ధైర్య సాహసాలు ప్రదర్శించాలి. అమెరికా ముందు చేతులు కట్టుకుని ,తల దించుకుని వినయం గా "జీ హుజూర్" అనే బానిస మనస్తత్వాన్ని వీడాలి. శాంతి కాముక భారత దేశపు ప్రతిష్టను నిలపాలి. సత్యం, శాంతి,విశ్వ శ్రేయస్సు కోసం పనిచేయాలి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

### శ్రీ సంతు సేవాలాల్ విగ్రహం

## తొలగింపుతో గిరిజనులు ఆందోళన

- అధికారులు అర్థరాత్రి విగ్రహాన్ని తొలగించడం సరికాదు
- ఎక్స్ రోడ్డులో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు



**తలకొండపల్లి జూన్ 24(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని ఎక్స్ రోడ్డు చౌరస్తాలో గత 3 నెలల క్రితం గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజు విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్థలం పట్టా భూమి కావడంతో రైతు విగ్రహాన్ని తొలగించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడం తో..రైతు అనుమతి లేనిదే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తగదని,చట్టరీత్యా నేరమని వెంటనే విగ్రహాన్ని తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు తలకొండపల్లి రెవెన్యూ అధికారులు,మండల పరిషత్ అధికారులు,సమన్వయంతో సేవాలాల్ విగ్రహాన్ని తొలగించాలని ఉత్తర్వులు అందాయి. సున్నితమైన విషయం కనుక సోమవారం రాత్రి విగ్రహాన్ని అధికారులు తొలగించారు. మంగళవారం ఉదయం చౌరస్తాలో ఏర్పాటుచేసిన సేవాలాల్ విగ్రహం కనిపించకపోవడంతో ఆందోళన చెందిన గిరిజనులు చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గిరిజనుల ఆందోళనతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా షాద్న గర్ ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆమనగల్,కడ్తాల్,కేశంపేట,సిఐలు జానకి రామ్ రెడ్డి,గంగాధర్, నరహరి,ల ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గిరిజన సంఘాల నాయకులను ఆందోళన వ్యక్తం చెయ్యకుండా ఏసీపీ లక్ష్మీనారాయణ,తాహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్,సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి గిరిజన సంఘాల ముఖ్యమైన నాయకులను పోలీస్ స్టేషన్ పిలిపించి హైకోర్టు ఉత్తర్వుల ఆర్డర్ ప్రకారం విగ్రహాన్ని తొలగించినట్లు తెలిపారు. హైకోర్టు ఆదేశాలను ఎవ్వరు కూడా ధిక్కరించే ఆస్కారం లేదని గిరిజనులకు తెలిపారు. దీంతో శాంతించిన గిరిజనులు తొలగించిన మా ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ విగ్రహాన్ని మాకు ఇవ్వాలని పోలీసులను కోరారు. అయినను విగ్రహాన్ని ఇవ్వడానికి కుదరదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు గోపాల్ నాయక్,లక్ష్మణ్ నాయక్,దేవుల నాయక్,కోర్ర కృష్ణ నాయక్,పాండు నాయక్,రమేష్ నాయక్,ప్రభు నాయక్,కృష్ణా నాయక్,ఈశ్వర్ నాయక్,భట నాయక్,దేశ్య నాయక్,గిరిజన యువకులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాను పారిశ్రామిక పర్యటక రంగాలను అభివృద్ధి చేసి

## యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**మోమిన్ పేట జూన్, 24 (జనంసాక్షి):** జిల్లాను పారిశ్రామిక, పర్యాటక రంగాలను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శవాసన సభ సభాపతి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా 70 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి బాల్ రెడ్డి గూడ వరకు బి.టి రోడ్డుకు శంకుస్థాపన , 60 లక్షలతో బాల్ రెడ్డి గూడా లో చేపట్టిన అంతర్గత రోడ్లకు ప్రారంభోత్సవం, 67 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి నుండి ఎంకేపల్లి వరకు చేపట్టే బి.టి రోడ్డు పనులకు శంకు స్థాపన, మోమినిపేట్ మండల కేంద్రంలో 80 లక్షల వ్యయంతో నిర్మించిన డిసిసిబి భవనం ప్రారంభం, కేసారం లో 3.06 కోట్ల వ్యయంతో చేపట్టే 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ .రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేస్తున్న అన్నారు.గత పదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గం లోని రోడ్లు దారుణంగా అయ్యాయని , రోడ్లు బాగాలేక కొన్ని గ్రామాల పిల్లగాళ్ళకు పిల్లనిచ్చే పరిస్థితి లేదని నేను అసెంబ్లీలో చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. పదేళ్ళలో రోడ్లు బాగాలేక మీరందరూ ఎంత ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసని అందుకే మన ప్రభుత్వం వచ్చాక మొదట రోడ్లను బాగు చేయిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 600 కోట్ల రూపాయలను రోడ్ల కోసం మంజూరు అయ్యాయని, గల్లి గల్లీకి ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఊర్లకు వచ్చే తారు రోడ్లను కూడా అధిక నిధులను కేటాయిస్తూ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో లో ఓల్టేజి విద్యుత్తు సమస్యలు లేకుండా అవసరమైన నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నాని తద్వారా వ్యవసాయ విద్యుత్తు మోటార్లతో పాటుగా, గృహ, పారిశ్రామిక అవసరాలకు ఇబ్బందులు ఉండవని సభాపతి ఈ సందర్భంగా తెలిపారునియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువత కు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటాయని ఆయన అన్నారు. మోమిన్ పేట మండలం ఎన్కతల లో 862 ఎకరాలలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్క్‌లో 45 కోట్ల రూపాయలతో రోడ్లను వేయటం ప్రారంభించాహమని దీని ద్వారా రాబోయే రెండు సంవత్సరాలలో 5,000 పెట్టుబడులు మరియు 25 వేల మందికి ఉపాది లభిస్తుందని స్పీకర్ తెలిపారు .అనంతగిరి కొండను వెయ్యి కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. మీ అందరి సహకారంతో వచ్చిన ఏడాదిన్నర లోనే ఇన్ని మంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేయగలిగామని ఇంకా మీ ఆశీస్సులతో వచ్చే మూడున్నర ఏళ్ళలో



వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని మీకు మాట ఇస్తున్నానని ఆయన అన్నారు. గతంలో వ్యవసాయ పెట్టుబడుల కోసం, విత్తనాలు, ఎరువుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్ళేవారుని సహకార బ్యాంకులు ఏర్పాటు అయ్యాక ఆ పరిస్థితి మారిందని తెలిపారు. సహకార బ్యాంకు యజమానులు రైతులే, చైర్మన్లు రైతుల ప్రతినిధులు మాత్రమేనని స్వలాభం చూసుకోకుండా, సేవాభావంతో పనిచేసే బ్యాంకులు, సొసైటీలలో అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులు సంతోషంగా పంటలు పండించే విదంగా సహకార సంఘాలు తోడ్పాటు అందించాలని దీనితో పాటుగా ఎరువులు, విత్తనాలను కూడా సకాలంలో అందిస్తే రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. మోమిన్ పేట్ బ్రాంచి బ్యాంకు ఏడాదికి 165 కోట్ల రూపాయల వ్యాపారంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నందుకు స్పీకర్ అందరికీ నా శుభాకాంక్షలు తెలిపారు. మోమిన్ పేట్, మర్పల్లి, బంట్వారం మండలాల పరిధిలోని 15,000 మంది రైతులు రుణాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. వానాకాలం సీజన్ మొదలు కాగానే ప్రతి ఏడాది రైతులు పెట్టుబడుల ఖర్చుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటారుని ఈ పరిస్థితి మారాలని నేను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అప్పుల కోసం కాదు తమ పంట లాభాల డబ్బులను బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేసే విదంగా రైతులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రైతులు సాంప్రదాయ పంటలే కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న, ఎక్కువ లాభాలను ఇచ్చే పంటలను రైతులు సాగు చేయాలని ఆయన రైతులకు సూచించారు. వికారాబాద్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరగా ఉన్నది. కూరగాయలు, పూలు, పండ్లు వంటి పంటలు సాగుచేస్తే డిమాండ్ ఉంటుందని అదేవిధంగా అధునాతన పద్ధతులలో సాగుచేస్తే దిగుబడి పెరగడంతో పాటుగా, నాణ్యత బాగుండడంతో ఎక్కువ ధర వస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి,, రైతుల సంక్షేమం కోసం అధికంగా నిధులను కేటాయిస్తుందని ఆయన అన్నారు. గత ఏడాదిన్నరలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం లక్ష అయిదు వేల కోట్లను ఖర్చు చేసిందని తెలిపారు. వేల 691 కోట్లు, వానాకాలం రైతు భరోసాకు 8 వేల 675 కోట్లు, రైతు భీమా ఒక వెయ్యి 455 కోట్లు, పంటల బీమా ఒక వెయ్యి 300 కోట్లు మొత్తం కలిపి అక్షరాల ఒక లక్షా అయిదు వేల 254 కోట్లను అందించడం జరిగిందని ఆయన అన్నారు.

### కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి.కర్ణన్



**హైదరాబాద్ సిటీ, జూన్ 24(జనంసాక్షి):** అసంపూర్తిగా కాటే దాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులు త్వరితగతిన పూర్తి చేసి క్రీడా కారులకు అందు బాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనర్ చార్మినార్ జోన్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమా ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లె క్స్‌లో స్విమ్మింగ్ పూల్‌కు వాటర్ కనెక్షన్ కొరకు జలమండలి అధికారులకు కమిషనర్ ఫోన్ చేశారు. వాటర్ కనెక్షన్, షటిల్ బ్యాడ్మింటన్ ఆట స్థలం పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పనులు పూర్తి చేసిన వెంటనే స్పోర్ట్స్ సెక్షన్‌కు హ్యాండ్ ఓవర్ చేయాలని అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట జోనల్ కమీ షనర్ వెంకన్న, ఏసి స్పోర్ట్స్ యాదగిరి రావు, జోనల్ ఎస్ సి మహేశ్వర్ రెడ్డి, సిఈ రత్నాకర్, ప్రాజెక్ట్ ఈఈకెఎల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ప్రజల రక్షణ కోసమే...చట్టాలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజల రక్షణ కోసమే చేయబడినవి చట్టాలు అని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన, డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంలో జరుగుతున్న అనర్థాలు, యువతపై వాటి దుష్ప్రభావంపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళ మని ఆటోడ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. యాంటి డ్రగ్ సోల్జర్ సెల్ఫీ ఫ్లెక్సీ వద్ద ఆటో డ్రైవర్లు సెల్ఫి ఫోటోలుదిగా రు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సురేష్ రెడ్డితో ఎస్పీ నరసింహ పాల్గొని మాట్లాడారు. జరిమానా విధించడం అనేది మనలో మార్పు కోసమే అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుం డా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్స్ వాహనా లు కండిషన్‌లో ఉంచుకోవాలని,వాహనాలు నడిపేటప్పుడు సౌండ్ బాక్స్‌లు వినియోగించవద్దన్నారు. తప్పుల నుండి మంచి పాఠాలు నేర్చుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు .ప్రతి ఒక్కరు లైసెన్సు, వాహన రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని అన్నారు. సీట్ బెల్టు ధరించాలని,రోడ్డుకు ఎడమ పక్కన వాహనం నడపాలన్నారు. మూల మలుపుల వద్ద రోడ్డు దాటేటప్పుడు ఇండికేటర్లనుఉపయోగించాలని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడప వద్దని, వాహనాలు ఇవ్వవద్దన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ ఆంజనేయులు, హాజరైన ఆటో డ్రైవర్లను అభినందించారు.

## జీహెచ్ఎంసీలో క్రీడా పోటీలు



**హైదరాబాద్ సిటీ, జూన్ 24(జనంసాక్షి):** జిహెచ్ఎంసి బీట్ జర్నలిస్టులు, కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఈ నెల తేదీ 25 నుండి 30 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ విభాగం అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ క్రీడాపోటీలు నగర మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జీహెచ్ఎంసీ కమమిషనర్ ఆర్ వి. కర్ణన్ లు ప్రారంభి స్తారని ఆయన తెలిపారు. ముగింపు సందర్భంగా పోటీలో గెలు పొందినకి బహుమతులు ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు.

**ఆటల వివరాలు**

చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్‌లో ఉదయం 08:00 గంటలకు మేయర్, డిప్యూటీ మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రారంభోత్సవం చేస్తారు. కబడ్డీ, వాలీబాల్ ఆటలు ఉదయం 08:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఉదయం 8:30 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు అల్పాహారం, ఉద యం 10 గంటలకు నాగోల్ లోని ఫతుల్లగూడలోని డి ఆర్ ఎఫ్ శిక్షణా కేంద్రంలో క్రికెట్ ప్రారంభమవుతుంది. ఉదయం 10 గంటలకు ఉప్పల్ ప్లే గ్రౌండ్‌లో షటిల్ బ్యాడ్మింటన్ ప్రారంభమ వుతుంది. ఉదయం 11 గంటలకు చెస్, క్యారమ్స్, టెన్నీకా యిట్ ఆటలు విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ప్రారంభమవుతాయి. మధ్యా హ్నం ఒంటిగంట నుండి 02 గంటల వరకు భోజన విరామం ఉంటుంది. మధ్యాహ్నం 02 నుండి విక్టరీ ప్లే గ్రౌండ్‌లో అథ్లెటిక్స్, పరుగు పందెం, మధ్యాహ్నం 03 గంటలకు విక్టరీ ప్లే గ్రౌండ్ లో మ్యూజికల్ ఛైర్, లెమన్ స్పూన్ ఆటలు ఉంటాయని, సంబంధిత మైదానాల్లో అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందిం చబడతాయిని అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు తెలిపారు.

## రహదారులు నీటమునగకుండా

- అన్ని శాఖలతో హైడ్రా సమన్వయం
- ట్రాఫిక్ పోలీసులతో హైడ్రా సమావేశం



**హైదరాబాద్, జూన్ 24 :** రహదారులు నీట మునగకుండా చూడడమే అందరి లక్ష్యం కావాలని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ అన్నారు. సమస్య ఎలా పరిష్కారం అవు తుందనే అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధి ంచిన శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తే సమస్యను చాలా వరకు పరిష్కారం చేయగ లమన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే జీహెచ్ ఎంసీతో కలసి పని చేస్తున్న హైడ్రా.. మంగళ వారం ట్రాఫిక్ పోలీసు ఉన్నతాదికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీలు గజరావు భూపాల్, జోయిల్ డేవిస్, హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వి. పాపారావుతో పాటు హైడ్రా, ట్రాఫిక్ పోలీసు విభాగాలకు సంబంధించిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా వరద నీట మునిగిన ప్రాంతాలలో తలెత్తుతు న్న సమస్యలను అధికారులు వివరించారు. రెండు గంటల పాటు వర్షం పడితే ఒక మీటరు ఎత్తున నీరు చెరువుల్లో చేరుతోందని.. ఇంతే మొత్తం వాటర్ బయటకు వెళ్లాల ంటే వారం రోజులు పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో వరదను నిలువరించే చెరువుల నీటి మట్టంపైనా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని హైడ్రా కమిషనర్ సూచించారు.

**నీట మునుగుతున్న ప్రాంతాలు 349**

నగరంలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో మొత్తం 349 ప్రాంతాలలో వరద ముప్పు ఉందని గుర్తించారు. వర్షం సమాచారం తెలియగానే ఈ ప్రాంతాలలో సంబంధిత శాఖల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిష నర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు సూచించారు. ఈ ప్రాంతాలకు దగ్గరలో చెరువులు, నాలాలు అనుసంధానమై ఉన్నాయా లేదా అనేది పరిశీలించాలన్నారు. వరద కాలువలు ఎక్కడైనా కుంచించుకుపోయినా..పూడుకు పోయినా ఆ సమాచారం ఇస్తే వెంటనే పునరుద్ధరిం చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే సికింద్రాబాద్‌లోని ప్యాట్నీ, చికో టీ గార్డెన్స్, చింతలబస్తీల మీదుగా సాగే వరద కాలువలను విస్తరిస్తున్నామని చెప్పారు. చెరువులు, నాలాలు కబ్జాకు గురైతే వెంటనే తొలగించాలని కోర్టులు స్పష్టమైన తీర్పులు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

**3 రోజుల్లో మాన్సూన్ ఎమర్జన్సీ బృందాలు..**

51 హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలకు 150 మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు కూడా 3 రోజుల్లో తోడవుతున్నాయని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు చెప్పారు. సర్కిళ్ల వారీ జీహెచ్ ఎంసీ సిబ్బందితో కలిసి ఈ బృందాలు పని చేస్తాయన్నారు. వీటికి జలమండలి, ట్రాఫిక్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు చెందిన సిబ్బంది కూడా తోడయితే.. నగరానికి వరద ముప్పు చాలావరకు తగ్గించవచ్చునన్నారు. 50 మేజర్ సమస్య ఉన్న ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి తొలుత ప్రయత్నిద్దామన్నారు. వర్ష సమచారంతో పాటు.. సమస్యల పరిష్కారానికి తీసుకునే చర్యలు సమన్వయంతో సాగేందుకు వీలుగా వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రేక్‌డౌన్ అవుతున్న వాహనా లను పక్కకు తీయడానికి తగిన వాహనాలను ప్రాంతాలవారీ సమకూర్చుకోవాలని ట్రాఫిక్ విభాగం జాయింట్ సీపీలు కోరారు. నగరంలో ఏ ప్రాంతాల్లో వరద ముప్పు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయో వివరించారు.

## 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా జమ

- జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో డబ్బులు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ


**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24( జనంసాక్షి):** వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయాన్ని జమచేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామం లో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులను ,అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా లో 3,12879మంది రైతుల ఖాతాలలో రూ.383.48 కోట్ల రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ. 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు రైతు



భరోసా డబ్బులను వినియోగించుకొని ధాన్యమైన ఎరువులు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలని ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడుతో కలిసి తల్లిని హత్య చేసిన మైనర్ బాలిక

- నిందితులు ముగ్గురు మైనర్లే



**కుత్బుల్లాపూర్ జూన్ 24 (జనంసాక్షి) :** తన ప్రేమకు అడ్డు వస్తుంది అని నెపంతో ప్రియుడుతో కలిసి ఓ మైనర్ బాలిక తల్లిని హత్య చేసిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బాలానగర్ డిసిపి తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. లాల్ బహుదూర్ నగర్‌లో అంజలీ (39) తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. అంజలి కూతురు తేజశ్రీ (16) పదవ తరగతి చదువుతుంది. ఈ నెల 19వ తేదీన తేజశ్రీ ప్రియుడితో వెళ్లిపోయింది. కూతురు కనిపించడం లేదని తల్లి అంజలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ఆమె ప్రియుడు శివ (19)బాలికను జీడిమెట్ల పోలీసుల కు అప్పగించాడు. పోలీసులు శివకు నోటీసులు ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో తమకు అడ్డుగా ఉంటున్న తల్లిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని కూతురు తేజశ్రీ నిర్ణయించుకున్నది. వెంటనే తన ప్రియుడు శివ, అతని సోదరుడు యశ్వంత్‌లతో కలిసి అంజలి మెడకు సున్నితో బిగించి హతమార్చేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికి ఆమె ప్రాణాలు పోకపోవడ ంతో సుత్తితో తలంపై పలుమార్లు బలంగా మోదీ చంపి నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చునకి తరలించారు.

## అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలి



**హుజూర్ నగర్, జూన్ 24 (జనంసాక్షి):** అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని తిలక్ నగర్ వాసులు డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలోని 14వ వార్డు తిలక్ నగర్లో ఎస్సీ, ఎస్టీలు నివసించే గృహాల మధ్యన సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని మంగళవారం కోల్లపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, అలవాల నరేష్, కోల్లపూడి శ్రీనాథ్, మామిడి వసంత్ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణంలో తిలక్ నగర్ నందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న ఎయిర్టెల్ సెల్ టవర్ ను నిలిపివేయాలని కోరారు. కొత్తగా నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్‌తో గుండె జబ్బులు, వార్డులోని ప్రజలు చర్మ వ్యాధులు, ఇతర వ్యాధులతో తీవ్ర అనారో గ్యాల బారిన పడతారని అన్నారు. గతంలో జిల్లా అదనపు కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చామన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ యాజ మాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిలక్ నగర్ కాలనీవాసులు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోల్లపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, అలవాల నరేష్, కోల్లపూడి చంటి, శ్రీనాథ్, మామిడి వసంత్ కుమార్, అలవాల ఉపేందర్, జగన్, శ్రీకాంత్ రాతికింది వీరబాబు, వినోదు శ్రీకాంత్, ఎంకమ్మ, నరసమ్మ, మమత, కర్ణమ్మ, రాణి పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పేరుతో జిల్లాలో ప్రవేయిట్ స్కూల్స్ భారీ దోపిడీ

- బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య

**గద్వాల నడిగడ్డ,జూన్ 24 (జనంసాక్షి):** పాఠ్యపుస్తకాల పేరుతో జిల్లాలో ప్రవేయిట్ స్కూల్స్ భారీ దోపిడీ చేస్తున్నారనీ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు, గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. ఒక్కొక్క విద్యార్థికి బుక్ ల పేరు మీద 10 వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తూ భారీ దోపిడీ చేస్తు, తల్లిదండ్రులను రక్త జలగల్లాగా పట్టి పీడిస్తున్న ప్రైవేటు స్కూల్స్. గద్వాల జిల్లా కేంద్రం లోని శ్రీ చైతన్య స్కూల్లో భారీగా పట్టుబడిన ప్రయివేట్ పాఠ్యపుస్తకాలు నోటు బుక్కులు అని,గద్వాల జిల్లా కేంద్రం లోని విజయ్ మెస్ దగ్గర వృద్ధి భవనంకు ఆపోజిట్ గల్లీలో ఒక ఇంట్లో భారీగా డంపు చేసిన విషయం తెలుసుకొని పట్టించడం జరిగిందనీ, ఎంఇఓకీ సమాచారం అందించగా వారు వచ్చి పుస్తకాల ను డంప్ చేసిన గదులను సీజ్ చేయడం జరిగిందనీ,తక్షణమే శ్రీ చైతన్య స్కూల్ అనుమతిని రద్దుచేసి యజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నామ



ని,6వ తరగతి నుంచి 10 తరగతి వరకు గవర్నమెంట్ రూల్స్ ప్రకారం గవర్నమెంట్ పుస్తకాలను అందజేయాలి కానీ గవర్నమెంట్ పుస్తకాలు పేరు మీద ప్రైవేటు పుస్తకాలుగా ప్రింట్ చేసి భారీగా తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారనీ,చదువులో ఏమాత్రం నాణ్యమైనటువంటి ఎడ్యుకేషన్ అందించడం లేదనీ, కేవలం విద్యను వ్యాపారంగా మార్చడం దుర్మార్గం అని,ప్రైవేటు స్కూల్ యజమాన్యం ఇండ్లను రెంటుకు తీసుకొని డాంపు చేసుకొని అక్రమంగా పాఠ్యపుస్తకాలు 10,000 నుంచి 20,000 వరకు అమ్ముతూ ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు దోపిడీ చేస్తున్నారనీ,అదేవిధంగా ఫీజుల నియంత్రణ చట్టంను తుంగలో తొక్కి నర్సరీ విద్యార్థికి 32,000 వేల రూపాయలు తీసుకోవడం దుర్మార్గమైనటువంటి వ్యవస్థ అని,ఈ రాష్ట్రంలో తక్షణమే ప్రైవేటు స్కూళ్లను నిర్మూలించాలి రద్దు చేయాలి ప్రైవేట్ స్కూల వ్యవస్థనే ఉండకూడదని డిమాండ్ చేశారు. అదేవిధంగా మొన్న జిల్లా కేంద్రం లోని సరస్వతి స్కూల్లో కూడా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పట్టుపడితే వారి పైన కూడా ఏమాత్రం చర్యలు తీసుకోలేదనీ డిఇఓ, జిల్లా యంత్రాంగంతక్షణమే పుస్తకాలు పట్టుబడిన స్కూల అనుమతి రద్దుచేసి వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహదేవ్, యువరాజ్, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలి

**అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి**

**ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ : రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**




**మెదక్ జిల్లా బ్యూరో, జూన్ 24 (జనంసాక్షి) :** ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కా రానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెం కటయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పి ఎం.వి శ్రీనివాసరావు, ఆదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, షెడ్యూలు కులాల అధికారి ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, కె .నీలాదేవి తో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కె "సులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు . భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కు లను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశా లు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని, శాఖల వారి అధికారులు పాల్గొనాలని సూచించారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినో త్సవం నిర్వహణపై కార్యాచరణ తయా రు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్స వ నిర్వహణపై ముందస్తు సమాచారం ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గా ల ప్రజలు పాల్గొనాలని, ఎస్సి, ఎస్టీల హక్కుల గురించి, చట్టాలు గురించి అవగా హన కల్పించాలని తెలిపారు. పౌర హ క్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకా శం ఉంటుందని తెలిపారు. కమిషన్ అన్ని జి ల్లాల్లో పర్యటించి చట్టంలో అందరూ స మానమేననే విధంగా అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచా రణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. , ఎస్సి, ఎస్టీ లకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు. కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్ కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల సమావేశంలో ఎస్సీ ఎస్టీ పథకాలపై చర్చించి వారి అభివృద్ధి సంక్షేమంపై దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగిందని ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అంబేద్కర్ భవన్ నాలెడ్జ్ సెంటర్ గా అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దామని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో మున్సిపల్ కౌన్సిల్ తో సంప్రదించి మున్సిపాలిటీ ఆదాయ మార్గాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు రాజీవ్ యువ వికాస పథకం సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే. గ్రౌండింగ్ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం కీలకం

**డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరు పరిశీలన**

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24( జనం సాక్షి)** విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకమని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి 2వ డ్యూటి మీట్ ముగింపు సందర్భంగా ఆర్మ్డ్ రిజర్వ్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ పరిశీలించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే రోడ్డు మార్గాలను, మీటింగ్ ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్‌ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని, ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి ఎ.ఆర్ డియస్పీ నరేందర్, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, డానియెల్, డాగ్ హ్యాండ్లర్స్ జగధీశ్వర్, మొగులయ్య, అంజయ్య, విశ్వనాత్, హనుమంతు, బాంబ్ డిస్పోజల్ టిమ్స్ ఉండి హరిసింగ్, జియా, ఇమ్రాన్, నారాయణ రావ్, షఫ్ఫి సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలి

**మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి**

**బాలనగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**జడ్చర్ల, జూన్ 24 (జనం సాక్షి):** ఇసుక అక్రమ రవాణా ఇతర అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదు దారులందరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, ఇతర అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రతి కేసులో నాణ్యత, పారదర్శకతతో విచారణ జరిపి, శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో 5ఎస్ అమలు తీరును పరిశీలించి, ఫైళ్ల నిర్వహణ పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు.



**ట్రాఫిక్ పరిస్థితులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్పీ గుర్తించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పట్ల ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, హైవేపై రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు, లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచాలని, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ రమణా రెడ్డి, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానికంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందే..

**కోర్టు మొట్టికాయలేసినా మొద్దునిద్ర వీడని సర్కార్ : బీఆర్ఎస్ నేతల ఎద్దేవా**



**వనపర్తి,జూన్24 (జనంసాక్షి):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని పలువురు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాల సందర్భంగా మంగళవారం వనపర్తి మండల పరిధిలోని దత్తాయిపల్లె,చందాపూర్, సవాయి గూడెం గ్రామాలలో పర్యటించారు. నాయకులను, ప్రజలను స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేశారు.మండల పార్టీ అధ్యక్షుడు కే. మాణిక్యం, రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల అంటే కాంగ్రెస్ భయపడుతున్నదని,కోర్టు మొట్టికాయలు వేసిన ప్రభుత్వానికి చలనం లేదని దుయ్యబట్టారు.అధికారం కోసం ఇచ్చిన హామీలకు తిలోదకాలు ఇచ్చిందని ఆరోపించారు. సన్నాలకు ఇచ్చే బోనస్ బంద్,ఇందిరమ్మ జాతీయ భరోసా బంద్,రాజీవ్ యువవికాసం అమలుకాక ముందే బంద్,ఇలా కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల బంద్ జరుగుతుందని ఎద్దేవా చేశారు. యాదవులు గొర్రెలను తోలుకొచ్చి గాంధీ భవన్ ముట్టడి చేశారంటే రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రజలకున్న వ్యతిరేత అర్థమవుతున్నదని దెప్పి పొడిచారు. ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి బై బై చెప్పి సంక్షేమ పథకాలు అమలు చేసే బి.ఆర్.ఎస్ పార్టీనీ గెలిపించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పద్ధతిలో ధ్రువపత్రాలు అందజేయాలి

**తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ**



**వీపనగండ్ల, జూన్ 24 (జనం సాక్షి) :** ఎస్సీ వర్గీకరణ జరిగిన నూతన రిజర్వేషన్ల ప్రకారం, ఎస్సీ గ్రూపులకు సంబంధించిన ధ్రువపత్రాలు ఇవ్వడం లేదని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జీవో విడుదల చేసి ఎస్సీలను 3 గ్రూపులుగా చట్టబద్ధత చేసిన ధ్రువపత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలను గ్రూప్ 2 కు సంబంధించిన ధ్రువ పత్రాలు వ్వాలని అధికారులను కోరగా, తమకింకా ఎలాంటి ప్రభుత్వ నుండి మార్దర్శకాలు రాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. 30 ఏళ్ల మాదిగల పోరాటం ఫలించి రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా జీవో విడుదల చేసినప్పటికీ, ఎస్సీ వర్గీకరణ ధ్రువపత్రాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు మార్గదర్శకాలు రాలేదని నిర్లక్ష్యం చేస్తే, రిజర్వేషన్ ఫలాలు కోల్పోవలసి వస్తుందని, సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేశామని పదే పదే చెబుతున్న సర్టిఫికెట్లు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంపై మండిపడ్డారు. ఇప్పటికే ఎంతో నష్టపోయిన మాదిగ, ఉపకులాలకు ఈసారి న్యాయం చేకూరుతుందన్న నమ్మకంతో ఉన్నప్పటికీ, అధికారుల తీరు వల్ల మరోసారి నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తక్షణమే మండల స్థాయిలో తహసిల్దార్ ద్వారా ఎస్సీ వర్గీకరణ గ్రూపు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. లేనిచో మాదిగలు మరో ఉద్యమనికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.


# ఉరేసుకుని రైతు ఆత్మహత్య



**కొత్తపల్లి జూన్ 24 జనంసాక్షి :** కడుపునొప్పి భరించలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తపల్లి మండల పరిధిలోని దుప్పడిగట్టులో మంగళవారం చోటుచేసుకుంది. వేపూరు గోపాల్ తండ్రి రాములు వయసు 42 సంవత్సరాలు గత కొన్ని రోజులుగా కడుపునొప్పితో బాధపడుతూ డాక్టర్లతో చూయించుకుంటూ ఉపశమనం పొందేవాడు. మంగళవారం రోజు తెల్లవారుజామున పొలానికి వెళ్ళగా ఈ క్రమంలో మరోమారు కడుపు నొప్పి అధికం కావడంతో అక్కడున్న మామిడి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలానికి వెళ్ళిన వ్యక్తి ఇంకా రాలేదని అతని భార్య తన కుమారుని పొలానికి పంపగా శవం చెట్టుకు వేలాడుతుండడం చూసి తన తల్లికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వెళ్లి మృతుని శవాన్ని ఇంటికి తీసుకువచ్చారు. పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. మృతుని భార్య వేపూరి సత్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# ఆలంపల్లిలో ప్రైవేట్ టూ గవర్నమెంట్

**బడి బాటకు విశేష స్పందన**



**కృష్ణ, జూన్ 24(జనంసాక్షి):** మండలంలోని ఆలంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. అందులో భాగంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి 15 మంది విద్యార్థులు ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల లో చేస్తారు.అలాగే గ్రామంలోని మిగతా విద్యార్థులు కలిపి 30 మంది విద్యార్థుల వరకు నూతనంగా పాఠశాలలో చేరడం జరిగింది.మొత్తంగా దాదాపు 100 మంది విద్యార్థుల వరకు పాఠశాలలో చేరారు.మంగళవారం పాఠశాల తనిఖీలో భాగంగా మండల విద్యాధికారి నిజాముద్దీన్ కు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది అవుతుందని అదనంగా ఇంకొక ఉపాధ్యాయులను నియమించాలి అని వినతిపత్రం అందజేశారు. మండల విద్యాధికారి ఈ అంశాన్ని జిల్లా అధికారులకు తెలియచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవితేజ, ఉపాధ్యాయులు అనిల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, గ్రామస్తులు మాజీ సర్పంచ్ రామకృష్ణ, గౌరప్ప, డీలర్ శివరాజ్, మారెప్ప, సురేష్ గౌడ్, రాజు పాల్గొన్నారు.

# రాజాపూర్ కెజిబివి ఉపాధ్యాయుల మూకుమ్మడి బదిలీలు

**రాజాపూర్, జూన్ 24(జనంసాక్షి) :** రాజాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గత సంవత్సరం నుండి ఉపాధ్యాయుల పై పలు ఆరోపణలు, కలెక్టర్ వరకు పిర్యాదులు వెళ్ళడం, పలుసార్లు విద్యాశాఖ అధికారులు కెజిబివిని సందర్శించి విద్యార్థులను, ఉపాధ్యాయులను విచారించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణల దృష్ట్యా ఈ విద్యా సంవత్సరం రాజాపూర్ కెజిబివి ఉపాధ్యాయులను మూకుమ్మడిగా ఇతర ప్రాంతాలకు బదిలీలు చేయడం జరిగింది. ఇతర కెజిబివి ఉపాధ్యాయులను రాజాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి బదిలీపై తీసుకోవడం జరిగింది.

# ప్రజల భాగస్వామ్యంతో వన మహోత్సవం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి
- రైతులకు ఎరువులు కొరత సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- ఆయిల్ ఫామ్ సాగు పెంపు పై దృష్టి సారించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనంహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువుల లభ్యత, ఆయిల్ ఫామ్ పంటల సాగు పెంపు, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్ జిల్లా అధికారులకు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడం కాదు నాటిన మొక్కలు సంరక్షణ కోసం నిర్దిష్ట ప్రణాళికతో ఆయా శాఖల అధికారులు సిబ్బంది ముందుకు వెళ్లాలన్నారు. మన మహోత్సవం కార్యక్రమంలో దాటిన ప్రతి మొక్కకు జియో టాకింగ్ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి ఇంటి నిర్మాణం స్థాయిని అనుసరించి వెంటనే బిల్లులు మంజూరయ్యేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో నూతనంగా మరో 500 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారుల సహకారంతో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో జిల్లాలో రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు రైతులకు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డీలర్ల వద్ద ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల వద్ద డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాలలో ఎరువుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిరంతరం ఎరువుల సరఫరా పై నిగ ఉంచడంతోపాటు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫాం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఆయిల్ ఫామ్ సాగు పెంపు కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ను సమర్థవంతంగా అమలు చేయాలని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏరియా ఆసుపత్రులలో జిల్లా ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.

**రెవెన్యూ సదస్సులలో 13,888 దరఖాస్తులు**

జిల్లాలో భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 13,888 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నూతన రెవెన్యూ చట్టం భూభారతి ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి న్యాయమైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ప్రతి దరఖాస్తు పూర్తి వివరాలతో ఫైళ్లను సిద్ధం చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్, పిడి డిఆర్డిఏ జ్యోతి, పిడి హౌసింగ్ చలపతిరావు, శాఖల అధికారులు, ఇబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రాధాన్యత రంగాలల్లో రుణాల పంపిణీ మరింత పెంచాలి
- బ్యాంకర్లతో కలెక్టర్ డీసీసీ డీఎల్ఆర్సీ సమావేశం



వరంగల్ ప్రతినిధి, జూన్ 24(జనంసాక్షి): ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో (మార్చి 2015 చివరి వరకు) సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ద్వారా 2025-26 సం. రానికి సంబంధించి వరంగల్ జిల్లా అన్నువల్ క్రెడిట్ ప్లాన్ కింద రూ.9274.25 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేందుకు కృషిచేస్తున్నదని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా యంత్రాంగం ద్వారా స్ఫూర్తి కార్యక్రమం 5వ తరగతి నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి వారం నిర్వహిస్తున్నామని, అందులో బ్యాంకర్లు భాగస్వాములై విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలన్నారు. పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ క్రింద ఎస్టీ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు అవగాహన, నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలకు గాను రూ. 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.1702 కోట్ల రూపాయలు అందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3653 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 1486 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 5347 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 868 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 28354 పరిశ్రమ యూనిట్లకు 288 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. 532 విద్యార్థులకు రూ .47 కోట్ల విద్యా రుణాలు అందించినట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం (ఏఐ ఎఫ్) క్రింద 90 యూనిట్లకు గాను రూ. 126 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, నిర్దేశిత లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్ అన్నారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా పి ఎం జీవన్ జ్యోతి పథకంలో నామినికి రూ 2 లక్షల యూబీ ఐ వరంగల్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, బ్యాంకర్ రవి , వ్యవసాయ అధికారి అనురాధ , పశుసంవర్ధక శాఖ బాలకృష్ణ , జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సే నో టు డ్రగ్స్ వాల్ పోస్టర్ విడుదల

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ జా

చెన్నూర్, జూన్ 24 (జనంసాక్షి) : నియోజకవర్గంలోని జైపూర్ మండలంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలలపై అవగాహన కల్పిస్తూ వాల్ పోస్టర్ రామగుండం సిపి అంబర్ కిషోర్ జా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల వ్యసనాలకు పాల్పడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ శ్రద్ధతో చదువుపై ఆసక్తి కనపరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్, సిఐ,ఎస్ఐలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ములుకనూరు ఎరువుల గోదాంను పరిశీలించిన కలెక్టర్



భీమదేవరపల్లి, జూన్ 24 (జనం సాక్షి) : భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. గోదాంలోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు,ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందుకున్న ఎమ్మెల్యే



ఖానాపూర్ జోన్ 24 (జనం సాక్షి) : రాజధాని లోని గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ల చేతులమీదుగా టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకపు పత్రాన్ని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అందుకున్నారు. మంగళవారం నియామకపు పత్రాన్ని అందుకున్న సందర్భంగా బొజ్జు పటేల్ ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకం ఉంచి అధిష్టానం ఇచ్చిన బాధ్యతను పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# వైద్య కళాశాలలో అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నర్సంపేట జూన్ 24 (జనం సాక్షి) : నర్సంపేట వైద్య కళాశాలలో వసతులు సిబ్బంది నియామకం ఇతర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను . మంగళవారం ఆదేశించారు. మెడికల్ కాలేజీలో కళాశాల పర్యవేక్షకులు, ఫ్యాకల్టీలతో కలెక్టర్ సమావేశమై కళాశాల సమర్థవంతంగా నిర్వహించుటకు కావలసిన సిబ్బంది నియామకం ఇతర అవసరాల గురించి చర్చించి వెంటనే ప్రభుత్వానికి మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపుటకు సిద్ధం చేయాలని సూచించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 34 వైద్య కళాశాలలో అవసరాలు, వసతులను కల్పించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాష్ట్రస్థాయిలో కమిటీని వేసి ఆయా జిల్లాల మెడికల్ కాలేజీలకు కలెక్టర్లను ఇంచార్జి గా నియమించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల వైద్యశాల నిర్వహణకు అత్యవసరంగా ఆపరేషన్ థియేటర్ కావలసిన పరికరాలు ఏర్పాటు చేస్తామని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలన్నారు. మెడికల్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ నిర్వాహనకు అవసరమగు వసతులు, పరికరాలు, సిబ్బంది తదితర అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్లో పూరించి వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని, తద్వారా అధికారులు మెడికల్ కాలేజీలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరాలను కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ మోహన్ దాస్, ఫ్యాకల్టీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తం

- ఖాతాదారులకు తప్పని తిప్పలు
- ఆన్ లైన్ సేవలు లేవని మూడు గంటలకే మూసివేత



గణపురం, జూన్ 24 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. బ్యాంకు మేనేజర్ తో సహా సిబ్బంది బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూనియన్ బ్యాంకు లో ఖాతా తీసుకున్న ఖాతాదారులకు నగదు జమ, నగదు బదిలీ, నగదును తీసుకునే క్రమంలో ఆన్ లైన్ పనిచేయడం లేదని, విద్యుత్ సరఫరా లేదని, సిగ్నల్ రావడం లేదని యూనియన్ బ్యాంక్ సిబ్బంది అలసత్వం వహిస్తూ ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బ్యాంకులో పనిచేస్తున్న సిబ్బందిని ఖాతా పుస్తకంలో ప్రింట్ అడిగితే ప్రింటర్ పనిచేయడం లేదని కొత్త ప్రింటర్ తీసుకొచ్చామని చెబుతూ కొత్త ప్రింటర్ తీసుకువచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ప్రింటర్ వినియోగదారులకు, ఖాతాదారులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ప్రింట్ కావాలని అడిగితే స్టేట్మెంట్ ఇస్తామని, స్టేట్మెంట్ కూడా రెండు మూడు నెలలకు సంబంధించిన సమాచారం మాత్రమే ఇస్తూ ఖాతాదారులను మహిళా సంఘాలను పట్టించుకోకుండా యూనియన్ బ్యాంక్ సిబ్బంది పని తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. యూనియన్ బ్యాంకు లో ఏసీలు ఆరు వున్నా ఒక్క ఏసి కూడా పని చేయకపోవడం చాలా ఇబ్బంది పడుతున్నారు. పనిచేసే సిబ్బంది ఖాతాదారుల విషయంలో అలసత్వం వహించకుండా ఉండాలని. నగదు జమ చేసే కౌంటర్, నగదు విత్ డ్రా లు చేసే కౌంటర్ వేరువేరుగా లేకుండా ఒకే కౌంటర్ లో లావాదేవీలు జరపడం వల్ల యూనియన్ బ్యాంకు లోని ఖాతాదారులకు చాలా ఇబ్బంది కలుగుతుందని మహిళా సంఘాల విషయంలో వారికి కావలసిన కౌంటర్ ప్రత్యేకంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీ గుర్తింపు కోసం పారిశుధ్య పనులు చేపట్టాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు ప్రతినిధి, జూన్ 24(జనంసాక్షి) : ఎస్ఎస్ జి సర్వేకు సంబంధించిన ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడానికి గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టడమే కాకుండా 100 శాతం మరుగుదొడ్లను ప్రజలు వినియోగించుకునేలా గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి స్వచ్ సర్వేక్షన్ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ జి 2025 గాను వెయ్యి మార్కులకు 540 మార్కులు సాధించడానికి ఎంపీడీవోలు, ఎంఈఓ లు, గ్రామ కార్యదర్శులు ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉండేటట్లు చూసుకోవాలని, ప్రతి గ్రామాన్ని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రజలు సంచరించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను చైతన్యం చేయడానికి గోడలపై వాల్ పెయింట్ వేయించాలని ఆదేశించారు. ఎస్ఎస్ జి 2025 సర్వే పురస్కరించుకొని జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామాన్ని మంచి పరిశుభ్రతను పాటించే విధంగా కృషి చేస్తూ అవార్డు పొందేలా చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజు, డిప్యూటీ సిఈఓ రాజు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 78, 347 మంది రైతుల ఖాతాల్లో రూ.96.63 కోట్లు జమ.

ములుగు బ్యూరో,జూన్24(జనం సాక్షి): రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలోని 78,347 మంది రైతుల ఖాతాల్లో రూ.96 కొట్ల 63 లక్షల రూపాయలు నేరుగా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధులు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.ఈ సాయంతో రైతులు విత్తనాలు,ఎరువులు,ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావడం వల్ల పారదర్శకత సాధ్యమైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు.

## మంత్రి దగ్గరికి ఆశావహుల క్యూ

కాళేశ్వరం, జూన్ 24 (జనం సాక్షి) : భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు స్థానిక మంత్రి శ్రీధర్ బాబు దగ్గరకు క్యూ కడుతున్నారు.సుప్రీంకోర్టు సూచనలతో మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండడంతో పలువురు నాయకులు , కార్యకర్తలు ఇప్పటినుండే తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ప్రజల సమస్యలపై స్పందించని నాయకులు కూడా ఎన్నికలు సమీపిస్తుండడంతో మంత్రి శ్రీధర్బాబు ను, యువ నాయకుడు శీను బాబును కలుస్తూ తాము ఎన్నికల రేసులో ఉన్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మంథని నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచు కోటగా ఉండడంతో నియోజకవర్గంలోని అన్ని మండలాలు , గ్రామాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలనే ఆలోచనలో ఉంది. అయితే పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు టికెట్లు ఇస్తారా లేదా వేరే వారికి టికెట్లు ఇస్తారా వేచి చూడాల్సిందే.



## మహేశ్వర్ రెడ్డికి పుస్తకాన్ని బహూకరించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ

నిర్మల్ రూరల్, జూన్ 24 (జనం సాక్షి) : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ స్వీయ రచన "ప్రజలే కథే నా ఆత్మకథ" పుస్తకాన్ని హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో మంగళవారం బిజే ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి దత్తాత్రేయ బహుకరించారు.ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పుస్తకాన్ని దత్తాత్రేయ బహుకరించారు

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతల హస్తం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జూన్ 24 (జనం సాక్షి) : పేద ప్రజల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ పథకంలో కాంగ్రెస్ నేతల హస్తం ఉందని, దీంతో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. కౌటాల మండలం కనికి గ్రామంలో పర్యటించి, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి సమస్యలు ఉన్నాయని, మహిళలు ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే కాగజ్నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంటూరు కాలనీ, సర్ సిల్క్ కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమకు మొదటి జాబితాలో ఇల్లు మంజురైనప్పటికీ, తీరా తమకు ఇందిరమ్మ పత్రాలు ఇవ్వకుండా వేరే వారిని ఎంపిక చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో పేదలకు కాకుండా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూపించినవారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు మండిపడ్డారు. పేదల ఎంపికలో ఆర్టిఫిషియల్ ఇంటిలియన్స్ ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపినప్పటికీ, అలాంటిదేమీ చేయకుండా కాంగ్రెస్ నాయకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, దీంతో పేద ప్రజలకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇండ్లు దక్కకుండా పోయాయని అన్నారు. పేదలకు అన్యాయం జరిగితే సహించే దీ లేదని, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాజ్ బాబా, కాశిపాక రాజు, మహిళలు పాల్గొన్నారు.

## మొదటి రోజు జోరుగా సాగిన సంత

- ప్రారంబించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ
- సంత అభివృద్ధి కోసం రూ.10 లక్షల హామీ



రేగొండ,జూన్ 24(జనం సాక్షి): మండలంలోని భాగిర్తిపేటలో రైతులచేతుల మీదుగా గ్రామ ప్రజల సౌకర్యార్థం నూతన సంత మంగళవారం ప్రారంభ మయ్యింది. నూతన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ప్రతి రైతు వాణిజ్య పంటలను తగ్గించి ఆహార పంటల వైపు మొగ్గుచూపాలని సూచించారు.గ్రామ ప్రజల ఆరోగ్య రీత్యా తాజా కూరగాయలు అందుబాటులో ఉండేందుకు సంత ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు.సంత అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సంత ప్రతీ మంగళవారం జరుగగా ప్రతీ ఇంటికి సరిపడా కూరగాయలు తక్కువ ధరలకు చేతికి అంది వస్తున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు



ములుగు ప్రతినిధి, జూన్ 24(జనంసాక్షి) : తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్ సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్ జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

(ఐదు జ్యోతిర్లింగ యాత్ర - ఎస్ సి జెడ్ బి జి 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ - ఓంకారేశ్వర్) %-% త్రయంబకేశ్వర్ - భీమశంకర్ - ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముద్ఖెడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలనుకునే వారు వివరాలకు 9701360701, 9281495843, 9281030750, 9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు **www.irctctourism.com** వెబ్సైట్ను సంప్రదించాలని తెలిపారు.

## పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయాలి

- జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎల్హెచ్పీఎస్ ధర్నా



మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 24 (జనం సాక్షి): మహబూబాబాద్ జిల్లాలో మంగళవారం పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బోడ లక్ష్మణ్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ చందూలాల్ నాయక్ లు మాట్లాడుతూ హబూబాబాద్ జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా రావాల్సిన 4.30 కోట్ల రూపాయల పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.హెచ్.పి.ఎస్ మహబూబాబాద్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీనివాస్ నాయక్, ఎల్ ఎస్ ఓ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బోడా చందులాల్, మహబూబాబాద్ టౌన్ ప్రధాన కార్యదర్శి పవన్ నాయక్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం

**సూర్యాపేటలో ప్రారంభమైన ఆదివాసి బునియాది కార్యకర్తల సమ్మేళన్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం లభిస్తుందని, పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సహకారంతో మాజీ ఎంపిపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అధ్యక్షతన జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తుందని, దళితులు, మైనార్టీలు, ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీలోనే రక్షణ లభిస్తుందని అన్నారు. ఆదివాసీల భూములను వారికి అప్పగించే విధంగా కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొని వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని, ఇందిరాగాంధీ గరీబి హటావో నినాదంతో పాటుగా భూసంస్కరణ చట్టం తీసుకువచ్చి లక్షలాది ఎకరాలని పేదలకు పంచారని అన్నారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు దేశాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా నిలబడడటానికి తోడ్పడ్డాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో హయాంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టము, భూసేకరణ నియంత్రణ చట్టం లాంటి చట్టాలను తీసుకు వచ్చి పేదలకు రక్షణ కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేస్తుందని, రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 4400 కిమీ భారత్ జోడో చేపట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుతూ సామాజిక సమైక్యతను దేశ సమగ్రతను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవలాల్ జయంతిని ప్రభుత్వ సెలవుగా గుర్తించిందని, రాష్ట్రంలో నలుగురు ఎస్పీలు, ట్రైకార్ చైర్మన్ తో పాటు కార్యదర్శి, సింగరేణి ఎండిగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పరిరక్షణకు కృషి చేస్తుందని కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ బంజారా బిడ్డలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని, అందుకోసమే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఐదు జిల్లాలలో ఈ శిక్షణ పూర్తయినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. జై బాపు జై భీమ్ జై జగత్ సిద్ధాంతాలే మనకి ఆధారమని, కాంగ్రెస్ పార్టీ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న పార్టీ అని, అహింస మార్గంలో మహాత్మా గాంధీ స్వతంత్ర సాధనకు కృషి చేశారని, రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగ రచనకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీని నియమించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ప్రోగ్రామ్ ఇంచార్జి లింగం నాయక్, బాబు నాయక్, నాగేశ్వర్ నాయక్, శ్రీను, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఖమ్మం సర్కారు ఆసుపత్రిలో దుర్గంధం

- ఇద్దరు మంత్రులు, డిప్యూటీ సీఎం సందర్శిస్తేకానీ అర్థంకాని నిరుపేద రోగుల దుస్థితి
- కొత్త కలెక్టర్ కూడా వాకబు చేయాలని రోగుల వినతి
- గత పది రోజులుగా శానిటేషన్ కార్మికుల సమ్మె ప్రధాన కారణం..?

**ఖమ్మం (జనంసాక్షి) :** నిరుపేద రోగులకు ఆరోగ్య ప్రధాయినిగా ఉండాల్సిన జిల్లా సర్కారు దవాఖాన ప్రస్తుతం అనారోగ్యంతో వచ్చిన వారికి ఆరోగ్యాన్ని కాపాడడంలో మీనమేషాలు లెక్కిస్తుంది. పేషంట్ వెంట వచ్చిన రోగి సహాయకులు కూడా అనారోగ్యానికి గురికావాల్సిన దుస్థితి నెలకొంది.. ఇదేంటి పేషెంట్ ను బాగుచేసే హాస్పిటల్ కి వస్తే పేషంట్ తో పాటు సహాయకులు కూడా పేషెంట్ కావడం ఏంటి..? అని సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారా..? అవును మీ సందేహం నిజమే.. కాంగ్రెస్ ప్రభుత్వం కాంటాక్ట్ పద్ధతులు పనిచేస్తున్న శానిటరీ కార్మికులకు వేతనాలు వేయక పోవడంతో గత పది రోజుల నుంచి వారు సమ్మెలో దిగారు. వారి సమ్మె కాస్త రోగుల ప్రాణాలకు ప్రాణ సంకటంగా మారింది.. 6 గ్యారంటీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పటికీ ప్రాణాలను నిలిపే ప్రభుత్వ ఆసుపత్రి వ్యవస్థ అధ్వానంగా తయారైతే ఏ మంత్రికి చెప్పుకోవాలి..అని, ఖమ్మం జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఒక డిప్యూటీ సీఎం ఉన్నప్పటికీ ఇంతటి అని దుస్థితా... అని ఖమ్మం జిల్లా ప్రజలు వాపోతున్నారు..

మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వం నిరుపేద రోగులకు ఆరోగ్యాన్ని అందించాలని సర్కార్ తీరు పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.. 40 ఏళ్ల రాజకీయ దురంధరుడు అనే పని రాక్షసుడు అనే బిరుదు ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇలాకాలో ఇంతటి దుర్గంధ పరిస్థితి ఉంటే ఏమి పట్టనట్లుగా ఉన్నారేంటి అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఎవరో...ఆరోపించారని...ఏ పత్రికలో... ఏ సామాజిక మాధ్యమాల్లో...ఏ సోషల్ మీడియానో రాసిందని ఆగ్రహాన్ని అక్కసును వెలుబుచ్చే కంటే అది వాస్తవమా కాదా... అని





అవగాహన ఉన్న ప్రజాప్రతినిధి అయితే తక్షణమే వెళ్లి రోగుల దుస్థితి, ఆసుపత్రి పరిస్థితి అక్కడి అధికారుల పనితీరును పర్యవేక్షించి ప్రభుత్వానికి నివేదిక అందింపజేసి అధికారుల పనితీరుపై కొరడాను ఝులిపించి ఆరోగ్య తెలంగాణ లక్ష్యం దిశగా... ఖమ్మంను ఆరోగ్య ఖమ్మంగా ఎందుకు తీర్చిదిద్దడం లేదు అని, ఖమ్మం జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో శానిటేషన్ కార్మికుల సమ్మె గత 10 రోజులనుంచి కొనసాగుతున్న నేపథ్యంలో ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగం రెండవ అంతస్తు, మొదటి అంతస్తు, గ్రౌండ్ ఫ్లోర్లో ఎలుకలు చచ్చిన వాసన, దుర్గంధం వెదజల్లుతోంది.. కార్డియాలజీ విభాగ ఐసీసీ డోర్ తెరిస్తే దుర్గంధం బయటినుంచి వస్తుందని డోర్ తెరవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. రోగులు వైద్యం కోసం వెళ్లి దుర్గంధంతో వ్యాధులను ముదిరేలాగా పరిస్థితి దాపురించిందనీ రోగులు ఆరోపిస్తున్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకం కింద 192 మంది విద్యార్థుల ఎంపిక

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :** లక్కీ డ్రా ద్వారా బెస్ట్ అవైలబుల్ పథకం కింద 192 విద్యార్థులను ఎంపిక చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరెట్ లో షెడ్యూల్డ్ కులముల విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవెలబుల్ పథకం కింద వివిధ పాఠశాలల్లో 1వ తరగతి డేస్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్ లో ప్రవేశాలకు లక్కీ డ్రా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తరగతిలో 94 మంది విద్యార్థులకు, 5వ తరగతిలో 98 మంది విద్యార్థులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానంద రాణి, డిఈఓ అశోక్, రెసిడెన్సియల్ జిల్లా కో ఆర్డినేటర్ సిహెచ్.పద్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేకలు గొర్రెలను దొంగిలిస్తున్న ముఠా అరెస్ట్

**కొండమల్లేపల్లి సర్కిల్ ఇంచార్జ్ సిఐ రాజు**



**కొండమల్లేపల్లి, జూన్ 24 (జనంసాక్షి) :** నాంపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి మండలాలలో మేకలు గొర్రెల మందలను టార్గెట్ గా చేసుకొని తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను గొర్రెల మేకల షెడ్లలలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా నిందితులను మంగళవారం అరెస్టు చేసి రూ.2లక్షల ఇరవై వేల నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు. అరెస్టు చేసిన వారిలో ముగ్గురు నిందితులు, మరొక బాలనేరస్తుడిగా పోలీసులు గుర్తించారు. ఎక్కడైనా మందలుగా మేకలు, గొర్రెలు కనిపిస్తే వాటిపై రెక్కీ నిర్వహించి దొంగతనాలు చేస్తూ వస్తున్నారు. వీళ్లు దొంగతనాలకు పాల్పడే ముందు రైతుల వేశంలో ప్రాంతాలను రిక్కీ నిర్వహించి ఆ తర్వాత అర్ధరాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఇన్చార్జ్ సిఐ రాజు తెలిపారు. అలా దొంగతనాలు చేసిన గొర్రెలను మేకలను మారు బేరానికి అమ్ముతారని తెలిపారు. రాత్రి సమయాలలో చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాళ్లుగా విసిరుతున్నారు. చోరీలకు పాల్పడుతున్నట్లు బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు చాకచక్యంతో దొంగల భరతం పట్టారు. 32 మేకలు, గొర్రెలు దొంగిలించినట్లు విచారణలో తేలింది అన్నారు. ఇంచార్జ్ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం అంగోతు గోపిచంద్, పొడిపతి స్టాలిన్, ఉడుత శివ తోపాటు ఇంకో వ్యక్తి బాల నేరస్తుడిగా పోలీసులు గుర్తించరన్నారు. కొండమల్లేపల్లి, నాంపల్లి, గుర్రంపోడు మండలాల్లో వరుస గొర్రెల, మేకల దొంగతనాలకు పాల్పడిన నలుగురు అంతర్ జిల్లా నిందితులను పోలీసులు పట్టుకొని నాలుగు కేసులలో కలిపి 32 గొర్రెలను, మేకలను నిందితులు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని వీరి వద్ద నుండి 2 లక్షల ఇరవై వేల రూపాయలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు కొండమల్లేపల్లి ఇన్చార్జి సిఐ రాజు తెలిపారు. ఎంతో చాకచక్యంతో కేసును చేదించిన ఎస్ఐ అజ్మీర రమేష్, ఐడి పార్టీ సిబ్బంది హేమునాయక్, విజయ భాస్కర్, నవీన్ రెడ్డి లను ఇంచార్జ్ సిఐ అభినందించి ప్రశంసించారు.

## విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు క్విజ్ పోటీలో పాల్గొనాలి**

**నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటేషన్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :** ప్రతి విద్యార్థి పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో డీఈఓ అశోక్ తో కలిసి నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటేషన్-2025 పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1 నుండి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం అవుతుందని తెలిపారు. వాతావరణంలో మార్పుల నుండి పర్యావరణ రక్షణకు విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులందరూ పోటీల్లో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. హరిత్ -ద వే ఆఫ్ లైఫ్ అనే థీమ్ పై దేశ వ్యాప్తంగా పోటిని పర్యావరణ సంరక్షణ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ క్విజ్ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పోటీలకు కేంద్ర విద్యా పర్యావరణ మంత్రి శాఖల సహాయ సహకారం కూడ ఉంటుందని, ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయని అన్నారు. ఒకటో తరగతి నుండి పరిశోధన విద్యార్థులు వరకు ఐదు విభాగాల్లో పోటీ నిర్వహించబడుతుందని తెలిపారు. ఎకో మిత్రం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో క్విజ్ ప్రశ్నలు ఉంటాయని, ఈ క్విజ్ పోటీకి రిజిస్ట్రేషన్ ఫీజు లేదన్నారు. మొక్కలను నాటుతున్న, సేవ చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. గత సంవత్సరాల్లో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్ఎస్పీసీ పోటీలో ఈ ఏడాది మరింత ఎక్కువ మంది విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. అన్ని విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని, ఈ పోటీల్లో ఈ సారి 5 విభాగాలుగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు, ఆరో తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు, ఎనిమిదవ తరగతి నుంచి 12వ తరగతి వరకు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, ఇతరులు సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చని అన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఈ సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, సెక్టోరల్ అధికారి శ్రావణ్, జనార్దన్,రాంబాబు,అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం రూరల్ జూన్ 24:(జనం సాక్షి) :** మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయినీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇర్రిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**ప్రతి ఒక్కరు భాగస్వామ్యలై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం**

**మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహనా**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల ప్రతినిధి జూన్ 24 (జనంసాక్షి)**

గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యలై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన మాదక ద్రవ్యల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.






## మత్తు పదార్థ రహిత సమాజ ఏర్పాటుకు కృషి

**ఆకాశవాణి ఇంటర్వ్యూలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** మత్తు పదార్థ రహిత సమాజ ఏర్పాటు కోసం బహుముఖ వ్యూహంతో కార్యాచరణను చేపట్టినట్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా వెల్లండించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఆకాశవాణితో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాను అరికట్టడంతోపాటు వాటి వాడకం వల్ల కలిగే దుష్పరిణామల గురించి ప్రజల్లో చైత్యన్యం తీసుకురావడం కోసం చేపడుతున్న కార్యక్రమలను గురించి పంచుకున్నారు. అవగాహన, చైతన్యంతోనే వీటిని రూపుమాపగలుగుతామని పేర్కొన్నారు. మహిళలు, యువకులు, ఇతర ప్రజలు అందరు కూడా జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాగా రూపుదిద్దడం కోసం జిల్లా యంత్రాంగానికి తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు సుమనస్పతిరెడ్డి, ముఖ్యకార్యక్రమాధికారి కె. రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విపణి

# ప్రపంచ మార్కెట్లు పతనమవుతాయి

## ఆర్థిక మాంద్యంపై కియోసాకి వ్యాఖ్యలు



ప్రసిద్ధ పుస్తకం 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత రాబర్ట్ కియోసాకి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ త్వరలో కుప్పకూలుతుందని చెబుతూ.. పెట్టుబడిదారులు ఏం చేయాలో సూచించారు.అధిక రుణ భారం కారణంగా ప్రభుత్వ ఫియట్ కరెన్సీ(కరెన్సీ నోటుకు ప్రభుత్వం ఆపాదించే విలువ)లపై ఆధారపడిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని పేర్కొన్నారు. కాబట్టి బిట్ కాయిన్(బీటీసీ)ను కొనుగోలు చేయాలని చెప్పారు.ముందస్తు హెచ్చరిక:రాబర్ట్ కియో సాకి చాలాకాలంగా ఫియట్ ద్రవ్య వ్యవస్థ, ప్రభుత్వ ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నియంత్రణలేని ద్రవ్య ముద్రణ కారణంగా అమెరికా డాలర్ వంటి కరెన్సీలు విలువను కోల్పోతాయని అభిప్రాయపడుతున్నారు. బంగారం, వెండి, బిట్ కాయిన్ వంటి వాటిలో పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు. అందుకు ఇదే సరైన సమయమని చెబుతున్నారు. ఫియట్ కరెన్సీలు పతనమవుతున్న కొద్దీ వీటి విలువ పెరుగుతుందని కియోసాకి పేర్కొన్నారు. డబ్బును పొదుపు లేదా బాండ్లలో మాత్రమే ఉంచవద్దని కియోసాకి సలహా ఇచ్చారు. ఈ సంప్రదాయ మార్గాలపై ఆధారపడే వారు నష్టాలను చూడాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు.

# ఆశలు ఆవిరి

## కాల్పుల ఒప్పందం ఉల్లంఘన.. చివర్లో సూచీల పతనం

ముంబయి: ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతో ఉదయం భారీ లాభాల్లో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్ సూచీలు.. చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మిస్సైల్స్‌తో దాడులు చేస్తోందంటూ ఇజ్రాయెల్ ఆరోపించడంతో ఆరంభ లాభాలు ఆవిరయ్యాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర పతనమైంది. దీంతో నిఫ్టీ 25,050 దిగువకు చేరింది.అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 82,534.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,896.79) భారీ



లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,018.16 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఓ దశలో 81,900.12 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరికి 158.32 పాయింట్ల లాభంతో 82,055.11 వద్ద ముగిసింది. నిఫ్టీ 72.45 పాయింట్ల లాభంతో 25,044.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ దాదాపు 81 పైసలు బలపడి 85.97గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ట్రెంట్, మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 69.39 డాలర్లు, బంగారం ఔన్సు 3,334 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

# డిక్సన్ టెక్నాలజీస్‌లో వాటా విక్రయం

ఎల్రక్టానిక్స్ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ దిగ్గజం డిక్సన్ టెక్నాలజీస్(ఇండియా) ప్రమోటర్ సునీల్ వాచని కంపెనీలో 2.77 శాతం వాటా విక్రయించారు.ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా షేరుకి రూ. 13,301.47 సగటు ధరలో 16.7 లక్షల షేర్లను అమ్మివేశారు. తద్వారా రూ. 2,221 కోట్లకుపైగా అందుకున్నారు. బీఎస్ఈ బల్క్ డీల్ గణాంకాల ప్రకారం కంపెనీ చైర్‌పర్సన్ సునీల్ వాటా దీంతో డిక్సన్‌లో 5.34 శాతం నుంచి 2.57 శాతానికి క్షీణించింది. మొత్తం ప్రమోటర్ల వాటా 32.27 శాతం నుంచి 29.5 శాతానికి దిగివచ్చింది.మోతీలాల్ ఓస్వాల్ ఎంఎఫ్ రెండు దశలలో 2.39 శాతం వాటాకు సమానమైన 14.45 లక్షల డిక్సన్ షేర్లను కొనుగోలు చేసింది. షేరుకి రూ. 13,308 సగటు ధరలో ఇందుకు రూ. 1,924 కోట్లు వెచ్చించింది. ఈ లావాదేవీ తదుపరి డిక్సన్ టెక్నాలజీస్‌లో మోతీలాల్ ఎంఎఫ్ వాటా 2.24 శాతం నుంచి 4.63 శాతానికి ఎగసింది. ఇతర కొనుగోలుదారుల వివరాలు వెల్లడికాలేదు. గతేడాది చివరి త్రైమాసికం(జనవరి–మార్చి)లో కంపెనీ నికర లాభం రూ. 97 కోట్ల నుంచి రూ. 465 కోట్లకు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.ఇందుకు కన్సాలిడేటెడ్ ఆదాయం రెట్టింపునకుపైగా జంప్‌చేసి రూ. 10,293 కోట్లకు చేరడం సహకరించింది. 2023–24లో రూ. 4,658 కోట్ల ఆదాయం మాత్రమే సాధించింది. పూర్తి ఏడాదికి(2024–25) ఆదాయం రూ. 17,691 కోట్ల నుంచి రూ. 38,860 కోట్లకు బలపడగా.. కన్సాలిడేటెడ్ నికర లాభం రూ. 375 కోట్ల నుంచి రూ. 1,233 కోట్లకు ఎగసింది.

# ఏటా లక్షల జీతం.. అయినా సొంతిటి కల కష్టమే...

సొంతంగా ఇల్లు కలిగి ఉండడం అనేది సామాన్యుడి కల. దేశంలోని కొన్ని నగరాల్లో ఇకపై అది కలగానే ఉంటుందని కొన్ని నివేదికల వివరాల ద్వారా తెలుస్తుంది. భారత వాణిజ్య నగరం ముంబయి వంటి నగరాల్లో అయితే సామాన్యుడు ప్రస్తుత పరిస్థితుల్లో డబ్బు పోగుచేసి ఇల్లు కొనడం దాదాపు అసాధ్యం అనే వాదనలున్నాయి. అందుకు పెరుగుతున్న ఆస్తుల విలువే ప్రధాన కారణమని రిపోర్ట్‌లు తెలుపుతున్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం నెలకు రూ.90 వేలు వేతనం అంటే ఏటా రూ.10.8 లక్షలు ఆదాయం పొందే ఓ వ్యక్తి ఉన్నారనుకుందాం. వార్షికంగా 30.2% రేటుతో రూ.3.2 లక్షలు పొదుపు చేస్తున్నాడనుకుందాం. తాను ఒకవేళ ముంబయిలో స్థిరాస్తి కొనుగోలు చేయాలని భావిస్తుంటే అక్కడి సగటు ఆస్తి వ్యయం మార్చి 2025 లెక్కల నాటికి చదరపు అడుగుకు రూ.29,911గా ఉంది. సాధారణ ఇంటి పరిమాణం 1,184 చదరపు అడుగులు లెక్కిస్తే ఇంటికి మొత్తం వ్యయం రూ.3.54 కోట్లు అవుతుంది. దీని ప్రకారం ఏటా తాను పొదుపు చేస్తున్న డబ్బు ఆధారంగా 109 ఏళ్లకు రూ.3.54 కోట్లు సమకూరుస్తాడు. అంటే ఇప్పుడు ప్లాన్ చేస్తే 109 ఏళ్లు తర్వాత ఇల్లు కొంటాడు. అదికూడా ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకోకపోతేనే! దాదాపు అదే ధర కలిగిన



ఆస్తిని దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కొనుగోలు చేయాలంటే కొంత తక్కువ సమయం పడుతుంది. గుర్‌గావ్‌లో ఇది 64 ఏళ్లుగా ఉంది. బెంగళూరులో 36 ఏళ్లు ఢిల్లీ–35 ఏళ్లుచండీగఢ్‌లో 15 ఏళ్లు పడుతుంది. సంక్షోభానికి కారణమేమిటి? తీవ్రమైన భూ కొరత ఉండడం.అధిక జనసాంద్రత, పట్టణ వలసలు పెరుగుతుండడం.డిమాండ్ తగ్గినప్పటికీ డెవలపర్లు సిండికేట్‌గామారి ఇష్టారీతిన ధరలు పెంచడం.విధానపరమైన ఒత్తిళ్లు ఉన్నప్పటికీ చౌక గృహాల నిర్మాణంపై డెవలపర్లు మొగ్గు చూపకపోవడం. ఫలితంగా సంపన్నులు సైతం ఒకింత ఆలోచించి కొనుగోలు నిర్ణయం తీసుకునేలా రేట్లు పెరగడం.

# వెయిట్‌లాస్ కోసం బ్లాక్‌బస్టర్ ఇంజెక్షన్

అధిక బరువుతో బాధపడుతున్న వారికి ఊరటి నిచ్చే వార్త ఇది. డెన్మార్క్‌కు చెందిన ఔషధ సంస్థ నోవో నార్డిస్క్.. 'వెగోవీ' అనే ఇంజెక్షన్‌ను తీసుకొచ్చింది. దీనికి సంబంధించి నోవో నార్డిస్క్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విక్రాంత్ శ్రోత్రియా మంగళవారం (జూన్ 24) ఈ మెడిసిన్‌ను లాంచ్ చేశారు. ఊబకాయం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి ఈ ఔషధం ఉపయోగపడుతుందని చెబుతోంది. ఈ నెలాఖరులోగా అన్ని ఫార్మా దుకాణాల్లో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది.వీగోవీ అనే ఇంజెక్షన్ నాలుగు వారాల మోతాదు సైకిల్‌లోఉంటుంది. నాలుగు వారాల పాటు వారానికి 0.25




ఎంజీ అతి తక్కువ మోతాదుతో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక నెల పాటు వారానికి 0.5 ఎంజీ మోతాదు క్రమంగా పెరుగుతుంది. నెల పాటు వారానికి 1 ఎంజీ మోతాదు పెరుగుతుంది. ఆ తర్వాత వైద్యుడి సిఫారసు మేరకు మోతాదును మరింత పెంచాలా, లేదా తగ్గించాలా అనే దానిపై నిర్ణయం తీసుకుంటారు. ఇది 0.25 ఎంజీ 0.5 ఎంజీ 1 ఎంజీ 1.75 ఎంజీ ,2.4 ఎంజీ ఐదు మోతాదు రూపాల్లో మార్కెట్లోకి లభిస్తుంది. ఇది ఉపయోగించడానికి సులభమైన పెన్ లాంటి పరికరంగా లభిస్తుంది.ధరలు వివరాలు: నోవో నార్డిస్క్ వీగోవీ 0.25 ఎంజీ 0.5 ఎంజీ 1 ఎంజీ మోతాదు నెలకు రూ. 17,345 ఖర్చవుతుంది. 1.75 అధిక మోతాదు ఇంజెక్షన్ నెలకు రూ. 24,280 ఖర్చవుతుంది. 2.4 ఎంజీ మోతాదు రూ. 26,050 ఖర్చవుతుంది. దీర్ఘకాలిక బరువు నిర్వహణ ,హృదయ సంబంధ వ్యాధులకు వెగోవీ తొలిఏకైక బరువు నిర్వహణ ఔషధం. ఈ ఔషధం 30 కంటే ఎక్కువ బాడీ మాస్ ఇండెక్స్ ఇతర అనారోగ్యాలు లేనివారికి , 27 కంటే తక్కువ ఉన్న, ఇతర అనారోగ్యాలున్నా ఇస్తారు.భారతదేశంలో వెగోవీ కోసం స్థానికంగా తయారీకి ఎటువంటి ప్రణాళికలు లేవని కంపెనీ స్పష్టం చేసింది. నోవో నార్డిస్క్ ఇప్పటికే 2022లో భారతదేశంలో నోటి ద్వారా తీసుకునే సెమాగ్లుటైడ్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.35 | ₹ 5.37 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹ 90,950 (22 క్యారెట్లు) | ₹ 99,220 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,19,000

# ఉగ్రవాదులు ఎలా ప్రవేశించారు?

అహ్మద్ జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్లుగా ఒప్పుకున్నారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత.. ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని ఒక గుడిసెలో ఉన్నట్లుగా తేలింది. ఈ ఉగ్రవాదులకు స్థానికులైన పర్వైజ్, బషీర్ ఆహారం, ఇతర వసతులు కల్పించినట్లుగా తేలింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ చేరవేసినట్లుగా గుర్తించారు. ఇక ముగ్గురు ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని అబోటాబాద్ నుంచి ముజఫరాబాద్ మీదుగా పూంఛ్–రాజౌరికి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దు కారిడార్ ద్వారా భారత్‌లోకి ప్రవేశించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇక నిఘా వర్గాల దర్యాప్తు మేరకు.. ముగ్గురు ఉగ్రవాదులు కూడా అధిక శిక్షణ పొందినవారుగా కనిపెట్టారు. శిక్షణలో అధునాతన పోరాట పటిమలు కలిగిన వారిగా తేల్చారు. అంతేకాకుండా రహస్య కదలికలు, మనుగడ వ్యూహాలు కలిగి ఉన్నట్లుగా తేలింది. పహల్గామ్‌కు ముందు జమ్మూకాశ్మీర్‌లోని స్పిన్నర్ ప్రాంతంలో జరిగిన దాడులతో పాటు పలు దాడుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉగ్రవాదుల కదలికలు గురించి డిజిటల్ పాదముద్రలు, కమ్యూనికేషన్ మార్గాలను దర్యాప్తు సంస్థ విశ్లేషిస్తోంది. ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపయోగించడం వల్ల ట్రాకింగ్ కష్టతరంగా మారింది.

# యుద్ధాల్లో రారాజు.. బీ–2 బాంబర్

ఇరాన్‌లోని అణుకేంద్రాలపై అత్యంత శక్తిమంతమైన బాంబులను జారవిడిచేందుకు అమెరికా సైన్యం బీ–2 స్పిరిట్ బాంబర్‌లను ఉపయోగించిన విషయం తెలిసిందే.కీలక యుద్ధాల సమయంలో అగ్రరాజ్యం రంగంలోకి దించే ఈ యుద్ధవిమానం రూపకల్పనలో భారత్ మూలాలున్న ఓ ఇంజినీర్ కృషి కూడా ఉంది. అయితే, ఈ యుద్ధ విమాన ప్రాజెక్టుకు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని చైనాతోపాటు ఇతర దేశాలకు చేరవేసిన కేసులో ఆయనకు 32 ఏళ్ల జైలుశిక్ష పడింది. భారత్‌కు చెందిన నోషిర్ షెరియార్జీ గోవాడియా 1944లో ముంబయిలో జన్మించారు. చిన్నప్పటి నుంచే చదువుల్లో చురుకుగా ఉన్న ఆయన.. 1960ల్లో అమెరికాకు వలసవెళ్లారు. అక్కడ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1969లో అక్కడి పౌరసత్వం సంపాదించిన ఏడాది తర్వాత నార్త్రాప్ గ్రూమన్ కార్పొరేషన్‌లో డిజైన్ ఇంజినీర్‌గా చేరారు.అదే సమయంలో వియత్నాం, యోమ్ కిప్పూర్ యుద్ధాల్లో అనేక యుద్ధ విమానాలను కోల్పోయిన అమెరికా (%ఖూూ%).. దాడుల సమయంలో శత్రువుల నిఘా వ్యవస్థలకు చిక్కని ఓ విమానం తయారు చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇందుకోసం చేపట్టిన 'బ్లూబెర్రీ మిల్క్‌షేక్' ప్రాజెక్టులో



దాదాపు రెండు దశాబ్దాలు పనిచేసిన ఆయన.. బీ–2 బాంబర్‌కు తుదిరూపు తీసుకొచ్చారు. ఇందులో రాడార్ తరంగాలను సంగ్రహించే వ్యవస్థతోపాటు ఇన్‌ఫ్రారెడ్, విజువల్ సిగ్నేచర్స్ వంటి సాంకేతికతలు అందించడంలో గోవాడియా కీలకపాత్ర పోషించారు. వీటితోపాటు వివిధ విమాన ప్రొపెల్షన్ ప్రాజెక్టుల్లోనూ పనిచేశారు.అనారోగ్యం కారణంగా నార్త్రాప్ గ్రూమన్‌ను వీడిన ఆయన.. సొంతంగా కన్సల్టింగ్ కంపెనీని స్థాపించారు. అత్యంత రహస్య ప్రాజెక్టులపై పనిచేసిన ఆయనకు 1997లో అధికారులు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేశారు. అమెరికా ఎయిర్ ఫోర్స్‌లో అత్యంత శక్తిమంతమైన బీ–2 బాంబర్ రూపకర్తల్లో తాను ఒకడినని తన బంధువుకి రాసిన లేఖలో గోవాడియా ఓసారి పేర్కొన్నారు. అదే సమయంలో 3.5 మిలియన్ డాలర్లతో హవాయిలో ఓ విలాసవంతమైన విల్లా కొనుగోలు చేశారు. నెలకు భారీ స్థాయిలో చెల్లింపులు, సెక్యూరిటీ క్లియరెన్స్ కూడా లేకపోవడంతో నగదు అవసరమైంది. అప్పుడు చైనా అధికారులతో రహస్యంగా మంతనాలు మొదలుపెట్టినట్లు తెలిసింది. 2003–05 మధ్యకాలంలో గోవాడియా పలుమార్లు చైనాకు వెళ్లారనే ఆరోపణలు వచ్చాయి. సుదీర్ఘ లక్ష్యాలను ఛేదించే ఓ బాంబర్ అభివృద్ధికి ప్రయత్నిస్తున్న చైనాకు ఆయన సహకరించినట్లు ఎఫ్‌బీఐ గుర్తించింది.అక్కడి అధికారుల నుంచి 1.1లక్షల డాలర్లు (దాదాపు రూ.91లక్షలు) తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. చైనాతోపాటు జర్మనీ, ఇజ్రాయెల్, స్విట్జర్లాండ్‌లకు చెందిన పలువురికి బాంబర్ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక సమాచారాన్ని విక్రయించినట్లు అధికారులు గుర్తించారు. చివరకు 2005లో అరెస్టయ్యారు. విచారణలో రహస్య సమాచారాన్ని అందించిన విషయాన్ని ఆయన అంగీకరించినట్లు తెలిసింది.

# ఇక.. ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు!




ఆధార్ కార్డులో అప్‌డేట్స్ చేయాలంటే ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా యూఐడీఏఐ చర్యలు చేపడుతుంది. ఆధార్ కార్డులో చిరునామా మార్చాలన్నా, మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయాలన్నా, పేరు, పుట్టిన తేదీ.. వంటివాటిలో మార్పులు చేయాలన్నా ఇకపై ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సర్వీసులు అప్‌డేట్ చేస్తున్నారు. నేరుగా ఆన్‌లైన్‌లోనే నవంబర్ 2025 నుంచి సవరణ సదుపాయాన్ని కల్పించేలా యూఐడీఏఐ చర్యలు చేపడుతుంది. ప్రభుత్వం ప్రకటించిన ఈ విధానం వల్ల భౌతిక పత్రాలపై ఆధారపడడం తగ్గుతుంది. ఆధార్ అప్‌డేట్ కోసం ఆయా కేంద్రాలను సందర్శించే అసౌకర్యాన్ని తొలగిస్తుంది. అప్‌డేషన్ ?ప్రక్రియ ఆన్‌లైన్ సేవల ద్వారా వేగవంతం అవుతుంది. ఈ సర్వీసుల ద్వారా సురక్షితంగా, సులభంగా కొత్త ఆధార్‌ను పొందే వీలుంటుంది. దేశంలోని కొన్ని లక్షల మందికి ఈ సర్వీస్ ఉపయోగకరంగా మారుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.దరఖాస్తు సమయంలో పాన్, పాస్‌పోర్ట్, రేషన్ కార్డు వంటి ఇప్పటికే ప్రభుత్వ డేటాబేస్‌లో ఉన్న వివరాల ద్వారా యూఐడీఏఐ మీ వివరాలను తనిఖీ చేస్తుంది. పత్రాలను పదేపదే అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేకుండా ఇది నియంత్రిస్తుంది. విద్యుత్ బిల్లులు వంటి యుటిలిటీ బిల్లులను కూడా మీ చిరునామాను ధ్రువీకరించడానికి ఉపయోగించవచ్చు. నవీకరణ ప్రక్రియను ఈ చర్యలు గణనీయంగా క్రమబద్ధీకరిస్తాయి. కొత్త మొబైల్ అప్లికేషన్..:క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ ఆధార్‌తో కూడిన కొత్త మొబైల్ అప్లికేషన్‌ను యూఐడీఏఐ త్వరలో విడుదల చేయనుందని చెప్పింది. ఈ అప్‌డేట్‌తో ఇకపై మీ ఆధార్ కార్డు ఫిజికల్ ఫొటోకాపీలను సమర్పించాల్సిన అవసరం లేదు. అందుకు బదులుగా వినియోగదారులు అవసరమైనప్పుడల్లా సురక్షితమైన డిజిటల్ లేదా మాస్క్ ఆధార్‌ను చూపించవచ్చు. మోసాలను అరికట్టడం, నకిలీ ఆధార్ కార్డుల చలామణిని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతుంది.

# రేర్ ఎర్త్ మెటల్స్‌పై ఆంక్షలతో ఉపాధికి దెబ్బ

రేర్ ఎర్త్ మెటల్స్ ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడంతో దేశీయంగా ఈ ప్రభావం ఆటోమొబైల్‌సహా పలు రంగాలపై కనిపించనుంది. ఈ ప్రభావంతో ఆడియో ఎల్రక్టానిక్స్ పరిశ్రమలో 21,000 ఉద్యోగాలు రిస్క్‌లో పడనున్నట్లు ఎల్రక్టానిక్స్ పరిశ్రమల సమాఖ్య ఎల్సినా.. ప్రభుత్వానికి నివేదించింది. ఏప్రిల్‌లో టెర్బియం, డిస్ప్రోజియం తదితర రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఎగుమతిపై చైనా కఠిన ఆంక్షలకు తెరతీసింది.వీటిలో అధిక నాణ్యతగల (హైపెర్ఫార్మెన్స్) ఎన్‌డీఎఫ్ఈబీ(నియోడైమియం–ఐరన్–బోరన్) మ్యాగ్నెట్లు తదితరాలున్నాయి. ఇవి ప్రధానంగా కన్జూమర్ ఎల్రక్టానిక్స్ తయారీలో వినియోగించే కీలక ముడిసరుకులు కావడంతో ఈ ప్రభావం దేశీయంగా కనిపిస్తోంది. వీటి సరఫరాలకు విఘాతం కలగడంతో దేశీయంగా వేగవంత వృద్ధిలో ఉన్న వాచీలు, వినికిడి సంబంధిత(ఇయర్ ఫోన్స్, బడ్స్) ఎల్రక్టానిక్ వస్తువుల తయారీ దెబ్బతింటున్నట్లు ఎల్సినా పేర్కొంది. దీంతో పూర్తిస్థాయిలో తయారైన స్పీకర్ మాడ్యూల్స్‌ను చైనా నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తున్నట్లు తెలియజేసింది.ఎలక్ట్రానిక్ వస్తు తయారీకి విఘాతం కలగడమేకాకుండా దిగుమతులపై అధికంగా ఆధారపడవలసిన పరిస్థితులు తలెత్తుతున్నట్లు వివరించింది. ఫలితంగా స్పీకర్, ఆడియో విడిభాగాల పరిశ్రమపై ఆధారపడిన 5,000–6,000 ప్రత్యక్ష ఉద్యోగాలకుతోడు పరోక్షంగా 15,000మంది ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడనున్నట్లు వెల్లడించింది. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలతోపాటు నోయిడాలో ఉపాధి కల్పన దెబ్బతినే వీలున్నట్లు పేర్కొంది.

# పైప్‌లైన్ కోసం రూ.844 కోట్లు పెట్టుబడి!

పెరుగుతున్న ఇంధన డిమాండ్‌కి తగ్గట్లుగా సరఫరా సామర్థ్యాలను పెంచుకునే దిశగా రూ.844 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు ప్రభుత్వ రంగ గ్యాస్ సంస్థ గెయిల్ ఇండియా వెల్లడించింది.దహేజ్–ఉరన్–దభోల్–పాన్‌వెల్ సహజ వాయువు పైప్‌లైన్‌పై ఈ మొత్తాన్ని ఇన్వెస్ట్ చేయనున్నట్లు వివరించింది. ప్రస్తుతం దీని సామర్థ్యం రోజుకు 19.9 మిలియన్ ఘనపు మీటర్లుగా (ఎంసీఎండీ) ఉండగా వచ్చే మూడేళ్లలో దీన్ని 22.5 ఎంసీఎండీకి పెంచుకోనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు గెయిల్ తెలియజేసింది.మరోవైపు, 1,702 కిలోమీటర్ల ముంబై–నాగ్‌పూర్–ఝర్సుగూడ పైప్‌లైన్ ప్రాజెక్టును పూర్తి చేసే గడువు తేదీని ఈ ఏడాది జూన్ 30 నుంచి సెప్టెంబర్ 30కి పెంచినట్లు వివరించింది. దీనికి అదనంగా రూ. 411.12 కోట్లు అవసరమవుతాయని, ఫలితంగా ప్రాజెక్టు వ్యయం ముందుగా అంచనా వేసిన రూ.7,844.25 కోట్ల కన్నా అధికంగా రూ.8,255.37 కోట్లకు చేరుతుందని గెయిల్ పేర్కొంది. అటు 774 కిలోమీటర్ల శ్రీకాకుళం–అంగుల్ పైప్‌లైన్ ప్రాజెక్టు గడువును కూడా 2025 జూన్ నుంచి డిసెంబర్‌కి సవరించినట్లు వివరించింది. అటవీ శాఖ నుంచి అనుమతులు రావడంలో జాప్యం కారణంగా పైప్‌లైన్ పనుల పురోగతిపై ప్రభావం పడినట్లు పేర్కొంది.



# టెస్లా నూతన ఆవిష్కరణ

## డ్రైవర్ లెస్ రోబోట్యాక్సీ సర్వీస్ ప్రారంభం



ఎలక్ట్రిక్ కార్లు ఉత్పత్తి చేసే ప్రముఖ కంపెనీ టెస్లా టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో తన మొట్టమొదటి ఫుల్ డ్రైవర్ లెస్ రోబోట్యాక్సీ సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపింది.భవిష్యత్తులో రవాణా విభాగంలో కొత్త ట్రెండ్ సృష్టించాలని భావించి కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ పదేళ్ల కిందటే ఈ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టడం గమనార్హం. ఈ ప్రాజెక్ట్ సిబ్బంది ముందుగా నిర్ణయించుకున్న ప్రణాళికలకు అనుగుణంగా ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ (ఎఫ్ఎస్‌డీ) సాఫ్ట్‌వేర్‌తో నడిచే మోడిఫైడ్ మోడల్ వై ఎస్‌యూవీలను తయారు చేశారు.ప్రాథమికంగా కొంతకాలం కస్టమర్లలో నమ్మకం కలిగేంతవరకు ఈ ఎస్‌యూవీల పర్యవేక్షణ కోసం ప్యాసింజర్లతోపాటు టెస్లా ఉద్యోగులు సైతం అందులో ప్రయాణించనున్నారు. ముందుగా దక్షిణ ఆస్టిన్ వీధుల్లో టెస్లా ఈ సేవలు అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం 10 నుంచి 20 వాహనాలను మాత్రమే పైలట్ ప్రాజెక్ట్ కింద సెట్‌అప్ చేశారు. ప్రాథమికంగా దక్షిణ ఆస్టిన్ జియోఫెన్సింగ్ విభాగాన్ని కవర్ చేసే పరిమిత సర్వీసులను కంపెనీ అందిస్తుంది. క్రమంగా ప్యాసింజర్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సర్వీసులను విస్తరిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ డ్రైవర్‌లెస్ కారు రైడ్‌లు ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటాయని టెస్లా పేర్కొంది. అయితే ప్రతికూల వాతావరణంలో మాత్రం నిలిపేస్తామని ముందే స్పష్టతనిచ్చింది.

రైడ్ ధర 4.20 డాలర్లుప్రతి రోబోటాక్సీ రైడ్ ఖరీదు 4.20 డాలర్లుగా నిర్ణయించారు. ప్రస్తుతానికి ప్యాసింజర్లను ఆకర్షించేందుకు ఈ ధర నిర్ణయించినప్పటికీ కస్టమర్ల నుంచి నెలకొనే డిమాండ్, రెగ్యులేటరీ నిబంధనలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తులో మార్పులు చేసే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే స్థానికంగా సెల్ఫ్ డ్రైవింగ్ ట్యాక్సీ సర్వీసులు అందిస్తున్న వేమో, జూక్స్ వంటి ప్రత్యర్థి కంపెనీలు వాటి కార్లలో ఉపయోగించినట్లు లైడార్ లేదా రాడార్ వ్యవస్థలను టెస్లా వినియోగించలేదని స్పష్టం చేసింది.

# యుద్ధంపై అనుమానాలు.. బంగారం ధరల్లో క్షీణత

ఇటీవల కాలంలో స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన బంగారం ధర సోమవారంతో పోలిస్తే మంగళవారం వినియోగదారులకు ఊరట కల్పించింది.ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో అమెరికా ఎంట్రీ ఇచ్చి ఇరాన్ అణు స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరాన్ యూఎస్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో ముందుకు వెళుతుందా? అనే అనుమానంతో బంగారం ధరలు క్షీణించాయని కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. మార్కెట్లు పెరుగుతున్న తరుణంలో బంగారంలోని పెట్టుబడులను ఈక్విటీల్లోకి మళ్లిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. వివిధ ప్రాంతాల్లో ఈ రోజు గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.



# 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు..




- రైతుకు భరోసా ఇచ్చిన ప్రభుత్వం
- ఖరీఫ్ పెట్టుబడికి ఢోకాలేదు
- రైతన్నల ముఖాల్లో ఆనందం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- భూపాలపల్లిలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా అందించి కాంగ్రెస్ ప్రభుత్వం సంచలనం సృష్టించిందని, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పెట్టుబడికి డోకా లేకుండా చేసిందని, రైతు భరోసా డబ్బులతో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ మంగళ వారం పట్టణ కాంగ్రెస్, రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ నేతలు, రైతుల చేతుల మీదుగా పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తుందన్నారు. ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని అన్నారు. రాష్ట్రంలో కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడ కుండా పెట్టుబడి సాయం అందించారని, ఇలాంటి సాహసోపేత నిర్ణయాల తో అటు అభివృద్ధిలో ఇటు సంక్షేమంలో ముందుకు దూసుకుపోతున్న సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరుగుతుందని, కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, ముంజాల రవీందర్, దాట్ల శ్రీను, తోట రంజిత్, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సెంటట్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే ధర్నా

### సెంట్ అండ్ స్కూల్‌ను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు

**కాప్రా ,జూన్ 24 (జనం సాక్షి) :** కాప్రా సర్కిల్ కుషాయిగూడలో ఏర్పాటు చేసిన నకిలీ సెంట్ అన్స్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. పారిశ్రామిక ప్రాంతంలో సెంట్ అనెస్‌ను, సెంట్ ఆన్స్‌గా బోర్డు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ మంగళవారం వివిధ సంఘాలు మహా ధర్నా నిర్వహించారు. వివిధ విద్యార్థి సంఘాలతో పాటు స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూలు గుర్తింపును రద్దు చేయాలని, డీఈఓ ఎంఈఓ లను సస్పెండ్ చేయాలని పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి భాపిరెడ్డి స్కూను సీజ్ చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు.

### బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా వేణుగోపాల్ రంగారెడ్డి జిల్లా మెప్మా పీడీగా వెంకటనారాయణ

**బోధన్,(జనంసాక్షి) :** బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ మంగళవారం బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా బోధన్ మున్సిపల్ కమిషనర్ రంగారెడ్డి జిల్లా మెప్మా పీడీగా బదిలీ అయినారు. కాగా బోధన్ పట్టణంకు సెక్రెటేరియట్‌లో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్‌ను బోధన్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు.

### ఈనెల 26వ తేదీ నాటికి పీవీ విజ్ఞాన కేంద్రం

# పనులను పూర్తి చేయాలి

### వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**భీమదేవరపల్లి, జూన్ 24 (జనం సాక్షి) :** పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తూ ఈనెల 26వ తేదీ సాయంత్రం నాటికి పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పీవీ విజ్ఞాన కేంద్రంలో తుది దశకు చేరుకున్న మ్యూజియం, అంపి థియేటర్, ఆర్ట్ గ్యాలరీ, ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను పర్యాటక, డిఆర్డిఏ, ఇతర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రాంగణంలో మొక్కలను నాటాలని, గ్రీనరీని సిద్ధం చేయాలన్నారు. అనంతరం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానమిచ్చారు. జిల్లాలో సరిపోను ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎరువులకు ఎలాంటి కొరత, ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. జిల్లా లో 17వేల మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా సాగుతున్నందున లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇంటి నిర్మాణ సామగ్రికి కావలసిన ఇసుక, కంకర, తదితర వనరులకు నిర్ణయించిన ధర ప్రకారం సరఫరా చేయాలని ఇప్పటికే సమావేశం నిర్వహించి తెలియజేసినట్లు పేర్కొన్నారు. తహసిల్దార్ ల ద్వారా లబ్ధిదారులకు ఇసుక కూపన్లను అందిస్తున్నామని, ఇసుక తీసుకునే లబ్ధిదారులు నలుగురైదుగురు ఒకేసారి తెచ్చుకున్నట్లయితే తక్కువ ఖర్చులో వస్తుందన్నారు. విజ్ఞాన కేంద్రం ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పర్యాటక శాఖ అధికారులు ధనరాజ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రాధాన్యత రంగాలల్లో రుణాల పంపిణీ మరింత పెంచాలి
- బ్యాంకర్లతో డీసీసీ డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, జూన్ 24(జనంసాక్షి):** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించా రు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్వయం ఉపాధి పథకాల అమలు, రుణాల మంజూరు, గత త్రైమాసికంలో (మార్చి 2015 చివరి వరకు) సాధించిన ప్రగతిపై బ్యాంకులు, ప్రభుత్వ శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ ద్వారా 2025-26సం. రానికి సంబంధించి వరంగల్ జిల్లా అన్యువల్ క్రెడిట్ ప్లాన్ కింద రూ.9274.25 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంపొందించేం దుకు కృషిచేస్తున్నదని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకా ల ఏర్పాటులో సంబంధిత శాఖలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నా రు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు తగ్గకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో జిల్లా యంత్రాంగం ద్వారా స్ఫూర్తి కార్యక్రమం 5వ తరగతి నుండి డిగ్రీ చదివే విద్యార్థులకు ప్రతి వారం నిర్వహిస్తున్నామని, అందులో బ్యాంకర్లు భాగస్వాములై విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలన్నారు. పీఎం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ క్రింద ఎస్టీ ప్రాంతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు అవగా హన, నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. అనంతరం కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలకు గాను రూ. 1802.08 కోట్ల రూపాయలు రైతుల కు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు రూ.1702 కోట్ల రూపాయలు అందించినట్లు వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.3653 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 1486 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 5347 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 868 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. 28354 పరిశ్రమ యూనిట్లకు 288 కోట్లు ముద్ర రుణాలు అందించినట్లు తెలిపారు. 532 విద్యార్థులకు రూ .47 కోట్ల విద్యా రుణాలు అందించినట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాల పథకం (ఏఐ ఎఫ్) క్రింద 90 యూనిట్లకు గాను రూ. 126 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పీఎం ఈజీపి, పీఎం ఎఫ్ ఎం ఈ, స్టాండ్ అప్ ఇండియా, నిర్దేశిత లక్ష్యాలను సాధించినట్లు కలెక్టర్ అన్నారు. సామాజిక భద్రత పథకంలో భాగంగా పి ఎం జీవన్ జ్యోతి పథకంలో నామినికి రూ 2 లక్షల యూబీ ఐ వరంగల్ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు ఆర్ హెచ్ కమలాకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి, బ్యాంకర్ రవి , వ్యవసాయ అధికారి అనురాధ , పశు సంవర్ధక శాఖ బాలకృష్ణ , జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల పేరుతో కొత్త సైబర్ నేరాలు

### సైబర్ నేరాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏసీపి కేపీవి రాజు



**యాచారం, జూన్ 24 (జనం సాక్షి):** రైతు భరోసా నిధులు వచ్చాయని సైబర్ నేరగాళ్లు రైతులను మోసం చేస్తారని అలాంటి వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏసీపి కేపీవి రాజు రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులకు సైబర్ నేరాల పట్ల ఏ విధంగా అవగాహన, అప్రమత్తతను కలిగి ఉండాలో మంగళవారం రైతులకు వివరించారు. రైతు భరోసా నిధులు వచ్చాయని ఫోన్ కాల్స్ చేస్తారని కాల్ చేసి రైతులకు లింకుల ద్వారా ఇంకా మీకు రెండు ఎకరాల వరకు డబ్బులు పడతాయని మీకు అదనంగా డబ్బులు వచ్చాయని పోటీకి చెప్పమంటూ మోసం చేసి నమ్మబల్కుతారని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటివారు ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే వ్యవసాయ అధికారుల్ని సంప్రదించి నిజాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. మెసేజ్ పంపామని మెసేజ్ ల మీద నొక్కాలని చెబుతారని మెసేజ్లను ఎవరు నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వం ద్వారా ఏదేని సంక్షేమ పథకాలు అమలవుతున్న క్రమంలో రాష్ట్రానికి చెందిన ప్రజలతో చత్తీస్గడ్ బీహార్ ఇతర రాష్ట్రాలకు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండడం మంచిదని సూచించారు.

# రూ.1.14 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- 9 రోజుల్లో 9000 వేల కోట్ల రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**జూలపల్లి జూన్ 24(జనం సాక్షి) :** జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి మరియు వడ్కాపూర్ గ్రామా ల్లో మంగళవారం రూ.1.14 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి తదుపరి ఆయా గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అంద జేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులచింతకుంట విజయరమణ రావు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలల్లో పెట్టుబడి సాయం జమ చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వ్యవసాయ అధికారులతో కలిసి వడ్కాపూర్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ అన్నారు. గత తొమ్మిది రోజుల నుండి రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్,గండు సంజీవ్, పుల్లరి వేణుగోపాల్ రావు, జూలపల్లి మాజీ సర్పంచ్ ధారబోయిన నరసింహ యాదవ్, లోక జలపతి రెడ్డి, కొమ్మ పోచాలు, బొజ్జ శ్రీనివాస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 24 (జనం సాక్షి):** మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా వైద్యం అందించాలని సూచించారు. హాస్పిటల్‌లోని మెడికల్ ఫీవర్ క్యాజువాలిటీ ఐసీయూ మెడికల్ కేర్, పిరియాడిటిక్, జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్ తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ధ్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్ హోమ్ కేర్ తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచు కుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకొని పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

# యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి
- తాత్కాలిక ఆనందానికి లక్ష్యం చేజార్చుకోవద్దు : ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి




**వేములవాడ, జూన్ 24 (జనంసాక్షి)** తాత్కాలిక ఆనందానికి అలవాటు పడి లక్ష్యం చేజార్చుకోవద్దనీ వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. మంగళవారం వేములవాడ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల లో జిల్లా సంక్షేమ శాఖ, నషా ముక్తా భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఏ ఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, ఉద్యోగం రావడం లేదని, మనసుకు బాధ కలిగిందని, చెడు స్నేహితుల వల్ల ఒక్కసారే ప్రయత్నించు అనే సలహాతో డ్రగ్స్ అలవాటు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో వ్యాధి నయం అవుతుందని డ్రగ్స్ విక్రేయదారులు ఉచితంగా డ్రగ్స్ ఇచ్చి అలవాటు చూపిస్తారని, తద్వారా సులభంగా డబ్బు సంపాదించవచ్చని వ్యాపారం చూపిస్తారని తెలిపారు. ఇలాంటి మాటలకి లొంగిపోకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగంలో స్థిరపడి కుటుంబానికి దేశానికి మంచి తీసుకురావాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కావోద్దంటే అధిక సమయం పుస్తకాలు చదవాలన్నారు. గొప్ప లక్ష్యంతో చదివితే ఉన్నతస్థాయి అధికారులు అవుతారని చెప్పారు. హాస్టల్ లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని, మంచి అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ఇంటికి వెళ్లినప్పుడు చెడు వ్యసనాలకు అలవాటు కావొద్దని తెలిపారు. అనంతరం రెండు పాఠశాలలోనీ మైదానంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎండబ్ల్యుఓ భారతి , ఎస్సీ కార్పొరేషన్ అధికారిని స్వప్న, జిల్లా ఉమెన్ ఎంపొవర్మెంట్ అధికారిని రోజా, ఐసిపిఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ రాజయ్య, కుమార స్వామి, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ జనార్దన్, సైలెంట్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### మహిళా అభ్యర్థులు సంబంధిత మండలాల్లో దరఖాస్తు చేసుకోవాలి : డీఈఓ వినోద్ కుమార్

**వేములవాడ (జనంసాక్షి):** జిల్లాలోని పలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బోధనేతర పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న ట్లు డీఈఓ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి. బోయిన్పల్లి కేజీబీవీలో హెడ్‌కుక్ (1), చందుర్తి కేజీబీవీలో నైట్ వాచ్ ఉమెన్(1), ముస్తాబాద్ కేజీబీవీలో అటెండర్ (1), రుద్రంగి. కేజీబీవీలో అసిస్టెంట్ కుక్(1), వేములవాడ రూరల్ కేజీబీవీ మర్రిపల్లిలో అసిస్టెంట్ కుక్(1), ఎల్లారెడ్డిపేట కేజీబీవీ అల్మాస్పూర్‌లో అసిస్టెంట్ కుక్ (1), బోయిన్పల్లి టీజీఎంఎస్ బాలికల హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ (2), ఇల్లంతకుంట టీజీఎంఎస్ బాలికల హాస్టల్‌లో వాచ్ ఉమెన్(1), కోనరావుపేట టీజీఎంఎస్ బాలికల హాస్టల్‌లో అసిస్టెంట్ కుక్ (1) ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు తమ తమ మండల కేంద్రాల్లోని విద్యా వనరుల కేంద్రాల్లో ఈ నెల 25 వ తేదీ నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ సూచించారు.



## జేక్ ఫ్రేసర్ మెక్‌గుర్క్ సిక్సర్ల సునామీ

ఐపీఎల్‌లో అట్టర్ ఫ్లాప్ పెర్ఫార్మన్స్.. వెర్రిపప్పగా మారి ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బయటకు వచ్చాడు. అయితే ఇప్పుడు సీన్ మారింది. వేరే విదేశీ లీగ్‌లో రచ్చలేపుతున్నాడు. సిక్సర్ల సునామీ సృష్టించి.. బౌలర్లను బెంబేలెత్తిస్తున్నాడు. మరి ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరంటే.? అతడెవరో కాదు.. జేక్ ఫ్రేసర్ మెక్‌గుర్క్.ఢిల్లీ క్యాపిటల్స్ సుమారు రూ. 9 కోట్లు ఖర్చుపెట్టి మెక్‌గుర్క్‌ను అట్టిపెట్టుకుంది. ఓపెనర్‌గా తమ జట్టుకు పరుగుల వరద పరిస్తాడని ఊహించింది. కానీ ఆ ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. పేలవ ప్రదర్శన కనబరిచి జట్టు నుంచి బయటకొచ్చాడు. ఇక ఇప్పుడు అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మెక్‌గుర్క్.. మిడిలార్డర్‌లో పరుగులు రాబట్టుతున్నాడు. మొన్న ఎంఐ న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ షార్ట్(91)కు సహకారం అందించిన మెక్‌గుర్క్ (64) మెరుపు అర్ధసెంచరీ రాబట్టాడు. మొత్తంగా 64 పరుగులు చేసిన మెక్‌గుర్క్.. ఈ ఇన్నింగ్స్‌లో 1 ఫోర్, 7 సిక్సర్లు బాదాడు. ఒక్క ఈ మ్యాచ్‌లో మాత్రమే కాదు.. మొత్తంగా ఐదు మ్యాచ్‌లు ఆడిన మెక్‌గుర్క్.. 194.06 స్ట్రైక్‌రేటుతో 6 ఫోర్లు, 20 సిక్సర్లతో 196 పరుగులు చేశాడు. టీ20ల్లో తన సత్తాను మరోసారి చాటుకున్నాడు.



# రాణించిన ఇంగ్లాండ్

### 371 పరుగుల లక్ష్యాన్ని 5 వికెట్లు కోల్పోయి ఛేదించిన ఇంగ్లాండ్

లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్‌పై అద్భుత విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 371 పరుగుల సవాలు లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కేఎల్ రాహుల్ (137) మరియు రిషభ్ పంత్ (118) సెంచరీలతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేసి, ఇంగ్లాండ్ ముందు 371 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే, ఇంగ్లాండ్ బ్యాటర్లు దూకుడుగా ఆడుతూ, చివరి రోజు 90 ఓవర్లలో 350 పరుగులను ఛేదించి, 5 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయం సాధించారు. ఈ విజయంతో 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ 1–0 ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ బ్యాటింగ్‌లో ఒల్లీ పోప్ (తొలి ఇన్నింగ్స్‌లో 106), హ్యారీ బ్రూక్ (99), బెన్ డకెట్ (62) రాణించగా, భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు, ప్రసిధ్ కృష్ణ 3 వికెట్లు తీసినప్పటికీ, ఇంగ్లాండ్‌ను ఆపలేకపోయారు.

ఇలా ఒకే టెస్టు మ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్లు శతకాలు చేయడం భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి. కాగా, లీడ్స్‌లో జరుగుతున్న టెస్ట్ గిల్‌కు కెప్టెన్?గా తొలి మ్యాచ్. ఈ మ్యాచ్ గిల్‌కి కెప్టెన్‌గా కలిసి వచ్చి తొలి ఇన్నింగ్స్‌లోనే శతకం కొట్టాడు. అంతేకాకుండా ఐదుగురు సెంచరీలు కొట్టడం ద్వారా తన నాయకత్వంలో జట్టు చరిత్రను సృష్టించింది.మరోవైపు రిషభ్ పంత్ కూడా ఈ మ్యాచ్‌లో మరో అరుదైన రికార్డు సాధించాడు. టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకం బాదిన రెండో వికెట్ కీపర్?గా గుర్తింపు పొందాడు. అంతేకాకుండా, విదేశాల్లో ఈ ఘనత సాధించిన తొలి వికెట్ కీపర్ కూడా పంతే కావడం విశేషం. లీడ్స్‌లో భారత జట్టు ఇంగ్లాండ్‌కు 371 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ వికెట్ కోల్పోకుండా 21 పరుగులు దక్కించుకుంది. ఈ మ్యాచ్ గెలవాలంటే ఇంగ్లాండ్ 350 పరుగులు చేయాల్సి ఉంది. అయితే ఇంగ్లీష్ టీమ్ ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులువు కాదని గత గణాంకాలు చెబుతున్నాయి. గత 77 ఏళ్లలో లీడ్స్‌లో 371 పరుగుల లక్ష్యాన్ని చేధించిన టీమ్ ఏదీ లేదు. ఒకవేళ ఇంగ్లాండ్ జట్టు గెలిస్తే మాత్రం 77 ఏళ్ల చరిత్రను తిరిగి రాసినట్లే అవుతుంది.

## టీమిండియా అరుదైన ఘనత

ఇంగ్లాండ్‌లో లీడ్స్ వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్?లో భారత జట్టు కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సోమవారం నాలుగో రోజు ఆటలో టీమిండియా అరుదైన ఘనతను సాధించింది. 93 ఏళ్ల భారత టెస్టు చరిత్రలో గిల్ నాయకత్వంలోని జట్టు కొత్త మైలు రాయిని అధిగమించింది. భారత జట్టు 1932లో టెస్టు క్రికెట్ ఆడటం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 93 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో టీమిండియా మొత్తం 591 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. కానీ, ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు భారత బ్యాటర్లు శతకాలు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఇప్పుడు, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆ చరిత్ర తిరగరాశారు. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌పై జరుగుతున్న తొలి టెస్టులో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో ఆ ఘనతను సాధించారు. తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ (101), శుభ్‌మన్ గిల్ (147), రిషభ్ పంత్ (134) సెంచరీలు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ (137), పంత్ మళ్లీ 118 పరుగులు బాదేశారు.

## బుమ్రా కంటే షమీనే బెస్ట్ బౌలర్

టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగతా బౌలర్లంతా విఫలమైన ఫ్లాట్ వికెట్‌పై వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా టీమిండియా కోహినూర్ అని ఒకరంటే.. వరల్డ్ బెస్ట్ పేసరని మరొకరు ప్రశంసించారు. భారత దిగ్గజ పేసర్ కపిల్ దేవ్ కంటే కూడా బుమ్రా అత్యుత్తమ పేసర్ అని కొనియాడారు. కానీ టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు.బుమ్రాలో ప్రత్యేకమైన బౌలింగ్ నైపుణ్యం ఉన్నప్పటికీ.. సీమ్ పొజిషన్ విషయంలో మహమ్మద్ షమీనే అత్యుత్తమమని చెప్పాడు. షమీ సీమ్ పొజిషన్‌కు బుమ్రా దగ్గరకు కూడా రాలేదని తెలిపాడు. కానీ షమీ లేజీ బౌలరని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోలేక జట్టుకు దూరమయ్యాడని అభిప్రాయపడ్డాడు. మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 229 వికెట్లు పడగొట్టాడు. సీమ్ పొజిషన్‌తో పాటు రివర్స్ స్వింగ్‌ను షమీ అద్భుతంగా రాబడుతాడని చెప్పాడు.

## రింకూ సింగ్ వివాహం వాయిదా!



భారత క్రికెటర్ రింకు సింగ్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌ల పెళ్లి వాయిదా పడింది. మొదట వీరిద్దరూ నవంబర్‌లో పెళ్లి చేసుకోవాలని భావించారు. ఇటివల ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. ఒక మీడియా నివేదిక ప్రకారం, నవంబర్ నెలలో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లి తేదీని మార్చుతున్నారు. ఈ నెలలో లక్నోలో రింకు, ప్రియాల నిశ్చితార్థం జరిగింది, ఇక్కడ వారి రిసెప్షన్‌లో చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాజ్యసభ ఎంపీగా ఉన్న జయా బచ్చన్ కూడా ఉన్నారు. ఇప్పుడు అమర్ ఉజాలాలో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం, నవంబర్‌లో రింకు సింగ్ బిజీ షెడ్యూల్ కారణంగా పెళ్లిని వాయిదా వేశారు. అమర్ ఉజాలా ప్రకారం, రింకు సింగ్– ప్రియా సరోజ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడు పెళ్లి ఫిబ్రవరి 2026లో జరుగుతుందని, పెళ్లి కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మొదట అనుకున్న ప్రకారం నవంబర్ 19న వివాహ వేడుకల కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను కుటుంబం బుక్ చేసిందని పేర్కొంది. అయితే, రింకు నవంబర్ నెలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కనుక రెండు కుటుంబాలు పెళ్లి తేదీని మార్చవలసి వచ్చింది. తాజ్ హోటల్‌ను ఇప్పుడు ఫిబ్రవరి కోసం మళ్లీ బుక్ చేశారని, అయితే తేదీ ఇంకా వెల్లడి కాలేదని కూడా తెలిసింది. జూన్ 8న రింకు సింగ్, ప్రియా సింగ్‌ల నిశ్చితా ర్థం ఘనంగా జరిగింది.

నిశ్చితార్థం తర్వాత, రింకు ఇన్‌స్టాగ్రామ్‌లో పో స్ట్ షేర్ చేస్తూ, తాను చాలా కాలంగా ఈ క్షణం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పాడు. రింకు కొంతకాలం క్రితం 2025లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. మరోవైపు, ప్రియా సరోజ్ ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ సీటు నుండి మచిలీషహర్ నుండి ఎంపీగా ఉన్నారు. ప్రియా తండ్రి తుఫానీ సరోజ్ కూడా సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులలో ఒకరు.

## వాటే బాల్.. ప్రసిద్ధ్

లీడ్స్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడుతున్న ఇంగ్లండ్ జోరుకు బ్రేకులు వేశాడు ప్రసిద్ధ్ కృష్ణ. మంచి పేస్, లైన్ అండ్ లెంగ్త్‌లో బంతులు వేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను పెవిలియన్‌కు పంపించాడు. చెలరేగి ఆడుతున్న ఓపెనర్ జాక్ క్రాలే (65)తో పాటు ప్రమాదకర బ్యాటర్ ఓలీ పోప్ (8)ను ఔట్ చేశాడు ప్రసిద్ధ్. 8 బంతుల వ్యవధిలో ఇద్దరికీ డ్రెస్సింగ్ రూమ్‌కు దారి చూపించాడు. పోప్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేసిన తీరు మ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. బ్యాక్ ఆఫ్ ది లెంగ్త్‌లో పడిన బంతి అనూహ్యంగా లోపలకు దూసుకొచ్చింది. బాల్ అంత స్వింగ్ అవుతుందని ఊహించని పోప్.. దాన్ని డిఫెండ్ చేసేందుకు ప్రయత్నించాడు. కానీ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి వెళ్లి వికెట్లను గిరాటేసింది. దీంతో నిరాశతో క్రీజును వీడాడు పోప్. పెద్దగా పేస్ లేకున్నా తెలివిగా బంతిని స్వింగ్ చేస్తూ పోప్‌ను బుట్టలో వేసుకున్నాడు ప్రసిద్ధ్ కృష్ణ. దీంతో అలా ఎలా ఔట్ అయ్యానా అంటూ బిత్తరపోయాడు ఇంగ్లండ్ స్టార్. షాక్‌కు గురైన అతడు కొద్దిసేపు అలాగే క్రీజులో ఉండిపోయాడు. ఆ తర్వాత వికెట్ల వైపు చూస్తూ పెవిలియన్ దిశగా నడక సాగించాడు. ఈ వీడియో చూసిన నెటిజన్స్.. వాటే బాల్, ప్రసిద్ధ్ దెబ్బకు పోప్ పిచ్చోడైపోయాడని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, టీ సమయానికి ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 269 పరుగులతో ఉంది. జో రూట్ (14 నాటౌట్)తో పాటు బెన్ స్టోక్స్ (13 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఆ జట్టు విజయానికి ఇంకా 37.3 ఓవర్లలో 102 పరుగులు కావాలి. అదే భారత్ నెగ్గాలంటే ఇంకో 6 వికెట్లు తీయాలి. స్టోక్స్–రూట్‌ను ఔట్ చేస్తే మ్యాచ్ టీమిండియా వైపు మొగ్గుతుంది. మరి.. మన బౌలర్లు ఏం చేస్తారో చూడాలి.

# సెంచరీతో చెలరేగిన తిలక్ వర్మ



టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ సెంచరీ తో చెలరేగాడు. హాంప్‌షైర్ తరఫున కౌంటీ క్రికెట్‌లోకి అరంగే ట్రం చేసిన తిలక్ వర్మ.. ఎస్సెక్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శతకాన్ని అందుకున్నాడు. 239 బంతుల్లో మూడెంకల స్కోర్ అందుకొని కెరీర్‌లో ఆరో ఫస్ట్ క్లాస్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. సెంచరీ పూర్తయిన వెంటనే సిమన్ హార్మర్ బౌలింగ్‌లో సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ డీన్ ఎల్గర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ దూకుడుగా కాకుండా అసలు సిసలు టెస్ట్ బ్యాటింగ్ చేశాడు. చాలా ఓపికగా ఆడాడు. క్రీజులోకి వచ్చి రావడంతోనే హ్యాట్రిక్ బాల్ ఫేజ్ చేసిన తిలక్ వర్మ.. కండిషన్స్ గౌరవిస్తూ ఆచితూచి ఆడాడు. మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించిన తిలక్ వర్మ.. నాలుగో వికెట్‌కు 68, ఐదో వికెట్‌కు 133 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. తిలక్ సూపర్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో హాంప్‌షైర్ భారీ స్కోర్ స్కోర్ దిశగా సాగుతోంది. ఇప్పటికే 393 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్సెక్స్ 296 పరుగులు చేసింది. భారత్ తరఫున ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడిన తిలక్ వర్మ.. టెస్ట్ ఫార్మాట్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. భారత్ తరఫున 4 వన్డేలతో పాటు 25 టీ20లు ఆడిన తిలక్.. ఇప్పటి వరకు 18 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. టెస్ట్ క్రికెట్ తన ఫేవరెట్ ఫార్మాట్ అని తిలక్ వర్మ తెలిపాడు. సెంచరీ అనంతరం హాంప్‌షైర్ క్రికెట్ యూట్యూబ్ ఛానెల్‌తో మాట్లాడాడు. టెస్ట్ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపాడు. 'టీ20ల్లో మూడో ర్యాంక్ సాధించడంతో అందరూ నేను టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అనుకుంటున్నారు. కానీ నేను మంచి టెస్ట్ బ్యాటర్‌ని. ఈ విషయాన్ని చాలా రోజులుగా చెబుతున్నా. శరీరానికి దగ్గరగా ఆడటం నాకు చాలా ఇష్టం. ఇలా ఆడటం సవాల్‌గా ఉంటుంది.'అని తిలక్ వర్మ తెలిపాడు. హాంప్‌షైర్ తరఫున అతను నాలుగు మ్యాచ్‌లు ఆడనున్నాడు.



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వ్యాసాల సంకలనం విధ్వంసం నుంచి వికాసం వైపు పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తదితరులు

## షమి, కృష్ణతో విధ్వంసమే..

### శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు

ఐదో రోజు ఆటలో బుమ్రా బౌలింగ్‌లో బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను రిషభ్ పంత్ నేలపాలు చేశాడు. జాక్ క్రాలీ ఇచ్చిన కష్టతరమైన రిటర్న్ క్యాచ్‌ను బుమ్రా అందుకోలేక పోయాడు. అయితే ఐదో రోజు ఆట ఆరంభంలో తమ బౌలింగ్ స్పెల్‌ను ఉద్దేశించి శుభ్‌మన్ గిల్ అన్న మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఈ మాటలు నెట్టింట వైరల్‌గా మారాయి.' ఓవైపు మహమ్మద్.. మరోవైపు కృష్ణ.. ఇద్దరు కలిసి విధ్వంసం సృష్టిస్తారు' అని గిల్ హిందీలో అన్నాడు. ఆ సమయంలో ప్రసిధ్ కృష్ణ, సిరాజ్‌లు బౌలింగ్ చేస్తున్నారు. వారి స్పెల్‌ను ఉద్దేశించి గిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. కానీ గిల్ అన్నట్లుగా ఈ ఇద్దరూ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు.

# ఎల్లారెడ్డి ఏర్పాటు.. 40 ఏళ్ల ఆకాంక్ష

- ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం
- 10 ఏళ్లలో ఎంతమందికి డబల్ బెడ్ రూమ్లు ఇచ్చారు



**నాగిరెడ్డిపేట్ జూన్ 24 జనం సాక్షి :**

4 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన టిజీ ఎస్ఆర్టిసి బస్ స్టాండ్ను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, స్థానిక ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు, జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రజేష్ చంద్ర కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎప్పుడు కలిసిన ఎల్లారెడ్డికి బస్ డిపో అడుగుతుండేవారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి ఆయన శాసన సభ్యులు అయ్యారు. హైదరాబాద్లో ఎప్పుడూ కలిసిన ఎల్లారెడ్డి బస్ డిపో అడుగుతారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రాకముందు ఆర్టీసీ మూతపడే పరిస్థితి ఉండేది.ఒక్క కొత్త బస్సు కొనలేదు.ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.ఇప్పటి వరకు 190 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.6300 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారు.తెలంగాణ ఉద్యమంలో నైచెలెగ బస్సుక పయ్య అని ఉద్యమాన్ని చేశారు.వారు సమ్మె చేసి మరణిస్తున్న పట్టించుకోలేదు.మా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారం చేస్తున్నాం.మేము రెండు కొత్త బస్సు డిపోలు పెద్దపల్లి జిల్లా కేంద్రం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంకు అందించాం.ఎల్లారెడ్డి బస్ డిపోపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.చరిత్రలో 9 రోజుల్లో 9 వేల,,కోట్ల పంట పెట్టుబడి సహాయం అందించాం.

గతంలో పంట పెట్టుబడి సహాయం మూడు నెలల వరకు ఇచ్చేది.మేము 9 రోజుల్లో 9 వేల కోట్లు వేశాం.దేశంలో29 రాష్ట్రాలు ఉంటే సన్న బియ్యం పంపిణీ తెలంగాణలో మాత్రమే ఇస్తున్నాం.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500కి గ్యాస్,సన్న వడ్లు బోనస్,రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.10 ఏళ్లలో ఎంత మందికి డబుల్ బెడ్ రూంలు ఇచ్చారు.మేము ఒక సంవత్సరంలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది.

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ మన ప్రాంతానికి రావడం మన అదృష్టం.వెనుకబడ్డ ప్రాంతం బస్ స్టాండ్ లేక వానలో వానకు,ఎండలో ఎండకు తడిచే వాళ్ళం.బస్సే మనకు పరమావధి.బస్ పేదోడి ఏయిర్ పోర్ట్ బస్ స్టాండ్.బస్టాండ్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్కు ధన్యవాదములు.9 నెలలనుండి నిధులను సేకరించి బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసినం.బస్సులు ఎక్కితే కానీ జీవం లేదు ఇక్కడి పజలకు.విద్యార్థులు రైతు కుటుంబాల నుంచి వచ్చినవారే ఉన్నారు.బస్ డిపో ఏర్పాటు 40 ఏండ్ల ఆకాంక్ష.డిపోకు జాగా ఉంది.బస్ డిపో అందించి ప్రజల కోరిక తీర్చాలి.తెలంగాణా రావడానికి ఎంపీగా పార్లమెంట్లో పోరాడాడు.నా జీవితంలో సువర్ణ అక్షరాలతో రాసుకునే రోజు ఇది.బస్ స్టాండ్ రావడానికి కృషి చేసిన అందరికి ధన్యవాదములు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఈ ఎల్లారెడ్డికి బస్ డిపో మంజూరు చేయాలని ప్రజల తరపున కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- తొలకరికి ముందుగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు : ఎమ్మెల్యే మందుల సామేలు



**తుంగతుర్తి జూన్ 24 (జనం సాక్షి) :**


రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చి రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. రైతు నేస్తం వేదికగా మంగళవారం హైదరాబాదులో జరిగిన రైతు భరోసా సంబరాలను మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో రూ .9వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు. ఆనాడు వైఎస్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తే నేడు రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి రైతులకు అండగా ఉండి రుణమాఫీ చేశారని అన్నారు. ఈ పోరాటాల గడ్డ తుంగతుర్తిలో నా చెమట చుక్కలు ఉన్నాయని ఇంకా చెప్పు, ఈ ప్రాంతంలోని ఎస్సారెస్పీ కాల్వ బి.ఎన్.రెడ్డి చేసిన పోరాటం తోనే నీళ్లు పారాయని అన్నారు. రానున్న మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దోపిడి చేసి అన్ని రంగాలను నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల అనురాధ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, తహసిల్దార్ దయానందం,మండల సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ, ఏఈఓ సృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్,పెద్ద బోయిన అజయ్, కొండరాజు, ఎనగందుల సంజీవ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి,దాసరి శీను, తప్పట్ల శంకర్, కలకోట్ల మల్లేష్, కాసర్ల గణేష్, పులి సత్తమ్మ, మాచర్ల అనిల్, రుద్ర రామచంద్రు, చిలకల వెంకన్న, మంగళపల్లి నాగరాజు,బొంకూరి నాగయ్య, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.






ఇథనాల్ దుష్ప్రభావం - జనజీవిత విధ్వంసంపై ఇక్బాల్ రాసిన నడిగడ్డ పాటల ఆడియో రిలీజ్ కార్యక్రమంలో పోస్టర్ ను రిలీజ్ చేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



**చండూరు (జనంసాక్షి) :** అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చండూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చండూరు మున్సిపాలిటీ లోని సర్దార్ కాలనీకి చెందిన అన్నపురెడ్డి మహేష్ తన స్నేహితులు, తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. కాగా చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం అతనిని హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో మరణించాడు. ఈ మేరకు మృతుని తండ్రి అన్నపురెడ్డి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చండూరు ఎస్సై వెంకన్న తెలిపారు.

# రైతుల కోసం కాంగ్రెస్ తప్ప ఏ పార్టీ ఆలోచన చేయలేదు

- వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం
- రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ అరకొర డబ్బులు వేసింది.. మిగిలినవన్నీ ఎత్తేసింది
- సెక్రటేరియట్ వద్ద సభ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రైతుల కోసం ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ ఆలోచన చేయలేదని, రైతులను ప్రేమించలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఆయన సెక్రటేరియట్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. రైతులు సాగు చేసుకునేందుకు ఈ దేశంలో బహుళార్థక సార్థక ప్రాజెక్టులు నిర్మించింది , రైతుల కోసం ఉచిత కరెంటు, రైతులు పండించే పంటకు మద్దతు ధర, బ్యాంకులు తప్పనిసరిగా రైతులకు రుణాలు ఇవ్వాలన్న నిబంధన పెట్టింది, వ్యవసాయంలో రెట్టింపు దిగుబడులు సాధించేందుకు హరిత విప్లవం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలను ఈ దేశంలో చేపట్టింది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తప్ప మరే ప్రభుత్వాలు చేయలేదని, రైతులను కాంగ్రెస్ పార్టీ ప్రేమించినంతగా మరే పార్టీ దగ్గరకు తీసుకోలేదని డిప్యూటీ సీఎం అన్నారు. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం అన్నారు. కేవలం తొమ్మిది రోజుల్లో రైతు భరోసా నిధులు 9 వేల కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈరోజు దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భం అని హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం లో ప్రజా ప్రభుత్వ క్యాబినెట్ సమిష్టి నిర్ణయంతో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు జమ చేశాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్లాలని, ఈ దేశంలో అద్భుతాలు సృష్టించాలని కలలుగన్న దేశం కోసం ప్రాణాలు అర్పించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాక్షిగా రైతులు పండుగ చేసుకోవడం సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇరవై ఒక్క వేల కోట్ల రైతుల రుణమాఫీ చేశాం దేశంలోని ఏ ప్రభుత్వము ఈ సాహసం ఇప్పటివరకు చేయలేదు అన్నారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పాలకులు రైతు బంధు పేరిట అరకొర నిధులు జమ చేసి వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీకే రుణాలు, డ్రిప్పు, స్ప్రింక్లర్ల, మద్దతు ధర, పండిన పంటకు బోనస్, పంట నష్ట పరిహారం వీటన్నిటిని నిలిపివేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు రుణమాఫీ చేపట్టాం, రైతు భరోసా ఇస్తూ కూడా డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఇస్తున్నాం, పంట నష్టం జరిగితే పరిహారం అందిస్తున్నాం, రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్నాం రైతుల కోసం కావలసిన అన్ని సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప మరో ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేయలేదు, చేయబోరు అన్నారు. ఈనెల 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో సీఎం రేవంత్ రెడ్డి తొమ్మిది రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్లు జమ చేసి ఈనెల 24న పెద్ద ఎత్తున పండుగ చేస్తామని ప్రకటించారు అన్నట్టుగానే మాట నిలబెట్టుకున్నాం, రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం కోరారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ



**న్యూఢిల్లీ, జూన్24 (జనంసాక్షి) :** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గి÷డ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## కాల్పుల విరమణను అంగీకరించిన ఇజ్రాయిల్

**టెల్ అవీవి, జూన్ 24 (జనంసాక్షి) :** పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలుపెట్టగా.. సీజ్ ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈనాడు జర్నలిస్టు దత్తురెడ్డి మృతి

- బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ దిగ్భ్రాంతి
- మంత్రి కోమటిరెడ్డి సంతాపం



**మహబూబాబాద్, వరంగల్ ప్రతినిధి, జూన్ 24 (జనం సాక్షి):** నిఖార్సైన తెలంగాణ యువ జర్నలిస్టు, ఈనాడు సీనియర్ రిపోర్టర్ దత్తురెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గొప్ప భవిష్యత్తు ఉన్న దత్తురెడ్డి గారు చిన్న వయస్సులోనే అకాల మరణం పాలవడం బాధాకరమని, సంతాపం తెలిపారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**దత్తురెడ్డి హఠాన్మరణం బాధాకరం : వెంకట్‌రెడ్డి**

ఈనాడు యువ జర్నలిస్ట్ దత్తు రెడ్డి హఠాన్మరణం అత్యంత బాధాకరమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న దత్తు రెడ్డి, చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురై ప్రాణాలు కోల్పోవటం విషాదకరమని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో దత్తు రెడ్డి పనిచేసిన కాలాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. దత్తు రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

- స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

**న్యూఢిల్లీ, జూన్ 24 (జనంసాక్షి) :** కాల్పుల విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్- ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

- జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు



**న్యూఢిల్లీ, జూన్ 24 (జనంసాక్షి) :** రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అక్రమాస్తుల కేసులో శ్రీధర్‌ను విచారణ

- భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి అధికారులు

**హైదరాబాద్, జూన్ 24 (జనంసాక్షి) :** అక్రమాస్తుల కేసులో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ను కస్టడీలోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారించారు. మంగళవారంతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్‌ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శ్రీధర్‌ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్‌పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు.

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

- ఎపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, జూన్24 (జనంసాక్షి) :** గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు.

## క్యాట్‌లో ఆమ్రపాలికి ఊరట

- తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు



**న్యూఢిల్లీ, జూన్24 (జనంసాక్షి) :** క్యాట్‌లో ఐఏఎస్ అధికారి కాట్ర ఆమ్రపాలికి ఊరట దక్కింది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తెలంగాణ నుంచి రిలీవై ఏపీ క్యాడర్‌లో చేరిన ఐఏఎస్ అధికారిణ కాటా ఆమ్రపాలికి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్‌ఊరట లభించింది. ఆమెను తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో తెలంగాణలో పని చేసిన ఆమె.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఉత్తర్వులతో నాలుగు నెలల క్రితం ఏపీకి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ తనను తెలంగాణకు కేటాయించాలని ఆమె క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను అనుమతించిన క్యాట్.. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె తిరిగి తెలంగాణకు వచ్చే అవకాశం ఉంది.

## విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

- లెక్కల మాస్టార్‌పై ఫోక్సో కేసు
- విధుల నుంచి తొలగింపు

**సిమ్లా, జూన్ 24 (జనంసాక్షి) :** 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మార్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలా మందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు.

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

**పుణె, జూన్24 (జనంసాక్షి) :** అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370